ఆంధ్రపత్రిక

సచిత్ర వారపత్రిక

REGD. No. M 4479



4 అణాలు

2-1-1952

గమనిక

9-1-52 బుధవారం సచిత్రవారపత్రిక సంక్రాంతి సినిమాసంచికగా వెలువడుతుంది. 16-1-52 బుధవారం పత్రిక వెలువడదు. ఆ తరవాత పత్రిక 23-1-52 నాడు యథాప్రకారంగా వెలువడుతుంది.

—సంపాదకుడు

చందాదారులకు

రాగల సంక్రాంతినాటికి ఆంధ్రపత్రిక సచిత్ర వారపత్రికను ప్రత్యేక సినిమా సంచికగా వెలువరించుతున్నామని తెలుపుటకు ఆనందిస్తున్నాము.

ఈ సంచికలో 1951 లో వెలువడిన తెలుగు చిత్రాలను గురించిన వివరాలూ అందులో పాల్గొని అన్ని రంగాలలోనూ పనిచేసిన చిత్రనిర్మాతలకూ, డైరెక్టర్లకూ, నటులకూ, టెక్నీషియనులకూ సంబంధించిన వివరాలూ, ఫోటోలూ, వర్ణచిత్రాలూ విరివిగా ఉంటాయి. 1951 లో స్థాపించిన కొత్త సినిమా సంస్థలను గురించీ, ప్రారంభించిన చిత్రాలను గురించీ వివరాలుంటాయి.

★

డబుల్ క్రౌన్ సైజు 100 పేజీలు

వెల ఒకరూపాయి మాత్రమే

చందాదారులకు ఈమేరకు చందాగడువు తేది సవరించబడును.

మానేజరు.

పోటీ నెం. 32 — అపూర్వమైన సంక్రాంతి కానుకలు —

గవర్నమెంటు రిజిష్టర్డు ఫారం నెం 842

154

అంతా కరక్టుగావున్న ప్రతి ఆన్సరుకు రు 5,500/- గ్యారంటి !!! హెచ్చు ఎంట్రీలు పంపినవారికి కన్సొలేషన్ బహుమతులు రు 150/-

రు 45,000 గెలవండి-గ్యారంటీ బహుమతులు

కడపటి పోస్టింగు తేది 12-1-52 ఫలితములు తేదీ **27-1-52**

అంతా సరిగావున్న ప్రతి ఆన్సరుకు మొదటి బహుమతి రు 5,500/-లు మొదటి రెండువరుసలు సరిగావున్న ప్రతి ఆన్సరుకు రెండవ బహుమతి రు 100/-లు మొదటివరుస సరిగావున్న ప్రతి ఆన్సరుకు 3 వ బహుమతి రు 25/-లు. మొదటి వరుసలో మొదటి అంకె సరిగావున్న ప్రతి ఆన్సరుకు 4 వ బహుమతి రు 5/-లు మా సీల్డు అఫీషియల్ కి సొల్యూషనుతో అంకెకు అంకె, వరుసకు వరుస అంతా సరిగావున్న ఆన్సరే కరక్టుగా వున్నట్లు ఎంచబడును

ఈ చదరంలో 31 నుండి 46 వరకు అంకెలువాడి నిలువుగాను అడ్డంగాను వి మూలగాను మొత్తం 154 వచ్చునట్లు చేయండి. ఒక సంఖ్య ఒకేసారి వాడవలెను

ఒక్కొక్క ఎంట్రీకి ప్రవేశరుసుము రు 1/- ఆరుఎంట్రీల ఒక్కొక్క సెట్టుకు రు 5/-లు సాదా తెల్లకాగితంమీద ఎన్ని ఎంట్రీలైనా పంపవచ్చును. ఎంట్రీ రుసుము మనీయార్డరుద్వారాగాని క్రాసుచేయని ఇండియన్ పోస్టల్ ఆర్డరుద్వారాగాని పంపవలెను. మనీయార్డరు రశీదు ఎంట్రీలతో పంపవలెను.

ఎంట్రీలు 12-1-52 తేదీగూడ పోస్టులోపంపవచ్చును. మా అఫీషియల్ సీల్డు కి సొల్యూషను మా ఆఫీసువద్ద 22-1-52 తేదీ సా 5-30 గంటలకు తెరవబడును మద్రాసులో పోటీదార్లు ఆవేళకు మా ఆఫీసుకు రావచ్చును. దీన్నిగురించి ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడవు. అన్ని విషయములలోను మా తీర్పు ఖాయము. న్యాయబద్ధము మీ అడ్రసు ఎం ఓ కూపనమీదకూడ యింగ్లీషులో వ్రాయండి

31 వ పోటీకి సొల్యూషన్ మొ. వరస: 43, 30, 44, 33; రెండోవరస: 40, 37, 39, 34, మూడోవరస: 31, 42, 32, 45; నాలుగోవరస: 36, 41, 35, 38.

KISHORE PUZZLES No. 32 (A), No. 5-A, Leonad St., MADRAS -14


మనసున మల్లెల మాలలూగించి
కన్నుల వెన్నెల డోలలూగించే
మధుర మనోజ్ఞ శిల్పసుందరి
వాహినీ వారి
మల్లీశ్వరి
నేడే చూడండి
నిర్మాత - దర్శకుడు
బి.యన్.రెడ్డి
స్టూడియో: వాహిని
27 12 51 నుండి కొత్తగూడెం శ్రీకృష్ణ బాలాజీ టాకీసులో

ఆంధ్రపత్రిక

సంవత్సరచందా
రు. 12-0-0
విడిపత్రిక
4 అణాలు

ప్రతి బుధవారము
ప్రకటింపబడును
Founder : K. NAGESWARA RAO

సంపుటము 44
సంచిక 18
2.1-52

ఖర సంవత్సర పుష్య శుద్ధ షష్ఠి బుధవారము

దేశసమస్యలు; పార్టీలు 2

ప్రభుత్వం ప్రజలమధ్య సహకారాన్ని సాధించుటంలో రాజకీయ పక్షాల బాధ్యత అధికం. ఇంతవరకూ తమ తమ కార్యవిధానాలపట్ల వోటర్ల ఆమోదాన్ని మాత్రమే పొందడానికి కృషిచేస్తూ వచ్చిన పార్టీలకు ఎన్నికల అనంతరంకూడా పరిపాలనా కార్యక్రమాల నిర్వహణలో ప్రభుత్వాలకు ప్రజలతోపాటు సహకారం సమకూర్చవలసిన బాధ్యతపైన పడుతున్నది. ప్రజల నిత్యజీవితంతో ప్రభుత్వ కార్యక్రమాలు, శాసనాలు ఇంతగా పెనవేసుకోకుండా ఉన్నంతకాలమూ, వ్యాపార పారిశ్రామిక వ్యవసాయకాది విషయాలలో ప్రభుత్వ జోక్యంతో నిమిత్తం లేకుండా ప్రజలు స్వేచ్ఛగా వర్తిస్తూ కృషిచేసుకోగలిగినంతకాలమూ, రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో వోటర్ల వోట్లు పొందడమే ప్రధానంగా పనిచేసినా సరిపోయింది. కాని ఈ ఇరవయ్యో శతాబ్దం మొదట ఆరంభమై క్రమంగా ద్వితీయ ప్రపంచయుద్ధానంతరం పెద్దఎత్తుగా పరిణమించిన ప్రభుత్వ కంట్రోల్సు, వ్యాపార పారిశ్రామికాది రంగాలలో ప్రభుత్వజోక్యమూ కొత్తసమస్యలను తెచ్చిపెట్టాయి. ఈనాడు వోటర్ల ఆమోదంతో సరిపోని పరిస్థితి వచ్చింది. వోటర అభిప్రాయాలను తెలుసుకున్నంతమాత్రంచేత గాని, ఎన్నికలలో గెలుపొందినంతమాత్రం చేతగాని పార్టీపరిపాలన ప్రజలకు సంతృప్తికరంగా సాగే పరిస్థితి వచ్చింది. ఇది మనదేశంలో స్వాతంత్ర్యసిద్ధి అనంతరం వచ్చిన కొత్త పరిస్థితి కాదు. యుద్ధకాలంలోనే ఇది అనుభవమయింది. పాశ్చాత్య ప్రజాస్వామ్యదేశాలలో ప్రథమ ప్రపంచ సంగ్రామానంతరమే ఈ పరిస్థితి వచ్చింది. కాని అక్కడ పరిస్థితుల ననుసరించి పార్టీ కార్యవిధానం మారలేదు. సరికదా, త్యాగశీలమూ ఆదినుంచీ ఉన్న సంప్రదాయాలని పాటింపబడుతున్న మనదేశంలో ప్రత్యేక అవసరాలకు తగినవిధంగా రాజకీయ పక్షాలు రూపొందడానికి అవకాశం ఉంది. అయితే ఇక్కడ ఒక చిత్రమైన విపర్యయం పొడగట్టుతుంది. కాంగ్రెసు సంస్థను స్వాతంత్ర్యసాధనకోసం జాతియంతటా ప్రాతినిధ్యంవహించ గలిగేదిగా గాంధీజీ తీర్చిదిద్దారు. త్యాగమూ, జాతిసేవా, సహనమూ ఈ సంస్థకున్న ప్రత్యేకతలైనాయి. అధికారం హస్తగతం కావడంతో క్రమంగా కాంగ్రెసు సేవాదర్శం విస్మరించబడింది. పాశ్చాత్య దేశాలలోని రాజకీయపక్షాల మాదిరిగానే పరిపాలనానిర్వహణ, ఎన్నికలు తప్ప అన్య కర్తవ్యాలు విస్మరించబడినాయి. అయితే ఎన్నికలలో గాని పరిపాలనకోసం గాని కాంగ్రెసు ఎంతమందిని నిలబెట్టగలదు? అందరినీ సంతృప్తి పరచలేకపోయిన పార్టీలో చీలికలేర్పడ్డాయి. పదవులు లంచనివారు అసంతృప్తి చెందారు. వోటర్లను ఆకర్షించే రాజకీయపక్షాలు పరిపాలనా విధిలో ప్రజల సహకారాన్ని సాధించే సంస్థలుగా విదేశాలలో (ముఖ్యంగా బ్రిటన్‌లో) పరివర్తన చెందుతున్నప్పుడు, మనదేశంలో ప్రజలందరి ప్రేమాదరాలను ఆర్జించిన కాంగ్రెసు కేవలం వోట్లు ఆకర్షించే పక్షంగా మారుతోందన్నమాట. అందువల్లనే అర్థబలం కలవారికి కాంగ్రెసులో నేడు తావు చిక్కుతోంది.

ఈ పరిస్థితిని గమనించి పండిట్ నెహ్రూగారు కాంగ్రెసు సేవాదర్శాన్ని తిరిగి ప్రతిష్ఠకి తెచ్చి, నేటి పరిస్థితులకు అవసరమైన రీతిని సంస్కరించాలని చెప్తున్నారు. ప్రజల సమస్యల్ని అర్థంచేసుకుని పరిష్కరించగల సంస్థగా కాంగ్రెసు రూపొందాలని నెహ్రూ ఆశయం.

నాలుగేళ్ళ కాంగ్రెసు పరిపాలన ప్రజలకు సంతృప్తికరంగా లేకపోవడంలో ఆశ్చర్యంలేదు. పరిపాలనలోని లోపాలు, అసమర్థత, అవినీతి, లంచగొండితనం కనపడ్డంలో ఆశ్చర్యంలేదు. ప్రజల సమస్యలను పార్టీలూ ప్రభుత్వాధికారులూ అర్థంచేసుకుని పరిష్కరించడానికి కృషిచేయ్యలేదని ఎవరూ చెప్పలేరు. కాని పరిపాలనలో అసమర్థత, అవినీతి కనిపించడానికి ముఖ్యకారణం ప్రజలకు పరిపాలకులకు మధ్య సహకారం లేకపోవడమే. ఇటి సహకారాన్ని సాధించడానికి

[సూర్యనారాయణ]

కాంగ్రెస్‌పార్టీ హృదయపూర్వకంగా కృషి చెయ్యలేక పోయిందని ఒప్పుకోవాలి. ఇట్టి సహకారాన్ని సాధించడమే ఇకనుంచి కాంగ్రెస్‌కే కాదు ఏ పక్షానికైనా సరే ప్రధాన కర్తవ్యమౌతున్నది.


ఈ పరిస్థితులను గమనించే గాంధిజీ ఒక ముఖ్యమైన సూచన చేశారు. పార్లమెంటరీ పరిపాలనా విధానం నిమిత్తం కాంగ్రెస్ ఒక రాజకీయ పక్షంగా వ్యవహరిస్తూనే, సమాజసేవ నిమిత్తం లోకసేవా సంఘం ఒకటి స్థాపించబడాలన్నారు. పండిత నెహ్రూ నేటి ఆర్థిక సమస్యాపరిష్కారానికి కాంగ్రెస్ ప్రజల పక్షంగా పోరాడాలన్నారు.

సమాజంపై ప్రభుత్వ పరిపాలనా ప్రభావం ఎలా వృద్ధిపొందుతున్నదీ గమనించినట్లయితే ప్రభుత్వానికీ ప్రజలకూ మధ్యగల సంఘర్షణను నివారించి సహకారాన్ని పెంపొందించడానికి విశాలంగా రాజకీయవాదులు కాక ఇతర సంస్థలు కూడా కృషి చేయవలసి వుంటుంది. ముఖ్యంగా ఆయా సంఘాలలో పాల్గొనే సర్వ వర్గాలవారూ, వ్యాపారులూ వివిధ వృత్తులవారూ తమతమ సంఘాలద్వారా ప్రభుత్వంతో సహకరించడానికి యత్నించాలి. అయితే ఎన్నో రాజకీయపక్షాలు వృద్ధిపొందిన అన్ని కర్తవ్యభారాన్నీ తమపైన వేసుకున్నాయి. ఇప్పుడా పార్టీలు స్వయంగా ప్రస్తుత కర్తవ్యాన్ని భరించవలసిన అగత్యం కలుగుతున్నది. ప్రభుత్వానికీ, ప్రజలకూ మధ్యగా, ప్రజలలోని వివిధ వర్గాలకు మధ్యగా సంఘర్షణను, వైవిధ్యాన్ని నివారించవలసిన అగత్యాన్ని పార్టీలు గుర్తిస్తున్నాయి. ఈ దేశంలో కార్మికవర్గానికీ, పెట్టుబడిదారీ వర్గానికీ మధ్య సంఘర్షణను నివారించడానికి ప్రభుత్వం త్రైపక్ష సమావేశాలలో ఎన్నెన్ని విజ్ఞప్తులు చేసింది. కాని ఈ సమాలోచనలు ఫలించాలంటే అన్ని వర్గాల మధ్యనూ, ప్రజలు ప్రభుత్వాల మధ్యనూ సంఘర్షణను నివారించి సహకారాన్ని సాధించాలంటే ఇది నాలుగు ఆధారంగా అన్నిటికీ ప్రయోజనకారి కాగల పరిష్కార మార్గాలనూ కార్యక్రమాలను ప్రజలలో ప్రచారం చేయవలసిన అవసరం ఉన్నది. అన్నివర్గాల ప్రజల క్షేమాన్నీ సుఖజీవనాన్నీ కాంక్షించే పార్టీలే ఇట్టి కర్తవ్యాన్ని నిర్వహించాలి. ఆయా సమాజవర్గాలకోసం నానాటికీ అధికమౌతున్న శాసనాలు, ప్రభుత్వ నిర్బంధాలు వ్యక్తి స్వాతంత్ర్యాలు సన్నగిల్లక తప్పదని సహజంగా వ్యక్తిగతంగా ప్రజలకు శ్రేయోదాయకమైన సమాజ శ్రేయస్సుకై వినియోగం కావలెనని, సమాజ శ్రేయస్సుకోసం వ్యక్తి స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు పరిమితం చేయక తప్పదనీ ప్రజలకు నచ్చచెప్పవలసి ఉంది. ప్రభుత్వ శాసనాలనూ నిర్బంధాలను ప్రజలే వివేకంగా వినియోగించుకోవాలని ప్రజలకు తెలియపరచవలసి ఉంది. అయితే సమాజంకోసం వ్యక్తుల స్వేచ్ఛాస్వాతంత్ర్యాలను పరిమితం చేసుకోవాలని చెపుతున్నా లిప్తసంగువల్ల ప్రయోజనం లేదు. పరిపాలనా వ్యవహారంలో ఏ ప్రభుత్వవిధానాలనూ, ప్రజల స్వాతంత్ర్యాలనూ ఎవ్వరు పరస్పరంలో క్రియాలో నిరూపించి, నిత్యం పరిణామం చెందే పరిస్థితుల ననుసరించి ఉభయ వర్గాలకూ మధ్య సహకారాన్ని సాధించవలసిన భారం పార్టీలపై పడుతున్నది. ఈ భారంతోపాటు పౌరులుగా ప్రజల కర్తవ్యాలేమో, పరిపాలనా నిర్వహణలో వారివల్ల లభించవలసిన సహకారం ఏమిటో నిరక్షరాస్యులైన ప్రజానీకానికి విశదపరిచి ఆధునిక విషయపరిజ్ఞానం ప్రచారం చెయ్యవలసిన బాధ్యతకూడా పార్టీలపై పడుతున్నది.

దేశంలో పరిశ్రమలు క్రమంగా అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వ వ్యాపారం, పెట్టుబడి విధానం, కంపెనీ స్థాపన, ఫాక్టరీ స్థాపన కొన్ని నియమాలకు లోబడక తప్పదని ఈనాడు అందరికీ అనుభవంవల్ల తెలిసిన విషయమే. మూలవస్తువుల ఉత్పత్తి, వాని చలమరుపు, కార్మికుల యోగక్షేమాలు, పారిశ్రామికులకు కార్మికులకు మధ్య సహకారం, ఉచితమైన లాభాలు తీసుకొని ఉత్పత్తిదారులు వస్తువులను కొనుగోలుదారులకు న్యాయమైన ధరలకు అమ్మకం మొదలైనవన్ని అందరికీ అనుకూల యోగ్యమైన విధానాన్ని సాగనిస్తే తగవులూ, అనవసర నష్టాలూ, సంఘర్షణలూ దారితీసే సమస్యలేర్పడవు. అలాంటి సమస్యల పరిష్కారానికి, ఆయా వర్గాలమధ్య సామరస్య సాధనకీ ఎంతవరకూ తగిన కృషి జరిగినప్పుడే వస్తే పరిశ్రమలు, వ్యవసాయం సక్రమంగా అభివృద్ధి పొందగలవు. మార్కెట్ ధరలూ, ఆయా వర్గాల మధ్య బలాబల పరీక్షలే తుది నిర్ణయాలు చేసే కాని ఆయా వర్గాల మధ్య సహకారం సామరస్యం సాధించి నిత్యజీవనావసర వస్తువులను అందరికీ అందుబాటులో గల ధరలకు సమకూర్చాలంటే ఆయా వర్గాల హితోక్తులను సమన్వయపరచడానికి ప్రభుత్వమో లేక అన్ని వర్గాల పట్లనూ సమాన బాధ్యత వహించవల ప్రజాహిత సంస్థలో కృషి చెయ్యడం తప్పని సరి. ప్రభుత్వం కృషి చేసినట్లయితే, ఆ కృషి ఫలప్రదం కావడానికి ఆయా వర్గాల ఆనాడు సహకారం అవసరం. అందుకే కూడా ఆయా సంస్థలతో ప్రజలు సహకరించవలసి వస్తున్నది.

ఈ కర్తవ్యాన్ని నిర్వహించడానికి తగిన సంస్థలుగా రాజకీయ పార్టీలు రూపొందినప్పుడే ప్రజల విశ్వాసాన్ని పొందగలుగుతాయి. ఇట్టి సహకారాన్ని సాధించిననాడు అవినీతి, లంచగొండితనం, అసమర్థ పరిపాలన అంతరించగలవు.

స్వేచ్ఛా స్వాతంత్ర్యాల ఆదర్శాలు పాశ్చాత్య దేశాలలో ప్రచారమై ప్రజల



పెద్దకథ

అపశ్రుతులు

శ్రీ యన్. ఆర్. నంది

[గత సంచిక తరువాయి]

4

ఎనిమిది పక్షాలు భూతంలో లయమయ్యాయి

జానకి, తల్లి మాట కాదని, తండ్రిని ఒప్పించి, బుచ్చి అంగీకారాన్ని తీసుకొని కాలేజీలో జాయినయింది నాలుగ్గోడల మధ్యంలో ఈ వాతావరణం కొత్తగా అనిపించింది మళ్ళా కొత్త స్నేహితురాండ్రు తయారయ్యారు కొత్త సిలబస్‌తో కొత్త చదువు ప్రారంభమయింది చదువు మీద జానకి చాల శ్రద్ధగా వుంటోంది

కాలేజీలో చేరటం ఒక విధంగా జగన్నాథంతో జానకికి గాఢమైన స్నేహం కుదిరింది స్నేహితుడుగా, గురువుగా జగన్నాథం జానకిని దగ్గరికి తీసుకుపోతున్నాడు ఆమెకి కూడా, జగన్నాథంలో ఏదో తనకే తెలీని గొప్ప శక్తి వుందనే అభిప్రాయం బలంగా నాటుకొంది తనకి కలిగే సందేహాలని బుచ్చి ఎంత చనువుగా అడుగుతుందో, జగన్నాథాన్ని కూడా అలానే అడుగుతోంది సమాజం మీద, స్త్రీ మీద అతనికున్న స్థిరభావాల్లో, ఆమెకి చాల నమ్మకం వుంది

ఈ పరిస్థితుల్లో జానకి స్వేచ్ఛా కన్యగానే కొనసాగించింది తనకు వివాహం అయినట్టు గాని, సంసారిక జీవితాన్ని కొంత వరకు అనుభవించానని గాని, అందులో తనకు కల్గిన చవిచూసి విరక్తి పుట్టి ఆ హృదయాన్ని విడిచి దూరంగా పోయినట్టుగాని జ్ఞాపకం లేదు స్కూల్ ఫైనల్ చదివేప్పుడు ఎలా వుండేదో, యిప్పుడూ అలానే వుంటోంది.

కాని ఒక్కొక్కప్పుడు శేఖరం జ్ఞాపకానికి వచ్చేవాడు మొదటి రోజుల్లో ప్రేమగా పిలిచే 'జానకి' అనే పిలుపు వినిపించేది అప్పుడే మనస్సు కలత చెందేది. దాన్నించి తప్పించుకోడానికి తలగడలో ముఖం దాచుకొని, దాన్ని ఎక్కడికో ప్రాపంచిక బంధనాలనించే దూరంగా తీసుకుపోవడానికి ప్రయత్నించేది

ఒకనాడు యిలానే గట్టిగా కళ్ళు మూసుకొని పరుపు మీద పడుకొని వుంది. అంతలో జగన్నాథ్ వచ్చాడు. అతన్ని చూసిన తర్వాత తన తడబాటుని, ఆతృతని కప్పుకోడానికి ముందుగా తనే లేని నవ్వుని తెచ్చుకొని అనవసరంగా నవ్వింది

“అబ్బ!.. రాజా, నిద్ర పాడైపోయింది”

“అసలు పగటి నిద్రలు మార్చడానికేగా' అన్నాడు జగన్నాథం నవ్వుతూ.

జానకి గూడా నవ్వింది

“ఎక్కడో వున్న యింగ్లీషు వాళ్ళంతా యూరోపియన్లు కాని యూరోపియనంతా దొరా ఇంగ్లీషు వాళ్ళు కారెందుచేతో యివి గూడా సామ్యాలట” అని నవ్వుతూనే అంది “ఎవరందరు మనుషులే, కాని మనుషులందరు మానవులు కారేం? యిదీ గూడా చెప్తే బాగుండేది”

ఈ రోజు మాటలతోనే జానకి తేలికై పోయింది నిన్నటి ఏలాంటి జ్ఞాపకాలు గాని లేవు

కాని, తన కంటి ప్రతీక్షణం, ఈ, ఆ మనస్సు కలుగుండా తొలగించి గోలపెట్టే అంతరాల్ని ఎన్ని ప్రయత్నాలు చేసి గూడా వదిలించుకోలేకపోతోంది పుస్తకం

ప్రతినిధులు పరిపాలన నాక్రమించుకున్నప్పటినుంచీ ఈనాటికి ఆచరణలో ఈ అధికారాల పరిమితి క్రమక్రమంగా వ్యక్తమవుతూ వస్తోంది సమాజ శ్రేయస్సుకోసం వ్యక్తిగత స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు పరిమితం చెయ్యవలసివచ్చినా, ప్రభుత్వాలు అత్యంత అప్రమత్తతతో ప్రజల శ్రేయస్సుకోసం చిత్తశుద్ధితో వ్యవహరించకపోతే, ప్రజా స్వాతంత్ర్యాలకు అంతుపడగు నేటి ప్రపంచ ఆర్థిక సాంఘిక పరిస్థితుల్ని పరిశీలించి చూసినట్లయితే, సైనిక బలంవల్లనే కాక ప్రచార వ్యవహార బలంవల్లకూడా ప్రభుత్వాలకు ప్రజలపై గల అధికారాన్ని గమనించినట్లయితే నియంతృత్వ ప్రమాదం ఎంత సన్నిహితంగా ఉన్నదో బోధపడుతుంది ప్రభుత్వాలు అధికార బలాన్ని దుర్వినియోగ పరచకుండానూ, వ్యక్తిగత స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ప్రజా జీవనాన్ని భగ్నపరచకుండానూ జాగ్రత్త పడకపోతే, నియంతృత్వ ప్రమాదమో, అరాచక ప్రమాదమో సంభవించక మానదు ఈ ప్రమాదాలను నివారించవలసిన బాధ్యతకూడా పార్టీలమీద, ప్రజాహిత సంస్థలపైనా ఉన్నది ప్రభుత్వపరంగా ప్రజాస్వామ్య కార్యక్రమాలనుబట్టి మాత్రమే కాక ప్రభుత్వాలకూ ప్రజలకూ మధ్య సహకారాన్ని సాధించగల పార్టీ ఏదో, ఆ కర్తవ్య నిర్వహణకు అవసరమైన బలగమూ, నైతిక బలమూ, ఆదర్శాలూ, సేవాశీలమూ ఏ పార్టీకి ఉన్నవో గమనించి వోటర్లు వోటు చెయ్యవలసి ఉంటుంది ఈనాడు అటువంటి పార్టీ కనపడక పోవచ్చును కాని అవసరాని కనుగుణంగా పరివర్తన పొందగల అవకాశం ఏ పార్టీకిలో ఉన్నదో, ఏపార్టీ నాయకవర్గంపై విశ్వాసం నిలుపవచ్చునో వోటర్లు గమనించడం అవసరం ★

తీస్తే భయం, పుస్తకాలు పట్టుకుని కాలేజీకి వెళితే భయం, లెక్చరర్ ప్రశ్నిస్తే భయం, చివరికి తల్లితో మాట్లాడినా భయం. ఈ భయం-తన్ని అంటిపెట్టుకొని, వేధించుక తినే భయం, తనకో పిరికితనాన్ని కల్పిస్తూ, కళ్లెత్తి మనుషుల్ని చూడటానికిగల సాహసాన్ని లేకుండా చేసేస్తోంది ఆ సమయంలో శాంతికోసం అటు నదికేసో లేక బుచ్చితో బాతాఖానీకో, జగన్నాథం కనిపిస్తే అతనితో ఏవో మాటలకో దిగి తాత్కాలిక ఉపశమనాన్ని పొందుతోంది

కాని యిదిగూడ రాగా రాగా మరీ కష్టమయింది ఒకసారి తల్లి జగన్నాథంతో అంత చనువుగా తిరగొద్దంది రెండోసారి సుందరమ్మ ఏదో తనకి బుద్ధులు చెప్పొచ్చింది. మూడోసారి ఆ వీధి ఆడవాళ్ళు గుసగుస లాడారు.

ఇన్ని మూతివిరుపుల మధ్యనించి తప్పించుకొని వెళ్ళడం జానకికి ఎంతో కష్టమనిపించింది ఏ పక్క చూసినా ఎదురు కత్తే ప్రత్యక్షం ఏ మాట విన్నా, అది తనమీద వాళ్లు ఆడిపోసుకొంటున్న 'ఊసులే' అని భ్రమించేది. పైకి తన బాధని చెప్పుకునే సాహసం లేదు అసలు ఏమని, ఎవరితో చెప్పుకోగలదు? లోకమంతా తనమీద కోడై కూస్తోంటె, వీళ్ళందర్నీ మించిన ఏ మహాశక్తి ముందో తను మోకరిల్లి—

రక్షించు భగవాన్—అని మొరపెట్టుకోవాలి కాని అది సాధ్యమా?

ప్రతీ విషయాన్ని బుచ్చికి చెప్పుకొనేది ఎలాంటి రహస్యమైనా అతనితో చెప్పేవరకూ నిద్రపోయేది కాదు కాని ఈ కలవరాన్ని మాత్రం చెప్పుకోలేకపోతోంది. జగన్నాథ్ ఒకవిధంగా తన హృదయ స్నేహితుడైయ్యాడు. ఆప్యాయంగా ఆదరించే గురువయ్యాడు. కాని అతనికీ తన బాధని చెప్పదు

తను ఎప్పుడూ బాధపడేది ఒక్క విషయం గురించే అదే తన్ని మరీ మరీ చంపుతోంది. పోనీ దానికే దాసోహమంటె? కాని ఏ ముఖం పెట్టుకొని తనక్కడికి తిరిగి వెళ్లగలదు? అత్తమామలు దెప్పిపొడవరు? వీధివాళ్ళు నీచంగా చూడరు? అయితే వీళ్ళని ఎదిరించాలా? ఇప్పటికే యిన్ని ఫలితాలు వెన్నులో పొడుస్తున్నాయి ఇంకా తెగించి ఎదిరిస్తే? కాని ఎలా? ముఖాన్ని చేతుల్లో దాచుకొని ఏడ్చుకొంది—మొట్టమొదటిసారిగా హృదయంనించి స్రవించిన రక్తాశ్రువు లవి

బుచ్చిబాబు లోపలేదో రాసుకొంటున్నాడు అతన్ని చూసేసరికి ఏదో జ్ఞాపకం వచ్చినట్లు చప్పున లేచి లోపలికెళ్లింది

"బుచ్చి"

బుచ్చిబాబు తల తిప్పి జానకికేసి చూశాడు

".. నీ కథలో సావిత్రి ఎందుకు చచ్చిపోయింది?"

బుచ్చిబాబు వెంటనే జవాబు యివ్వలేకపోయాడు జానకికేసి చూశాడు ఆ వాలకం కంఠస్వరం అతనికి అనుమానాన్ని కలగజేశాయి

"ఎందుకలా అడుగుతున్నావ్?"

"చెప్పు బుచ్చి, నాకు కావాలి, తెలుసుకోవాలి"

ఒక క్షణం ఆగి బుచ్చి సమాధానమిచ్చాడు· "మనోవ్యాధితో"

"ఆమె వీళ్ళని ఎందుకు ఎదిరించలేకపోయింది?"

"కావలిసినంత నైతికబలం లేక"

"ఒకవేళ ఎదిరిస్తే, నీ కలం ఆమెని కులటగా వ్రాస్తుందా?"

బుచ్చి ఒక్కసారిగా కుర్చీలోంచి లేచి ఆమె దగ్గరగా వచ్చాడు అనుమానం నిజమైంది. ఆమె కళ్ళనిండా నీళ్ళు నిండివున్నాయి

"ఎందుకు జానకీ యివన్నీ—పోయి చదువుకో"

"కాదు బుచ్చి. ఆ చదువులన్నిటికంటె ముఖ్యం నా స్థితిగతులు. చదివేప్పుడు నా చెవిలో పరమ అసహ్యమైన మాటలు వినిపిస్తున్నాయి. వీటిని వొదిలించుకోకుండా చదువు ఎలా చదవగలను?"

బుచ్చి ఒక నిట్టూర్పు విడచాడు. చివరికి మెల్లగా అన్నాడు: "జానకి—పులినోటిముందు ఎరగా నిలబడినప్పుడు గూడ సాహసం, ఓర్పు కావాలి మిన్ను విరిగి మీదపడ్డా ఆ సాహసం, ఓర్పే నిన్ను నైతికంగా దిట్ట చేస్తాయి"

జానకి కళ్ళు తుడుచుకొని "నే నిక ఆ నిప్పుల్లో కాలి బాధపడలేను బుచ్చి" అంది

"నాకు తెలుసు జానకి. మనం మామూలు కుటుంబాల్లో పోతపోయబడ్డాం. వాతావరణం, పరిస్థితులు మనకి సాహసాన్ని, తాలిమిని నేర్పించలేకపోయాయి. క్షణానికి ఝల్లుబడిపోయే పిరికితనాన్ని, అంటగట్టాయి కొన్ని విషయాల్లో మనం దుర్బలులమై పూర్తిగా కృంగిపోతాం. అందుకే మన జీవితాలు యింత బాధాకరంగా వుంటున్నాయ్."

జానకి నోట మాట రాలేదు. మూగగా కళ్ళనీళ్ళు నింపుకొంటూ తల వంచుకొంది. ఈసారి బుచ్చి జానకి దగ్గరగా వచ్చి అన్నాడు: "ప్రయత్నించు జానకి. నువ్వన్న మాటలే నీకు ధైర్యాన్నిస్తాయి. ఇప్పుడు కొద్దిగా నువ్వు ఓర్పు వహిస్తే, వచ్చే తరమన్నా కొత్త సంస్కారాన్ని అలవరచుకొంటుంది అప్పుడు మనం ముసలివాళ్ళమై, యువకుల మనస్తత్వాలని అర్థం చేసుకొని మెలగుదాం"

ఈ మాటలు అంటూనే జానకిని లేవదీసి, ఆమె గదిలోకి తీసుకవెళ్ళాడు. డ్రాయరుమీద హిస్టరీ పుస్తకం విప్పేవుంది ఆమెను కుర్చీలో కూచోబెడుతూ "మొగల్ పిరియడ్ చదువుతున్నావ్-చదువుకో" అని మెల్లగా వెళ్ళిపోయాడు.

జానకి పుస్తకంకేసి చూసింది మోడరన్ పిరియడ్‌లో బ్రతుకుతూ యింకా ఏన్షియంట్ మొగల్ పిరియడ్ గురించి చదవడం! మహామేధావులు చరిత్రలోని సారాన్ని మెదళ్ళలో పోస్తున్నారు గాని, ప్రయోగాలు చేసి ప్రజలని ఒకదారికి తీసుకరాలేకపోతున్నారు. ఛప్పున పుస్తకాన్ని మూసి, పరుపుమీద వాలిపోయింది.

ఏవో పిచ్చి ఆలోచనలు మళ్లా తిరగ మొదలుపెట్టాయి చుక్కాని లేని నౌక; దారీ తెన్నూ తెలీకుండా అడుగూ అంతం లేని అఖాతంలో కొట్టుకపోతోంది. నడి ఆకసంలో మెరిసే ధృవతార సరంగు దృష్టిలో పడటంలేదు. పెనుగాలి అన్ని

వేపులనించి రింయ్‌మంటూ తోసుకపోతోంది. ఆ నౌక మునిగినా అడుగులేక అలా ఎప్పుడూ మునుగుతూనే వుంటుంది. అలల తాకిడికి తట్టుకొని నిలచినా, మట్టిగా వున్న పెనుతుపాను ఊపిరి ఆపనివ్వదు.

ఇంతవరకు తను నిర్దోషి. తను ఎవరికీ హాని చెయ్యలేదు. అయినా అందరూ— తన మానాన తన్ని పోనివ్వకుండా హింసిస్తున్నారు. గొంతుక పోయింది. కంఠం మూగవోయింది. తలవంచుకొన్నకొద్దీ తన్నే తల్వం లోకానిది. ఎదురు తిరిగితే నోరు మూసుకుంటారు. తను అసలు చెయ్యాలి. తల్లీ, తండ్రీ, అన్న ఎవరూ వూహించలేనంతగా ఎదురు తిరగాలి. తన్ని వాళ్ళేం చేయగలరో చూడొచ్చు.

ఈ నిశ్చయంతో జానకిలో ఏదో మొండిసాహసం తలెత్తింది. సుందరమ్మత్త సూటిలలి, వీధి యిళ్ళల్లో మాటివిరుపుల్ని ఖాతరు చెయ్యలేదు. వాళ్లింకా రెగిపోయారు. అయినా జానకి మరీ మొండిగా ప్రవర్తించింది. ఈసారి ధైర్యంగా జనాలతో సినిమాలకి, గోదావరి షికార్లకి వెళుతోంది—ఒక్కొక్కప్పుడు బుచ్చి లేకుండానే!

తులసమ్మ యిలాంటి 'చిలిపి చేష్టలకి' ఒప్పుకుంది కాదు. చెప్పి చెప్పి యింకా లాభం లేక వూరుకొంది. తండ్రి ఏం అనలేదు గాని, రెండు మూడు సార్లు చూచాయగా కూతుర్ని మందలించారు. కాని జానకి తండ్రికి ఒక్క నమస్కారం పెట్టి ఆయన మాటని తిరస్కరించింది. బుచ్చి మొదట్లో జానకి ప్రవర్తనని అంతగా పట్టించుకోలేదు. కాని ఒకరోజు తులసమ్మ వంటింట్లో ఏడ్చుకొంటూండటం కన్నారా చూశాక కారణం తెలుసుకోలేకపోయాడు. తండ్రి నడిగే సరికి ఆయన యిలా చెప్పారు:

".. స్వేచ్ఛ స్వాతంత్ర్యాలనే మాటలకి ఎలాంటి పెడర్థాలని తీసుకొని, మా స్త్రీమంస్త్రో గోతిలో పడిపోతారో—మీ చెల్లెలి ప్రవర్తన కనిపెడితే తెలుస్తుంది. కాని వాళ్ళని నోటితో చెప్పి ఒప్పించడానికి, వాళ్ళప్పుడే మైనారిటీ దాటిపోయారుగదా!"

బుచ్చి అప్పుడు కొంత అనుమానించాడు. మరి మాటాడలేదు. తలవంచుకొని వెళ్ళిపోయాడు. ఈ మాటలు వాడి, అంబ జానకి మీద ధిక్కారాన్ని విహ్వాన్ని కలిగించాయి. ఆవాళ జానకి రాత్రి బాగా చీకటి పడిన తర్వాత వచ్చింది. చాల ఉత్సాహంగా వుంది. బుచ్చి దీనంగా కేసి చూస్తూ ఆమెని పిలిచాడు.

కూనిరాగం తీసుకొంటూ జానకి దగ్గరికి వచ్చింది.

"ఒక మాట."

"ఏమిటది?"

"నువ్వు మాటకు కష్టపెట్టుకోవు కదా?"

అంత మనసు కష్టపెట్టుకోవలసినంత గొప్ప మాట ఏమిటో అనుకొని "అబ్బే—ఎందుకు మనసు కష్టపెట్టుకోవడం!" అంది.

"నువ్వు... నువ్వు అంతగా జనాలతో..."

నోటిలో మాటలు నోటిలో వుండగానే జానకి అర్థపడి అర్థోక్తిలో అందుకొంది. "తిరగకూడదనా?" అంటూ నవ్వి "ఎందుకేనా మనసు కష్టపెట్టుకుంటావా అని అడిగావ్?" అంది.

"కాదు జానకి, నువ్వు తిరగొద్దు అని కాదు నేననేది. కాని యింట్లో ఒకసారి చూడు అందరూ ఎలా కృంగిపోతున్నారో. అమ్మయితే ఈ రెండు రోజుల్నుంచి పచ్చిమంచినీరన్నా ముట్టలేదు."

జానకి గొంతుక మారింది. పొంగుకొస్తున్న ఏడుపుల్ని అదుపులోకి తీసుకరావాలని ప్రయత్నిస్తూనే—"నేనిలా తిరుగుతున్నాననేనా, అమ్మ తిండి మానేసింది?" అంది.

"నువ్వు తిరుగుతున్నందుకు కాదు. నీ మీద వూళ్లో వాళ్ళు ఆడిపోసుకొంటున్న మాటల్ని విని సిగ్గుతో చచ్చిపోతోంది. తిండి తినదు. ఏమున్నా కూర్చొంటుంది. ఆవిడేగాని రింగా యిలా ముసలివిడిచి పోయిందంటే మనకు వూళ్ళో తలెత్తుక తిరిగే యోగం వుండదు."

జానకి ఆవేశం ఆగింది కాదు. కళ్ళల్లో తీవ్రత హెచ్చింది. అయినా పెదవిని నవ్వు కప్పుకొంటూ వ్యంగ్యంగా అంది "ఓహ్! సమాజాన్ని ఎదిరిస్తానన్నా సంఘానికి ఒక్క చెప్పుతోనైనా కొట్టి—యిదే మనం, వాళ్ళల్లో తలెత్తుక తిరగలేనని వాపోతున్నావ్?"

"అవును, జానకి, నిజంగా విచారమే. సంస్కరణ అంటూ కట్టె విరచినట్టు పెళ్ళిని మాటాడి విడిపోవడం కాదు. వాళ్ళకి సౌమ్యంగా స్నేహభావంతో బోధలుచేసి నయాన ఒక దారికి తీసుకరావలసిందే! కాని యిలా విడిపోవడం వల్ల, మనం మన శక్తినే కోలుపోయి—అందరూ మన్ని చూసి వెక్కిరిస్తున్నారని బాధపడి పోతాం. చివరికి దాంతో చేష్ట కృంగి పోతాం. అదీ గాక కొన్ని మన బంధువులంతా ... ఈ బంధుత్వాన్ని ఎప్పుడు ఏర్పర్చి బంధించిందో, ఒక సహకార జీవితానికి కట్టుబడేట్టు చేసిందో, అలాంటప్పుడు వీటన్నిటినీ తెంపుకొని దూరంగా పోవడం నిజంగా అవివేకమే."

జానకి వెనుకంజ వేసింది. మళ్ళా మనస్స్థైర్యాన్ని కోలుపోతోంది. ఇంతవరకూ భయంతో కంపించిపోయింది. ఇప్పుడింకా మనస్సుని దిట్టపరుచుకొని ఒక క్రమానికి వచ్చేసరికి ఎన్నో యిలాంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇవి ఆమెని మళ్ళా కలవరపరచసాగాయి. ఊహు—ఏమయినా సరే, తను వీటిని ఖాతర్ చెయ్యగూడదు. బుచ్చిని మెల్లగా పిలచి—

"బుచ్చీ; నాకిక ఏ ఆశా లేదు జీవితానికి, నీతి నియమాలకి దూరమైపోయాను. నన్ను నా మానాన వదిలెయ్యం?" అంది నిశ్చలంగా.

"కాని జానకి నువ్వు యింట్లో పరిస్థితులని గూడా..."

"నాకిక ఏమీ నచ్చచెప్పకు బుచ్చి. నేను నేను జగన్నాథాన్ని పెళ్ళి చేసుకోబోతున్నాను."

"హాఁ!" అన్నాడు బుచ్చి ఒక్కసారే.

ఆ ఒక్క రెండక్షరాల మాట, నిజంగా బుచ్చి తల్ని శక్తులకి ఆఘాతంలా తగి

తింది ఉద్వేగంతో శ్వాస స్తంభించి పోయింది

"అంగీకరించవా?" అంది జానకి

ఈ సారి ప్రయత్నం చేసి నోరు విప్పాడుగాని, అవి నూతిలో గొంతుకలా వినిపించాయి

"నాకు తెలుసు బుచ్చి నువ్వు గొప్ప రచయితవే సంఘంలో మార్పు రావాలని నీ సాహిత్యంతో గోల పెడతావు కాని అంతరంగికంగా నీ యింట్లో అలాంటి మార్పులకి ఒప్పుకోలేవు"

ఇంత నిందని బుచ్చి వినలేకపోయాడు "నిన్ను ప్రమాణం చేసి పెళ్లి చేసుకొన్న వ్యక్తి బ్రతికుండగానే, మరొకరిని పెళ్లి చేసుకోవడం సంస్కారమా జానకి?"

"అవును" అంది జానకి తడుముకోకండా

"ఏ విధంగా అని నేను అడిగొచ్చా?"

"బుచ్చీ, నీకు అంతా తెలుసు, తెలిసి గూడ ఎందుకో నన్ను రేపుతున్నావ్" జానకి కంఠం వణికింది

"అలా అనకు జానకి స్వేచ్ఛగా తిరగడం సమాజంలో మార్పుని తీసుకొస్తుందని నువ్వు భావిస్తున్నట్టయితే, ఆ నీ అభిప్రాయంలో ఛాందసం ఎక్కువగా వుంది మాధుర్యాన్ని మూర్ఖత్వంతో నాశనం చేయలేవు"

"ఇది మూర్ఖత్వం కాదు"

"నువ్వను కొంటున్నావ్ కాదని కాని నిన్నూ, నన్నూ విమర్శించేది లోకం. దానికి మటుకు మనం తల ఒగ్గవలసిందే"

"బుచ్చీ, నీ వేదాంతం మార్చుకొంటున్నావ్"

"లేదు జానకి నే చెప్పేదీ అదే అంటాను సమాజమంతా మూర్ఖులతో నిండి లేదు అక్కడా, యిక్కడా మనకంటె గొప్పవాళ్ళున్నారు కాని మనం అటు మహామేధావులకి, యిటు పరమ మూర్ఖులకి చెందం అందువల్ల యిద్దర్నీ మనతో కొలుపుకొని విమర్శిస్తాం కాని అది విమర్శ కాదు—వెటకారం, కుత్రతనపు వెక్కిరింపు"

ఈ సారి జానకి మాటాడే ప్రయత్నాన్ని చేయలేదు మౌనంగా తలొంచుకుంది

"ఈ మాటలు విమర్శించుకొని ఒక నిశ్చయానికి రా జానకి" అని వెళ్ళిపోయాడు బుచ్చి

చాల సేపటి వరకు జానకిలో చైతన్యం లేదు ఒక నిశ్చయానికి రావాలి ఎలా, ఏ నిశ్చయానికి రావాలి? తన నిశ్చయం ఒకటే—జగన్నాథ్‌తో వివాహం అవును అదే నిశ్చయం తిరగ గూడదు

తెల్లవారింది స్నానపానాలయిన తర్వాత బుచ్చి అటు బజారుకేసి వెళ్ళాడు మనస్సంతా వికలమై పోయింది జానకి భవిష్యత్తు గురించే వాపోతున్నాడు స్వేచ్ఛ, స్వాతంత్ర్యమంటూ తప్పుతోవలు పడుతోంది బోధించి ఒప్పించే వయస్సు కాదది తనకి తానే ఆలోచించి నిర్ణయించుకోవలసింది

ఇంతవరకు శేఖరం దగ్గరనించి ఎలాంటి వార్త లేదు పత్రికల్లో గూడ వాడి రచనలు రావటం లేదు వాడేం చేస్తున్నట్టు? యిప్పటికైనా వాడి మనస్సు మారి వుంటుందా? యధార్థ విషయాన్ని వాడు యిప్పటికైనా గ్రహించాడో లేదో.

ఇంతలో ఎవరో భుజం పట్టుకొని వెనక్కి లాగారు బుచ్చి ఆగి వెనక్కి చూశాడు జగన్నాథం! మళ్లా ముఖం తిప్పేసుకొన్నాడు బుచ్చి ప్రవర్తన అర్థం గాక జగన్నాథం అడిగాడు "ఏరా, అలా వున్నావ్?"

బుచ్చికి మరింత అసహ్యం కలిగింది ఠప్పున భుజం మీంచి చెయ్యి తీసేశాడు

"ఒకర్లో ఎక్కువ నమ్మకని కలిగుండడం గూడ ఆత్మవంచనే"

"ఏం?"

"అర్థం గాక పోతే నీ అంతరంగాన్నడుక్కో"

బుచ్చిబాబు చిరాకు జగన్నాధానికి అర్థం కాలేదు ఇంట్లో ఏదో జరుగుంటుందనుకొన్నాడు ఎదురుగా వచ్చి "ఏవిట్రా బుచ్చి, ఈవాళింత చిరాకుగా వున్నావ్?" అన్నాడు

"స్నేహితుడు సోదరుడుతో సమానమంటారు కాని నువ్వింత నీచుడవని తెలిసుంటె నా యింట అడుగు పెట్టనివ్వకపోదును"

జగన్నాథ్ గొంతుకలో వెలక్కాయ పడ్డంత పనైంది అర్థంగాక బుచ్చికేసి తేరపారి చూస్తూ వుండిపోయాడు చివరికి అనగలిగాడు "అసలు విషయం చెప్పకండా అంత నింద మోపటం దేనికిరా?"

"నేనేం చెప్పవలసింది లేదు కాని మన చిన్ననాటి స్నేహాన్నైనా జ్ఞాపకం తెచ్చుకొని, మా యింటికి యిహ మీంచి రావద్దు"

ఈ స్వరంలోగల ప్రార్థన జగన్నాధాన్ని ఆలోచనలో పడేసింది అగస్మాత్తుగా యిలాంటి మార్పు బుచ్చిలో ఎందుకు కలిగింది? తన్ని అనుమానిస్తున్నాడా? ఎందుకు? మళ్లా మెల్లగా బుచ్చిని పిలచి కారణం చెప్పమని అడిగాడు ఈ సారి బుచ్చి కసిరాడు అయినా పట్టు విడవకండా స్నేహితుని చెయ్యి పట్టుకొని జాలిగా—

"అంత శిక్ష విధించిన తర్వాత గూడ నా తప్పు చెప్పవేం బుచ్చి?" అన్నాడు.

ఈ మాటలకి బుచ్చి కొంచ చలించాడు.

(44-వ పేజీ చూడండి)

కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో

అలెగ్జాండర్ డ్యూమా

92

మాంట్ క్రిస్టో ప్రయాణమై మార్సెల్స్‌నుంచి బయలుదేరిన రోజునే ఒక ఫ్రెంచిదేశస్థుడు ఫ్లారెన్సునుంచి రోమ్ నగరం చేరుకున్నాడు బగ్గీ దిగేముందొకసారి జేబు తడుము కున్నాడు. చిన్న పుస్తకమొకటి తీసి అందులోనుంచి చిన్న కాగితం మడతవిప్పి చూసుకున్నాడు దానిపై మాంట్ క్రిస్టో సంతకం ఉంది "ఇంకా నాదగ్గిరే ఉంది—ఫరవాలేదు" అను కున్నాడు జాగ్రత్తగా పుస్తకంలో భద్రపరచి మళ్ళీ జేబులో పెట్టుకున్నాడు బగ్గీ పస్ట్రినీ హోటల్ వద్ద ఆగింది ఫ్రెంచి బగ్గీలు కొత్తయిన రోమ్‌నగరంలో వేరే పనిలేని బికారులు కొందరు చుట్టుముట్టి చూశారు ఫ్రెంచి దేశస్థుడు హోటల్ ప్రవేశించి ఒక గది ఏర్పాటుచేసుకున్నాడు తృప్తిగా భోజనంచేసిన తర వాత థామ్సన్ ఎండ్ ఫ్రెంచ్ కంపెనీ కార్యాలయానికి దారి అడిగి తెలుసుకుని బయలుదేరాడు హోటల్ వద్ద మూగిన బికా రులు బగ్గీవద్దనే ఉండిపోయారు కాని ఒకడుమాత్రం ఫ్రెంచి దేశస్థుని అనుసరించాడు కంపెనీ కార్యాలయంలో ఫ్రెంచి దేశస్థుడు బాంకర్ వద్దకు వెళ్ళగాచూసి అతని ననుసరించిన వ్యక్తి వరండాలో గుమాస్తాల కెదురుగా ఒక బెంచిపైన కూర్చుని రీక్షించ నారంభించాడు కొంతసేపతన్ని ఎవరూ గమనించలేక తరవాత ఒక గుమాస్తా తలెత్తి చూశాడు చూడగానే అతనికలం ఆగిపోయింది

"నువ్వా పెపినో?" అన్నాడు

"అవును"

"ఏంపని? ఇప్పుడు వచ్చినాయ నెవరు?"

"బారన్ డాంగ్లర్ ఎంత తీసుకుంటున్నాడో చూడు తప్పచెప్పవంటే జాగ్రత్త"

"తప్పకుండా ఇప్పుడే చూసివస్తాను" అంటూ గుమాస్తా లోనికివెళ్ళి కొద్దిసేపట్లోనే వచ్చాడు

"బలే చేపకే గేలం వేశావే!" అన్నాడు

"ఎంత? అయిదు లక్షలా! ఆరులక్షలా?"

"అరె! నీకు తెలుసన్నమాట అయిదులక్షలు"

డాంగ్లర్ జేబు తడుముకుంటూ తిరిగి వచ్చాడు అతనిముఖం ఉల్లాసంతో కళకళలాడుతోంది గబగబ హోటల్‌కి వెళ్ళాడు పెపినో అతన్ననుసరించాడు డాంగ్లర్ వెంటనే బయలుదేరాలను కున్నాడు కాని పోలీసుశాఖవద్దనుంచి పత్రాలు రావడం ఆలస్య మయింది బయలుదేరేసరికి సాయంకాలమయింది డాంగ్లర్ బగ్గీ ఎక్కి తలుపు మూసుకోగానే పెపినో వెనుక ఎక్కాడు డాంగ్లర్ ముందుగా వెనిస్‌నగరం వెళ్ళాలనుకున్నాడు అక్కడకూడా రావ కింది రాబట్టుకుని వియన్నా నగరంవెళ్ళి అక్కడ స్థిరపడాలను కున్నాడు

చీకటిపడింది బగ్గీ రోమ్ నగరం దాటింది డాంగ్లర్ కొద్దిగా జోగడం మొదలుపెట్టాడు కొంతసేపైన తరవాత బగ్గీఆగినట్లయింది. డాంగ్లర్‌కి మెలకువవచ్చింది "ఇదేమిటి? ఇక్కడాపావెందుకు?" అన్నాడు బిగ్గరగా ఎవరో ఇటాలియన్ భాషలో జవాబిచ్చారు అతని కర్థంకాలేదు తలుపు తెరిచి తల వొంచిచూశాడు ఎవరో అతన్ని గట్టిగా లోపలికి గెంటారు

"ఇదేమిటి? ఎవరక్కడ?" అన్నాడు జవాబులేదు. డాంగ్లర్‌కి ఆల్బర్ట్ చెప్పినకథ జ్ఞప్తికివచ్చింది దొంగల పాలబడ లేదు కదా?

కొంతసేపైన తరవాత తలుపు తెరుచుకుంది ఎవరోగద్దించి ఏదో చెప్పారు డాంగ్లర్‌కి అర్థంకాలేదు తరవాత అతన్ని మెడ పట్టుకుని బైటికి లాగారు డాంగ్లర్ బగ్గీదిగి నిలబడ్డాడు చుట్టూ శిథిలాలు, గుట్టలు కనపడుతున్నాయి ఇద్దరు వ్యక్తులు వచ్చిఅతన్ని చీకటిలో నడిపించుకు వెళ్లారు చీకటి గుహాలలో వంకరదారుల గుండా గోతులు, మిట్టలు దాటివెళ్లారు ఒకచోట ఒక వ్యక్తి 'అలెగ్జాండర్ జీవితం' అనేగ్రంథాన్ని కాగడాల వెలుగులో చదువు తున్నాడు అతనివద్దకు తీసుకువెళ్లి డాంగ్లర్‌ని నిలబెట్టారు "బలే వేట చిక్కిందండి" అన్నాడొకడు గ్రంథపఠనా సక్తుడైనవ్యక్తి అడిగాడు "ఎవరతను?"

"అతనే"

ఏదీ చూపించు అతన్ని"

డాంగర్ ముఖానికి దగ్గరగా కాగడా తెచ్చిచూపారు

"సరే అతన్ని గదిలో చేర్చండి"

డాంగ్లర్‌ని ఒక చిన్నగదిలోకి గెంటారు ఒక పెద్దరాతిని తొలిచి నిర్మించినదా గది లోపల ఒక అరుగుపైన మేక చర్మం పరిచిఉంది గదిద్వారం బంధించబడింది

ఆల్బర్ట్ చెప్పినదంతా డాంగ్లర్ గుర్తుకు తెచ్చుకున్నాడు గ్రంథం పఠిస్తున్నవాడు లూగీవాంపా అనుకున్నాడు ఆ గది లోనే ఆల్బర్ట్‌కూడా బంధింపబడి ఉంటా డనుకున్నాడు ఆల్బర్ట్‌ని నాలుగు వేలకే విడిచిపెడతామన్న దొంగలు ఎనిమిదివే లిస్తేకాని తనను విడిచిపెట్ట రనుకున్నాడు ఎనిమిదివేలు పోయినా తన కొచ్చే ఇబ్బంది లేదనుకున్నాడు తన కింకా ఏభైలక్షల ఫ్రాంకులు పైగా మిగుల్తుంది డాంగ్లర్ ఈ ఆశతోనే నిద్ర పోయాడు

అయితే కలతపడిన నిద్ర అతనికి విశ్రాంతి నివ్వలేదు తెల్ల వారి లేచేసరికి ఒళ్ళంతా నొప్పులుపట్టింది లేచి "నే నిప్పుడు దొంగలచేతుల్లో బందీని" అని జ్ఞప్తికి తెచ్చుకున్నాడు

తరవాత జేబు తడిమి చూసుకున్నాడు తన ధనాన్ని దొంగలు దోచుకోలేదు తనవద్దనే ఉంది థామ్సన్ ఎండ్ ఫ్రెంచి కంపెనీవా రిచ్చిన ఏభైలక్షల ఫ్రాంకులకూ బిల్లులు తన దగ్గరే ఉన్నాయి పైచిల్లర లక్షకూడా ఉంది "చిత్రమైన దొంగలు" అనుకున్నాడు గడియారం చూసుకొన్నాడు అదీ ఉంది ధనం అడగడానికి దొంగలు వస్తారనుకున్నాడు కాని అతన్నెవరూ పలకరించలేదు గోడ కొక చిన్నకంతఉంది.

అనువాదం: సీతారామ్

అందులోనుంచి చూశాడు కాపలాదారొకడు రొట్టె తినడం చూశాడు

ఎన్నిగంటలైనా అతని కెవరూ ఆహారం తీసుకు రాలేదు డాంగ్లర్‌కి కోపం వచ్చింది వాళ్లు వచ్చి ఇచ్చేవరకూ ఆహారం అడగకూడదనుకున్నాడు కంతలోనుంచి చూశాడు ఈ మారు పెపినో కాపలా ఉన్నాడు రోమ్ నగరంలో అతన్ని చూసినట్లు డాంగ్లర్‌కి గుర్తుకు వచ్చింది పెపినో నల్లరొట్టె తింటున్నాడు పేదలు తినే రొట్టె అంటే డాంగ్లర్‌కి అసహ్యం కాని ఈ పరిస్థితిలో అదే అతని నోరూరించింది తలుపు తట్టాడు పెపినో రొట్టె అక్కడే విడిచిపెట్టి వచ్చి తలుపు తీశాడు

"ఇంక నాకు హారం పెట్టే ఉద్దేశం లేదా మీకు?"

"మీ కాకలివేస్తున్నదా?"

"బలే! ఆకలి వేస్తున్నదా అని అడుగుతున్నారా? నేను రొట్టె నీళ్లు చూసి ఇరవై నాలుగు గంటలయింది"

"తమకేం కావాలో చెప్పండి"

"ఏముంది?"

"అన్నీ ఉన్నాయి"

"అయితే కోడి మాంసం తెచ్చిపెట్టు"

పెపినో మరొక దొంగ వంక తిరిగి "అయ్యగారికి కోడి మాంసం" అని కేక పెట్టాడు వెంటనే వెండి పళ్లెంలో అప్పుడే ఉడికిన కోడిమాంసం ఒకడు తెచ్చాడు పళ్లెం డాంగ్లర్ ముందు పెట్టాడు డాంగ్లర్ కత్తితీసి మాంసం కొయ్యబోతున్నంతలో, పెపినో ఆగమన్నాడు "ఇక్కడ ధర చెల్లించిన తరవాత కాని ఆహారం తినరండి" అన్నాడు

"ఎంత? పారిస్‌లో కంటె చౌకా? గిరాకీయా? ఇదుగో ఇరవై ఫ్రాంకులు పారిస్‌లో పన్నెండు ఫ్రాంకులే,"

"ఆగండి ఇంకా ఇరవై తక్కువ లక్ష ఫ్రాంకు లివ్వాలి మీరు"

"అదేమిటి? పరిహాసమా!"

"లేదండి ఇక్కడ అన్నిటికీ అంతే ధర"

"నాకు ఆకలిగా ఉంది నాతో వేళాకోళం మానకు నీకు కావలిస్తే ఇదిగో ఈయిరవై ఫ్రాంకులుంచుకో"

"మీరింకా నలభై తక్కువ లక్ష ఫ్రాంకు లివ్వాలి"

"నేనెవరో తెలుసా? బాంకర్ని నాదగ్గిర బేరాలు సాగవు"

పెపినో రెండో దొంగకి సంజ్ఞచేశాడు అతను పళ్లెం తీసుకున్నాడు

"పోండి! మీరంతా పశువులు" అన్నాడు డాంగ్లర్, తలుపులు మూసుకున్నాయి డాంగ్లర్ అరుగుపైన బోర్లపడి కళ్లుమూసుకున్నాడు

గంటగడిచేసరికి డాంగ్లర్‌కి ఆకలి కట్టతరం కాకుండా ఉంది పెపినోని పిలిచాడు తలుపులు తెరుచుకున్నాయి

"నన్నాకలితో చంపదల్చుకున్నారా? ఏంచెయ్యదల్చుకున్నారో చెప్పండి"

"అదంతా మీ చేతిలోనే ఉంది"

"సరే కోడిమాంసానికి కొనడానికి వీలులేనంత ధర చెప్తున్నారు రొట్టె ఇవ్వండి" దాని ఖరీదెంత?

"లక్ష మీరిచ్చింది, నలభై ఫ్రాంకులు"

"అన్నిటికీ అదే ధరా?"

"అవునండి"

"నన్ను చంపకూడదూ!

"అలా వీల్లేదండి మీరు ఆత్మహత్య చేసుకోవాలంటే అడ్డు పెట్టం కాని తినాలనుకుంటే డబ్బిచ్చి తినండి"

"నాదగ్గిర డబ్బు లేదు బాంక్ పత్రాలు తప్ప"

వాటిపైనే సంతకాలు పెట్టి ఇవ్వండి మీదగ్గిర ఏభైయ్యొక్క లక్ష లున్నాయి అంటే మీకు ఏభైయ్యొక్క కోళ్ళ మాంసం వస్తుంది"

డాంగ్లర్ తెల్లబోయాడు దొంగలయెత్తు అర్థమయింది

"అలా కాదు నీ నిష్టాను నీకు లక్షకి పత్రం వ్రాసిఇస్తాను నాకు ఆహారం పెడతారా?"

"తప్పకుండా"

"ఇదిగో పత్రంమీద సంతకం చేసినాను కలం సిరాబుడ్డి తీసుకురా"

డాంగ్లర్ సంతకం చేసిచ్చాక థామ్సన్ ఎండ్ ఫ్రెంచ్ కంపెనీవారి బాంక్‌లో లక్ష తీసుకోడానికి చెక్కుయిచ్చాడు

"ఇదిగో మీ కోడిమాంసం"

డాంగ్లర్ నిట్టూర్పుతో పళ్లెం అందుకున్నాడు లక్ష ఫ్రాంకుల ఖరీదుకి కోడిపెట్ట ఆవగింజలా కనపడిం దతనికి పెపినో పత్రంతీసి జేబులో పెట్టుకున్నాడు

మర్నాడే డాంగ్లర్‌కి ఆకలివేసింది రాత్రిసగంతిని సగం మిగుల్చుకున్న మాంసంతీసి తిన్నాక ఈమారు అతనికి దాహం వేసింది అయినా అడగకూడదనుకున్నాడు నాలుక అంగుట్లో అంటుకుపోయేవరకూ ఆగలేదు చివరికి పిలిచి అడిగాడు

"సారాయి ఖరీదు సీసా పాతికవేలు" అన్నాడు పెపినో

"అయితే సారావద్దు నీళ్ళు ఇయ్యి"

"ఇక్కడ సారాకంటె నీళ్ళకే కరువెక్కువండి"

"నన్నెందుకిలా పీడించుకు చంపుతారు? మీ ఉద్దేశం ఏమిటి? స్పష్టంగా చెప్పరాదా? ఏడీ! మీ నాయకుణ్ని పిలు"

లూగీ వాంపా వచ్చాడు "నాకు కబురు పంపారెందుకు?

నన్ను విడిచిపెట్టడానికెంత ధనం కావాలి ”

“ఏభైలక్షలు ”

డాంగ్లర్‌కి గుండెలో శూలంగుచ్చుకున్నట్లయింది

“నాక ప్రపంచంలో మిగిలినదంతా ఇదే ఇదంతా తీసుకునే టప్పుడు నా ప్రాణం కూడ తియ్యరాదూ ?”

“మిమ్మల్ని చంపకూడదని మాకు ఆజ్ఞ”

“ఎవరా ఆజ్ఞ ఇచ్చినది?”

“మా నాయకుడు ”

“నువ్వే నాయకుడవనుకున్నానే ”

“అవును ఈ మనుషులందరికీ నేనే నాయకుణ్ని నాపైన మరొక నాయకుడున్నాడు ”

“ఆ నాయకుడే నన్నిలా చెయ్యమని చెప్పాడా ?”

“అవును”

నామాట విను పదిలక్షలు తీసుకో”

“వీల్లేదు ”

“మూఫై, నలభై నన్ను విడిచిపెట్టేమరతుమీద నలభైలక్షలిస్తాను ”

“ఏభై లక్షలివ్వవలసిన దానికి నలభై లక్షలు చాలదు ”

“అయితే అంతా తీసుకో ముందు నన్ను చంపెయ్యి ”

“కోపం తెచ్చుకోకండి కోపంవల్ల ఆకలెక్కువౌతుంది ఆకలి ఎక్కువైతే మీ ధనం ఇట్టే అయిపోతుంది ”

“ఏభైలక్షలు అయిపోయిన తరవాత ఏం చేస్తారు? నేను ఆకలితో మాడి చావవలసిందేనా?

“అదే కావచ్చు ”

“మరి నన్ను చంపనన్నావు కాదూ?”

“అవును దానికీ దీనికీ చాలా తేడా ఉంది ”

“సరే అయితే! ఇదిచ్చి తరవాత చచ్చేబదులు ఇప్పుడే చస్తాను చావండి మీరంతా పశువులు ”

వాంపా కోపం తెచ్చుకోలేదు “మీ చిత్తం” అంటూ వెళ్లిపోయాడు తలుపులు మళ్లా మూసుకున్నాయి ఇంకొక నాయకుడెవరు ? తనమీద పగ సాధిస్తున్నాడా ? ఎందుకు ? తనపైన అతనికి పగ ఎందుకు ? డాంగర్‌కి ఏమీ పాలుపోలేదు ఆకలితో చచ్చేకంటే ఒక్క దెబ్బతో చచ్చిపోడం ఎంత సుఖం అనుకున్నాడు జీవితంలో మొట్టమొదటిసారిగా డాంగ్లర్ చావుకి భయపడ్డాడు చావు తప్పించుకుని బ్రతకాలనేవాంఛ బలీయమయింది

క్రమక్రమంగా అతనిలో మానవత్వం నశించ నారంభించింది పులి తరుముతున్న లేడివలె అతని చూపులు కూపంలో దారికోసం వెతక నారంభించాయి కాని రాతిగోడలు ఒకటే దారి ఆదారిలో దొంగల కాపలా రెండు రోజులలో అతని పట్టుదల సడలిపోయింది పత్రాలపైన సంతకం చేసి ఆహారం తీసుకో నారంభించాడు

అది మొదలు ఇంక ఆకలితో బాధపడ కూడదనుకున్నాడు అన్నిరకాల పదార్థాలూ తెప్పించుకుని లోభంతో తినేశాడు పన్నెండు రోజుల్లో ఏభైలక్షలై పోయింది ఇంక అతనిదగ్గర ఒక్క లక్షమాత్రం మిగిలింది ఇప్పుడతనిలో చిత్రమైన మార్పు వచ్చింది ఏభైలక్షలు విలాసంగా ఖర్చు పెట్టినవాడు, మిగిలిన లక్షకీ లోభించాడు అంతకాలం భగవంతుని మరిచిపోయిన డాంగ్లర్‌కి భగవంతునిలో ఆశ కలిగింది అద్భుతాలు సంభవించకూడదా అనుకున్నాడు హఠాత్తుగా పోలీసులీ దొంగల్ని కనిపెట్టలేరా ? కాని అటువంటిదేమీ సంభవించలేదు రెండురోజులు ఆకలిబాధ మళ్ళీ అనుభవించాడు మూడోరోజుకి అతనికి కన్నులు చీకట్లుకమ్మ నారంభించాయి ఏవేవో దృశ్యాలు అతనికి పొడగట్ట నారంభించాయి ఎవరో ఒక వృద్ధుడు ఆకలితో మాడిమాడి నీరసించి పడకపైనుంచి లేవలేనిస్థిలో ఉన్నట్లు అతని దృష్టికి తోచింది

నాలుగోరోజుకి అతనిలో సత్తువపూర్తిగా ఉడిగిపోయింది లేవలేని స్థితిలో ఉన్నాడు అయిదోరోజు దేకుతూ ద్వారం వద్దకు చేరాడు పెపినో తలుపు తెరిచాడు

“నువ్వు క్రైస్తవుడవు కావా ? సోదర మానవుని హత్య చెయ్య దల్చుకున్నావా ??” అన్నాడు.

పెపినో జవాబివ్వలేదు

“పిలు వాంపాని పిలు ”

వాంపా వచ్చాడు “ఏం కావాలి ?”

“ఇదిగో నాదగ్గిరున్న ఈ ఆఖరు లక్షా తీసుకో, నన్నిక్కడే పడుండనీ రోజూ ఆహారంమాత్రం పెట్టు ”

“బాధ పడుతున్నారా ?”

“బాధా ? ఘోరబాధ అనుభవిస్తున్నాను ”

“మీకంటె బాధ లనుభవించినవా రున్నారు ”

“ఉండరు ”

“ఉన్నారు ఆకలితో మాడి చనిపోయినవా రున్నారు ”

ఆకలితో నీరసించి మూలుగుతూ లేవలేక పడుకున్న వృద్ధుడొకడు డాంగ్లర్ మనోపథంలో ప్రత్యక్షమైనాడు “అవునవును” అన్నాడు నుదుట కొట్టుకొని “నాకంటె బాధలు పడినవారు” అన్నాడు

“అయితే పశ్చాత్తాపం చెందుతున్నావా ?” గంభీరధ్వని ద్వారంవద్ద వినవచ్చింది డాంగ్లర్ ఉలిక్కిపడ్డాడు చీకటిలో కన్నులు పొడుచుకుని చూశాడు

తడబడుతున్న మాటలతో, ‘దేనికి పశ్చాత్తాపం ?” అన్నాడు

‘నువ్వు చేసిన పాపాలకు ”

‘అవును పశ్చాత్తాప పడుతున్నాను ’ అంటూ గుండెలు బరుచుకుని రోదించ నారంభించాడు

‘అయితే నిన్ను క్షమిస్తున్నాను’ అంటూ ఒవ్యక్తి గదిలోకి వచ్చాడు కాగడా వెలుగతని ముఖంపై పడుతోంది ‘ఎవరు ?’ అన్నాడు డాంగ్లర్ స్తంభితుడై ‘కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో ’

‘కాదు ’

‘మరెవరుమీరు ?’

‘నువ్వు అవమానించి ఎవరికి ద్రోహంచేశావో నీకు గుర్తులేదా ? నన్నణగదొక్కి నువ్వు పైకివచ్చి సంపద సంపాదించావు నా తండ్రిని ఆకలితో మలమల మాడ్చి చంపావు నేను ఎడ్మండ్ డాంటీని, నువ్వింత చేసినా నిన్ను క్షమిస్తున్నాను ’

డాంగ్లర్ డాంటీ పాదాలపైన వాలిపోయాడు “లే” అన్నాడు డాంటీ “నీ ప్రాణాలకింక ప్రమాదం లేదు నీతో చేరి కుట్ర పన్నిన వారికి ఈపాటి అదృష్టం కూడా పట్టలేదు ఒకడికి పిచ్చెత్తింది, మరొకడు చనిపోయాడు నీదగ్గిరున్న లక్షా నువ్వే ఉంచుకో ఆస్పత్రికివ్వవలసిన ఏభై లక్షలూ వారికందించాను లే, ఇంక ఆహారం తీసుకుని వెళ్లిపో ”

డాంటీ వెళ్లిపోయిన వంక చూస్తూ ఉండి పోయాడు డాంగ్లర్ తరవాత భోజనం చేసి ఒంటరిగా బయలు దేరాడు కొంత దూరం నడిచాక ఒక చిన్న యేరు కనపడింది నీరు తాగాలని యేరు దగ్గరికి వెళ్లి నీటిలో చూశాడు అందులో తన నీడలో తెల్లగా పండిపోయిన తల కనపడింది

93

సూర్యాస్తమయ సమయంలో మాంట్ క్రిస్టో ద్వీపంలో కోణాకార పర్వతశిఖరం క్రమక్రమంగా నల్లబడ సాగింది నీలిసముద్రం రంగులు మారసాగింది చీకటి తెర ద్వీపంపై దిగజారుతున్న సమయంలో ఒక బోటు సమీపిస్తోంది ఒక యువకుడు బోటుపైనిలబడి సరంగు నడిగాడు: "అదేనా మాంట్ క్రిస్టో ద్వీపం?"

'అవునండి'

'అవును ఇదే నా తుదిగమ్యస్థానం' అని గొణుక్కున్నాడు యువకుడు

కొండపైన మెరుపు మెరిసినట్లయింది తరవాత కొంత సేపటికి తుపాకి పేల్చినధ్వని వినవచ్చింది

'అదేమిటి?'

'అది మీకు స్వాగతవచనం మీరు స్వీకరించినట్లు తిరిగి తుపాకి కాల్చండి'

యువకుడు తుపాకి కాల్చాడు హఠాత్తుగా ఒడ్డున కాగడా కనపడింది ఎవరో కాగడాను చేతపట్టుకుని ఊపుతున్నారు

'అదేమిటి?'

'మనం ఒడ్డెక్క వచ్చునని అది సంకేతం'

బోటు ఒడ్డుకు మూడుగజాలదూరంలో ఆగింది యువకుడు నీటిలోకి దుమికాడు

'ఆగం డాగండి' అన్నాడు సరంగు 'మా నావికుని భుజ మెక్కి వెళ్లండి మీ దుస్తులు తడిస్తే యజమాని కోపగిస్తారు'

కాని యువకుడు వినలేదు మెల్లిగా ఒడ్డెక్కాడు ఒడ్డెక్కి చుట్టూ చీకటిలో చూశాడు అతని భుజంపై చెయ్యిపడింది. యువకుడు ఉలిక్కిపడ్డాడు

'వేళ మించకుండా వచ్చావోయ్ మారెల్!'

'ఓ! మీరా కౌంట్!' అంటూ ప్రీతిపూర్వకంగా చేతు లందుకున్నాడు

'నీ దుస్తులు తడిసినట్లున్నాయే! మార్చుకుందుగాని రా నీకు ప్రత్యేకం ఒక నివాసం ఏర్పాటుచేశాను రా అలసిపోయిన ట్లున్నావు ఏమిటి దిక్కులు చూస్తున్నావు' 'బోటు ఏదీ? సరంగు కెక్కడ? డబ్బివ్వలేదే?'

మాంట్ క్రిస్టో నవ్వాడు నా ద్వీపానికి వచ్చేవారివద్ద డబ్బు తీసుకోరు సాలీనా వారికి డబ్బిస్తూ ఉంటాను అన్నాడు

'కౌంట్! మీరిక్కడ నవ్వుతున్నారే! పారిస్‌లో మీరెన్నడూ ఇంత తేలికగా నవ్వడం చూడలేదు'

మాంట్ క్రిస్టో నుదురు ముడతలు పడింది 'నాకది జ్ఞప్తికి తేవడం మంచిదేమో మోరెల్! నిన్ను చూడగానే కొడుకును చూసినంత ఆనందం కలిగింది కాని మళ్లీ నేను నా కర్తవ్యాన్ని మరిచిపోకూడదని జ్ఞప్తికి తెచ్చావు సౌఖ్యం క్షణభంగుర మైనదనే సంగతి ఇంతలోనే మరిచిపోయాను'

'కాదు కాదు కౌంట్! మీరు నవ్వుతూ ఉంటేనే నాకు బాగుంది ఎన్నికష్టాలనుభవించినా నవ్వగలగడం సులువేనని మీ నవ్వు చెప్తోంది నాకు'

'అయితే నీకింకా అనుతాపం ఉపశమించలేదన్న మాట'

'ఉపశమించగలదనే మీరనుకున్నారా?'

'నేననుకుంటున్నది నీ హృదయం తెరిచి చూసుకోమని మోరెల్! జీవితం దుర్భరమనిపించి మృత్యువుకోసం అన్వేషించడం వేరు, ఆశ విడవక పోయినా ఫలించే దినం కోసం నిరీక్షించలేక విసిగి పోవడం వేరు'

'కౌంట్! ఇటు వినండి నేను మిత్రుని సన్నిధిలో ప్రాణత్యాగం చెయ్యాలని వచ్చాను నాపట్ల ఆపేక్షకల వారింకా ఉన్నారు నా చెల్లెలుంది అయినా నా తుదిక్షణాలలో చిరునవ్వుతో, ప్రీతితో నా వంక చూడగల మనోదార్ఢ్యంకల వ్యక్తి సమక్షంలో ప్రాణాలు విడవాలని నా కోరిక కష్టమూ, బాధా మరిచిపోయి మృత్యువును చిరునవ్వుతో కౌగలించుకో గలననే మీ వద్దకు వచ్చాను'

'మోరెల్! నన్నింకా ఒక సందేహం బాధిస్తోంది నీకష్టాలు ఏకరువు పెట్టుకునే అహంకారం నీలో ఇంకా పోలేదా?'

'నాకటువంటి దేమీ లేదు నా మనస్సిప్పుడు అతిప్రశాంతంగా ఉంది గమ్యస్థానం చేరిన తృప్తి నాకిప్పుడు కలుగుతోంది ఆశ విడవవద్దని మీరిచ్చిన సలహా ఫలిత మేమిటో మీకు తెలుసునా? ఏదో అపూర్వవిశేషంవల్ల ఇంకా నా ఆశ ఫలిస్తుందనే భ్రమలో పడిపోయాను ఇప్పుడు మీ మాటలు వింటుంటే భ్రమంతా పటాపంచలైపోయింది ఇంక ఒక్క క్షణం కూడా జీవించడం దుర్భరం కౌంట్! నిశ్చింతగా నేనిప్పుడు ప్రాణత్యాగం చెయ్యడానికి వచ్చాను అక్టోబరు ఐదవరకూ నాకు గడువిచ్చారు ఇప్పుడు సరిగ్గా తొమ్మిదిగంట లయింది ఇంక నాకు మూడు గంటలు వ్యవధిమాత్రం ఉంది'

'సరే! నీ ఇష్టప్రకారమే జరగనీ'

మోరెల్ మాంట్ క్రిస్టోని కీలుబొమ్మవలె అనుసరించాడు చీకటిలో గుహలో అడుగుపెట్టగానే అతని పాదాలకింద తివాసీ తగిలింది ఒక తలుపు తెరుచుకుంది సుగంధ పరిమళం వ్యాపించింది కాంతి ప్రసరించింది దీపాలవెలుగులో దృశ్యాన్ని చూసి మోరెల్ నిశ్చేష్టుడై నిలబడిపోయాడు మాంట్ క్రిస్టో అతన్ని చెయ్యిపట్టుకుని లోనికి తీసుకువెళ్లాడు

మాంట్ క్రిస్టో ఇలా అన్నాడు 'పూర్వం నీరోచక్రవర్తి మరణశిక్ష విధించినప్పుడు రోమన్లు భోగవిలాసాలమధ్య ప్రాణత్యాగం చేసుకునేవారు పుష్పాలు చల్లిన పానుపులో సుగంధద్రవ్యాల నాఘ్రాణిస్తూ, చల్లగా మృత్యువులోకి తేలిపోయేవారు. మనంకూడా ఈ మూడుగంటలసేపూ అలా ఎందుకు గడపకూడదు?'

మోరెల్ చిరునవ్వు నవ్వాడు 'మీ యిష్టం మృత్యువు మృత్యువేకాని పరిసరాలవల్ల మారదు మృత్యువంటే ఏమిటి? ఈ చైతన్యంనుంచి, ఈ జీవితంనుంచి ముక్తి'

మోరెల్ ఒక సోఫాలో కూర్చున్నాడు మాంట్ క్రిస్టో అతని కెదురుగా మరొక సోఫాలో కూర్చున్నాడు చుట్టూ శిలాప్రతిమల శిరస్సులపై పళ్లెరాలనిండా పుష్పాలూ ఫలాలూ ఉన్నాయి మోరెల్ నిర్లక్ష్యంగా పరికించాడు

"జాలీ, ప్రేమా అనేవన్నీ మరిచిపోయి, మనిషితో మనిషివలె మాట్లాడదాం" అన్నాడు మోరెల్.

'కానీ!'

'కౌంట్! మీరు మరేదో లోకంనించి దిగివచ్చినట్లు నా కంటికి కనబడుతున్నారు మీ వంటి జ్ఞాననిధి మరొక రెవరూ కనపడలేదు'

'అవును దుఃఖమనే లోకంనించి దిగివచ్చాను'

'మీరేది చెప్పినా పరమ విశ్వాసంతో స్వీకరిస్తున్నాను నన్ను జీవించ మన్నారు జీవించాను ఆశ విడవద్దన్నారు ఆశ విడవలేదు మిమ్మల్ని చూస్తే మీరు మృత్యువును కూడా దర్శించారనిపిస్తుంది నాకొకటి చెప్పండి మృత్యువు యాతనామయమైనదా?'

మాంట్ క్రిస్టో జాలితో చూశాడు 'అవును యాతనామయమైనదే ప్రాణంకోసం ఊగులాడే పంజరాన్ని దౌర్జన్యంతో అంతమొందించబోతే నొప్పి కలుగకమానదు ఇంత నొప్పితో ఈ జీవితంనుంచి నిష్క్రమించడం చింతించవలసినదే అయితే అది మన దృష్టినిబట్టే ఉంటుంది మనం కోరితే సహజమిత్రునివలె వరిస్తుంది లేదా పరమశత్రువువలె పీడిస్తుంది మున్ముందు ఎప్పుడో మానవులు మృత్యురహస్యాన్ని కనిపెట్టగలిగినప్పుడు బహుశా అది సుఖసుషుప్తిగా మారినా మారవచ్చు'

'నాకిప్పు డర్థమయింది నొప్పిలేకుండా ప్రాణత్యాగం చెయ్యగలనని నన్నిక్కడికి రప్పించారు అంతేనా?'

'అంతే కాని మోరెల్! నువ్వీ జీవితాన్ని విడిచిపోడానికి చింతించడం లేదా?'

'లేదు'

'నన్ను విడిచిపోతున్నందుకుకూడా చింతలేదా?'

మారెల్ కళ్ళనీరు నిండింది తరవాత సంతోషసూచకంగా అతని కన్నులు రెపరెపలాడాయి 'కౌంట్! మీకు తెలుసు కాని మీరింక ఒక్క మాటకూడా చెప్పవద్దు నా బాధ నింకా భారం చెయ్యకండి'

మాంట్‌క్రిస్టో మనస్సులో సంకోచం పీడించసారంభించింది 'నే నితనికి సుఖం చేకూర్చాలని యత్నిస్తున్నాను కాని సుఖాన్ని అనుభవించడానికి తగిన కష్టాల నితను నిజంగా అనుభవించాడా? ఇంతవరకూ ఇతరులకు చేసిన హానికి ప్రతిక్రియగా కొందరికి మేలు చేకూర్చాలనుకుంటున్నాను నే నితనివద్ద ఇది విఫలమైతే నా గతేమిటి?' అని ఆలోచించుకున్నాడు ఇలా అన్నాడు. 'మారెల్! ఈ ప్రపంచంలో నా కెవరూ లేరు నిన్ను కొడుకులా చూసుకోడానికి అలవాటుపడ్డాను నా కొడుకును రక్షించడానికి నేను నా ప్రాణాన్ని నా సర్వసంపదలనూ త్యాగంచేస్తాను నీ కంగీకారమేనా?'

'అంటే?'

'అంటే, నువ్వు జీవితంలో ఎట్టి అమేయసౌఖ్య విలాసాల ననుభవించడం సాధ్యమో తెలియక ప్రాణం త్యజించా లనుకుంటున్నావు మారెల్! నావద్ద పదికోట్ల ధనముంది అది నీ కిస్తాను. నువ్వు ధనంతో ఎట్టి కోరికనైనా సరే చెల్లించుకోగలుగుతావు నువ్వు సాధించలేని కార్యం ఉండదు ప్రపంచాన్ని తలక్రిందులు చెయ్యి లోకంలో పరివర్తన తీసుకురా దుర్మార్గుడవైనా సరే జీవితాన్ని మాత్రం విడువకు'

'కౌంట్! మీ వాగ్దానం చెల్లించండి ఇంక గంటన్నరే వ్యవధి'

'మారెల్! నా యింటిలో నా సమక్షంలోనే ఇలా చెయ్యగలవా?'

'కౌంట్! అయితే నన్ను వెళ్ళిపోనివ్వండి నాకోసం కాక మీకోసం నాపట్ల ఆపేక్ష చూపారని భావించవలసివస్తుంది'

మాంట్‌క్రిస్టో సంకోచం తీరిపోయింది ముఖం తేటపడింది 'సరే! నీ యిష్టమే నెరవేరనీ'

మాంట్‌క్రిస్టో జేబులోనుంచి భరిణ ఒకటి తీశాడు మూత తెరిచి ఒక చెంచాతో అరుపచ్చని లేహ్యం తీశాడు 'ఇదిగో! ఇదే నువ్వడిగినది, నేను వాగ్దానం చేసినది'

మారెల్ కృతజ్ఞతతో అందుకున్నాడు మాంట్‌క్రిస్టో మరొక చెంచాతో లేహ్యం తీశాడు 'అదేమిటి? మీ కెందుకది?'

'మారెల్! నాకు కూడా జీవితంపట్ల విసుగు జనించింది ఈ అవకాశంలోనే నేను కూడా '

'ఆగండి మీకు జీవితంలో ఆశ ఉంది విశ్వాసం ఉంది మిమ్మల్ని ప్రేమించేవా రున్నారు మీ రెందుకు నన్ననుసరించాలి? మీరు చేస్తే ఇది ద్రోహమౌతుంది నన్నొక్కడినే ఈ లోకంనుంచి నిష్క్రమించ నివ్వండి మీరుచేసిన మేలుగురించి ఆ లోకంలో వాలంటీన్‌కి చెప్తాను' అంటూ మారెల్ లేహ్యం నాలుకపై వేసుకుని మెల్లిగా మింగాడు

ఇద్దరూ మౌనంగా కూర్చున్నారు క్రమక్రమంగా శిలారూప సుందరుల చేతులలోని కాగడాల వెలుగులు చెరిగిపో నారంభించాయి మాంట్‌క్రిస్టోవంక చూశాడు కాంతివంతమైన అతని నేత్రయుగళితప్ప మారెల్‌కి ఇంకేమీ కనబడ్డంలేదు ఒక వింతైన విషాదభావం మారెల్‌ని ఆవహించింది చేతులు నిస్సహాయంగా వ్రేలాడుతున్నాయి చుట్టూ వస్తువులన్నీ దృష్టినుంచి చెరిగిపోయాయి

'కౌంట్! నేనింక చనిపోతున్నా ననుకుంటా. మీ కేమంతు కృతజ్ఞుణ్ని' అన్నాడు నీరసంగా. మాంట్‌క్రిస్టో ముఖంలో స్వచ్ఛమైన చిరునవ్వు పొడగట్టినట్లయింది మాంట్‌క్రిస్టో ఆకారం నిలువెల్ల విస్తరించి పెరిగినట్లు మారెల్ దృష్టికి గోచరించింది చిత్రమైన భావాలు తోచ నారంభించాయి విచిత్రమైన రూపాలు పొడగట్ట నారంభించాయి కన్నులు మూసుకుపోయినా ఆకారాలు కనబడుతూనే ఉన్నాయి

మాంట్‌క్రిస్టో ప్రక్కద్వారం తెరిచాడు వెంటనే సావడి అంతా వెలుగుతో నిండిపోయింది ఆ వెలుగులో ఒక అపూర్వ సుందరి మారెల్ దృష్టికి సాక్షాత్కరించింది 'ఇది స్వర్గమా?' అనుకున్నాడు మారెల్ ఈ దేవకాంత ఎవరు? నన్ను విడిచి వెళ్ళిపోయిన వాలంటిన్‌వలె ఉన్నదే! అనుకున్నాడు మాంట్‌క్రిస్టో చేసంజ్ఞతో ఆమెకు మారెల్‌ను చూపాడు 'వాలంటి! వాలంటిన్!' అన్నాడు మారెల్ సన్నగా. దీర్ఘనిశ్వాసం విడిచి కన్నులు మూసుకున్నాడు

'నిన్ను పిలుస్తున్నాడు' అన్నాడు మాంట్‌క్రిస్టో 'మృత్యువునోట బడనున్న మీ యిద్దరినీ రక్షించాను ఇకనించి మీరిద్దరూ ఒకరినొకరు విడిచివుండ నవసరంలేదు నేను చేసిన ఘోరాలకి మధురదృశ్యం నాకు బాధ నపనయిస్తుంది'

వాలంటిన్ మాంట్‌క్రిస్టో చేతులలో వాలిపోయింది ఆనందాతిరేకంవల్ల ఆమెనోట మాట రాలేదు

'నువ్వు ఆనందిస్తున్నట్లు చెప్పు వాలంటిన్! వెయ్యిసార్లు చెప్పు నేనా మాట వినడాని కెంత తపిస్తున్నానో నీకు తెలియదు వాలంటిన్! నాకు విశ్వాసం కుదిరేవరకూ చెప్పు'

'హృదయపూర్వకంగా చెప్తున్నా కౌంట్! మీరు దేవలోకనుంచి వచ్చిన దూత! నా కీనాడు ఆనందం పట్టతరం కాకుండా ఉంది మీ కింకా సంకోచం తీరకపోతే అడగండి నా సోదరి హైదీని మే మిద్దరం ఫ్రాన్స్‌నించి వచ్చినదిమొదలు ఈ క్షణంకోసం ఎంత ఆత్రుతతో నిరీక్షిస్తున్నామో ఆమె నడగండి'

'నీకు హైదీ అంటే ఇష్టమేనా?' అన్నాడు మాంట్‌క్రిస్టో

'ఆమె నాకు ప్రాణంతో సమానం'

'అయితే నాకొక ఉపకారం చెయ్యగలవా వాలంటిన్?'

'నేనా? నా కంత అదృష్టమా?'

'అవును నువ్వు హైదీని నీ సోదరి అన్నావు ఆమెను నీవద్దనే నీ సోదరివలె ఉంచగలవా? నాపట్ల చూపవలసిన కృతజ్ఞత, ఆపేక్ష అంతా ఆమెపట్ల చూపి ఆమెను కాపాడగలవా?' మాంట్‌క్రిస్టో కంఠం గద్గదికమయింది 'ఇకనించి ఆమె ఈలోకంలో ఒంటరి'

'ఒంటరా? ఎందువల్ల?'


వెనుకనుంచి వినవచ్చిన ఈ మాటలకు మాంట్‌క్రిస్టో ఉలిక్కిపడి చూశాడు హైదీద్వారంవద్ద నిలబడింది ఆమె ముఖం పాలిపోయి ఉంది భీతితో మాంట్‌క్రిస్టోవంక చూసింది

'అవును హైదీ రేపటినుంచి నీకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం లభిస్తున్నాయి సమాజంలో తగిన స్థానం నీకు లభిస్తుంది నావల్ల నీ వృద్ధి కెట్టి ఆటంకం కలగరాదని నా అభిప్రాయం ... కుమార్తెవు నువ్వు నీకు నీ పదవినీ, నీ సంపదల్నీ తిరిగి నీ కిస్తున్నాను'

హైదీ కంటనీటితో చేతులెత్తి నమస్కరించింది 'అయితే మీరు నన్ను విడిచివెళ్లి పోదల్చుకున్నారా?'

'హైదీ! నువ్వింకా తరుణవయస్సులో ఉన్నావు అపురూపసుందరివి నన్ను మరిచిపో లోకంలో పొందదగిన సుఖాలనుభవించు'

(28-వ పేజీ చూడండి)



“తారామూర్తి”

కామేశ్వరి అత్త రెండు మూడు ఉత్తరాలు వ్రాసింది దసరా శెలవులకి ఎలాగయినా వీలు చూసుకొని రమ్మని యింతకు పూర్వమూ యిలాగే వ్రాసినా ఏదో సాకుచెప్పేసి, తప్పించేసుకున్నాను యీసారి అలాగ చేసినట్లయితే, ఆ గౌరవం కాస్తా పోగొట్టుకోవడమే అవుతుందనిపించింది నాకు అందుచేత వెళ్లడానికే నిశ్చయించాను పైగా మామయ్యకూడా “ఆ పుస్తకాలు, నాలుగూ అక్కడికే తెచ్చుకున్నట్లయితే బాగుంటుంది తప్పకుండా రా” అన్నాడు సంచారఫలితం లేకుండా పోదు కొంతయినా ప్రపంచజ్ఞానం కల్గుతుందనే ఉద్దేశంతోనే బయలుదేరాను

నాకోసం కామేశ్వరి అత్త గంపెడాశతో చూస్తోంది “యిన్నాళ్ళకు మామయ్యగారి యింటికి రావడానికి తీరిక అయింది కాబోల్సు” అన్నది యింట్లో అడుగుపెట్టగానే, “అందరిలాగానే మీరూ అంటారా అత్తా! ఏదో తీరుబాటు లేక రాలేదు కాని” అని సర్దుకున్నాను అప్పటికి మధ్యాహ్నం పన్నెండుగంటలయింది. యింక భోజనానికి లేద్దాం అనుకున్నాను. యింతలో ఎవరో వడవలోంచి డాబా ఎక్కి వెళ్లిపోతున్నారు

“ఎవరండీ ఆ సిటిపోలీసు ?” అన్నాను, అత్త అందించిన తువ్వాలు తీసుకుంటూ

“గట్టిగా అనకు బాబూ! యింటావిడ. రాక్షసి ”

“ఏం ? మీదబడి కరుస్తుందా ?”

“దీనితో నానా బాధలూ పడుతున్నాం అంటే నమ్ము ”

“అంటే ?”

‘పొద్దున్న లేచిన దగ్గరనుంచి యిల్లు ఖాళీ చేసేమని అలాగే అనకపోయామా యింక తిట్లు ”

‘ఏడిసింది! రెంటుకంట్రోల్ ఆర్డర్ పెట్టి ఝుణాయిస్తే సరి ’

“ఏదో బాధ పడుతున్నాం” అని వంటింట్లోకి, భోజనానికి రమ్మన్నది వెళ్లి భోజనం చేసేశాను బియ్యం ఎర్రగా ఉన్నాయి అందుచేత అన్నం కూడా తుల్యమే

“ఏం తెల్ల బియ్యం సంపాదించలేక పోయారా మామయ్యా ?” అన్నాను.



"ఏమిటో! తనకి దేనికీ శ్రద్ధ లేదనుకో!"

"   "

"అయినా ఏదో ఆ డిపార్టుమెంటువాళ్లకి పలుకుబడి ఉన్నవాళ్ళకి మంచి కూడు, కడుపునిండా దొరుకుతుంది కాని యిలాంటి అయ్యవారికా బాబూ!"

"అత్తయ్యా! మామయ్యని డబ్బాలు కడుకున్నావే"

యింతలో మామయ్యవచ్చి "అంతేనురా బాబూ! మీ అత్తకి చిన్న కలక్టరు భర్తగా దొరికి ఉండవల్సింది యింకా నయం ఏదో నాతో కాపురం చేస్తోంది" అన్నాడు

"ఊరుకోండి! ఎవరైనా వింటే నవ్వి పోతారు మీరు మీ హాస్యాలూ! ఇలాంటి వా హాస్యాలంటే" అన్నది మజ్జిగ పోస్తూ

భోజనానంతరం నేనూ, మామయ్య, అత్త చాలాసేపు బాతాఖానీవేశాం లోకం అంతా తిరిగిపోయింది ఆ బాతఖానీలో

"యిలాగు చూడరా బాబూ! లోకంలో ఆడదానికి నీతే పోయింది" అంటాడు మామయ్య

అత్తయ్యకూడా "మెట్రిక్" వరకూ చదివినదే గనుక మా మాటల్లో తెలివిగా పాల్గొన్నది

"ఆ సంగతిని నే నొప్పుకోనండి మొగాడయినా ఎంత యిదయినవాడు గనుకనే, దాన్ని లేవదీసుకుపోతున్నాడు" అన్నది

"ఆ భావంతో నేనూ ఏకీభవిస్తా మామయ్యా! రెండు చేతులూ కలుస్తేనే గాని నమస్కారం కాదుగా" అన్నాను

"ఎలాగయినా ఆడది తన మనస్సు కంట్రోల్ చేసుకోవడంలో ఉన్నది"

"ఎలాగ మామయ్యా నువ్వు చెప్పేది? కాళ్లదగ్గర ఉన్న లక్ష రూపాయలు ఎలాగ కాలదన్నగలవు"

"అలాంటి త్యాగం ఉన్ననాడే బాగుపడుతుందిరా దేశం స్వార్థం నశించాలి ప్రతీవాడూ గాంధీమహాత్ముడు కావాలి"

నాకు నవ్వు వచ్చింది

"అందరూ గాంధీమహాత్ములయితే, గాంధీతాతకి పేరే రాదు" అన్నాను నవ్వుతూ

"అయితే యింకేం! అత్తా అల్లుడూ ఒకటయిపోయారు" అన్నాడు మంచం వాలుస్తూ.

నేను నిద్రపోవడానికి చాప వేసుకున్నాను

*   *   *

ఆ సాయంకాలం కాఫీ తాగేని వీధిలోనికి వెళ్లాను వీధిలోని పరిస్థితులుచూస్తే నాలో నాకే చాలా అసహ్యం, అయిష్టత గలిగినాయి ఎందుచేతనంటే ఏ కోశాన, శుభ్రం అనేటువంటిది లేదక్కడ పురపాలకసంఘం నిద్రపోతోందేమో అనిపిస్తోంది పైగా మొదటి తరగతి పురపాలక సంఘం కూడా కాబోల్సు అయినా యింటి పన్నులు, యిపీ, వసూలు చెయ్యడంలో ఉన్న ఉత్సాహం, రోడ్లకంట్రాక్టులలో మిగిలినది కొట్టేయ్యడంలో ఉన్న కార్యదక్షత ప్రజాభ్యుదయానికి, ప్రజానురాగాన్ని చూరగొనడానికి ఉంటే మన దేశం యిలాగుండట మేమిటి కర్మ!

ఆకలేస్తూ ఉంటే కాఫీ హోటల్లో దూరాను కూర్చునేటందుకు చాలా అసహ్యంగా ఉన్నాయి కుర్చీలు ఉన్న వాటిలో మంచివి చూసి ఒక కుర్చీలో కూర్చున్నాను టేబిల్ నిండా నల్లులరక్తం ఉన్నది మూలల్లో యీగలు విపరీతంగా వాలుతున్నాయి ఎవరో సెర్వర్ వచ్చాడు, "ఏమిటి కావాలని" భావనా ప్రపంచంలో నుంచి బయటకు వచ్చి నాకు కావల్సినది ఆర్డర్ చేశాను అరగంటయినాక తీసుకొచ్చాడు నోట్లోపెట్టుకొంటే వాంతి కూడా వస్తోంది 'ఏంవోయి యిక్కడ శుభ్రంగా ఉంచరా? ఎవరూ అడగా అడగరా?"

"ఎన్న సామి! హెల్త ఆఫీసర్ కి యిక్కడదా ఖాతా ఉండాది ఆయన



కన్నా మీకు ఎక్కువ శుభ్రం కావాలిదా?"

నాకు సంగతి అర్థం అయిపోయింది యీ జన్మలో కాదు వచ్చే జన్మలోనైనా ఆ చోటు బాగుండదేమో యింతలో నా పక్కకొచ్చి ఒక లాయరూ, యింకో క్లయంటూ కూర్చున్నారు లాయరుగారు ఏదో తన క్లయింటుని మెప్పించడానికి ప్రయత్నిస్తున్నారు కాని క్లయింటుకి నెత్తి కెక్క లేదు

'అదెట్లా బాబయ్యా! నాకు కేస్ట్రీటు

బాబుకి ఆవు యిచ్చినానుగాదా! నేనెట్లా రాజీ పడతాను?' అంటాడు క్లయింటు

"నా మాట విను వాడు గేదె నిచ్చాడుట ఆ లాయరు నాతో చెప్పాడు వాడూ అలాగే అంటాడుట గనుక రాజీ మంచిది' అంటాడు లాయరు నాకుసర్వం అర్థం అయిపోయింది ఒకరి మీద ఒకరు దావా వేసుకొన్నారు మేజిస్ట్రేటుగారికి



ఒకరు ఆవు ఒకరు గేదె యిచ్చుకున్నారు "మీరిద్దరూ రాజీ పడండి" అంటాడు ఆయన కాదంటారు యిద్దరూ

ప్రజాప్రభుత్వంలో ప్రగతి యిలా గున్నది గనుకనే అన్నాడు మా గోపాలం "యీసారి ఎన్నికలలో నా వోటు కాలం వలో వేస్తా"నని బిల్లు చెల్లించగానే, బయట కొచ్చాను ఎవరో ఒక వ్యక్తి యిద్దరు కుర్రాళ్ళతో మాట్లాడుతున్నాడు వారి సంభాషణ బట్టి నాకు తేలిందియేమిటీ అంటే అతను ఒక బడి తాలూకు హెడ్మాష్టరనీ, అతని దగ్గర చదువుకుంటున్న అతను రెండవవాడని

"నీ పరీక్ష సంగతి నా పూచీ కానీ ఎవరి దగ్గరా ప్రైవేటు మాత్రం చదవకు రేటు మాత్రం తగ్గించకు!"

"అదేమిటి మాష్టారూ! నలభై కదా"

"నీ ముఖం ఏభైరూపాయిలు"

ఆ అబ్బాయి అడ్వాన్సుగా కాబోలు, రెండు పదు లిస్తున్నాడు

నాకు ఏం అనాలో తోచలేదు యీవిధంగా మన పిల్లల్ని తయారు చేస్తున్నారు తల్లిదండ్రులుయితే, ఎలాగో లాగున యిచ్చేస్తున్నారు ఆ సొమ్ము ఎందుచేతనంటే కుర్రాడు ఆ సొమ్ము ప్రైవేటు మాష్టారుకు నేచెబుతాడు యింట్లో అదే నమ్ముతారు కాని ఆ హెడ్మాష్టరు అసలు చదువే చెప్పడుగా? యీ విద్యాధికారులేం చేస్తున్నారు? తరగతిలో నున్న అంతమందీ ఎలాగ ఉత్తీర్ణులైపోతున్నారు? మీరు వ్రాసిన పత్రాలేవి అని అడిగే దాతలు లేరు కాబోలు మన నాయకుల దృష్టిలోమాత్రం పిల్లలు భావిభారతపౌరులు. వాళ్ళ చదువులయితే, యిలాగ తగలడుతున్నాయి

సంస్కారం, సంస్కృతి, అభ్యుదయం కలగవలసిన మన సమాజం నానాటికి అడుగున పడిపోతోంది ఆంధ్రులంటేనే, దేశంలో యితర జాతులవారికి ఏహ్యభావం కల్గిపోయింది యిలాంటి నిజాయితీ గల పెద్దమనుష్యులతో నిండిపోయింది యింక రాష్ట్రం కూడా వస్తే, "దేవరా ఏమి చేయవలయును" అంటే "మంత్రి మన కేమి చేయవలయును" అన్న రకపు సామెతలోకి తేల్తుంది

యీవిషయాలు, యీరకమైన మోసాలు నా కళ్లతో నాల్గు ప్రదేశాలలో చూశాను కానీ ఆ ఊళ్ళోవారు మాత్రం నిద్రపోతున్నారు యిది ఆ ఊరి ఒక్కటికే సంబంధించిన గాధ కాదు మన సమాజపు అధోగతిని మన నైచ్యాన్ని, తెలియజేస్తోంది

యింటికి వెళ్ళేసరికి మామయ్య భోజనానికి సిద్ధంగా ఉన్నాడు యింటికి వెళ్ళగానే, భోజనంగురించి నా కోసమే చూస్తున్నట్లు చెప్పింది అత్తయ్య భోజనం దగ్గర నేను చూసిన విషయాలన్నీ చెప్పాను మామయ్యతో నా మాట విన్నతర్వాత మామయ్య ఫక్కున నవ్వాడు

"యింకా నీకు ప్రపంచజ్ఞానం లేదురా బాబూ! యిలాంటివి యీ రోజున లక్షలు కొద్దీ జరుగుతున్నాయి"అని, ఆ ఊళ్ళోనే ఉన్న ఒక ఎమ్ ఎల్ ఎ బహద్దుర్ వారు ఏ విధంగా, సీట్లు దొరకడం కష్టతరం అయినే కళాశాలలలో "అయిదుపులిబుర్రలు" తీసుకొని స్థానం యిప్పిస్తున్నారో మొదలయిన విషయాలన్నీ పూస గ్రుచ్చినట్లు చెప్పాడు "యిదంతా ప్రజాప్రభుత్వంరా బాబూ!"

"అయితే తెలివిని బట్టి, అర్హతలు బట్టి స్థానాలు లేవన్నమాట"అన్నాను

"అది ఆ తెల్ల ధర్మరాజులకే చెల్లింది యిప్పుడంతా బలం ఉన్నవాడు లేనివాని దగ్గర దోచుకోవడం లోనే ఉన్నదిగా గొప్పతనం"

భోజనాలయిపోయాయి నిద్రపోతూ అనుకున్నాను "యిలాంటి ఘోరాలు జరు

గుతున్నాయి గనుక నే,- ఎంత తెలివైనవాడయినా గుప్తకి స్థానం దొరకలేదు"అని మామయ్య చెప్పినట్లు అంతా దోపిడితో ఉన్నది అందుకే శ్రీశ్రీ అన్నాడు

"నరజాతి చరిత్ర సమస్తం

దరిద్రులను కాల్చుకు తినడం"అని

ఆ మర్నాడు ఉదయాన్నే లేచి కాఫీ తాగేసిన తర్వాత వీధిలోకి వెళ్లాను తిరిగొచ్చేసరికి యింట్లో దెబ్బలాట జరుగుతోంది అంది కేవలం మాత్రం, భార్యాభర్తలదే! అత్తకి మామయ్యకి మధ్య వాగ్వాదం జరుగుతోంది యింతకీ జరిగిన సంగతి యిది ఆ రోజు ఆదివారం కావడం మూలాన మామయ్యకి శలవు యిల్లు శుభ్రముగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఏట్లుదులుపుతున్నాడు పోనీ ఎలాగో చేసిన పని చేశాడా, ఊరుకోరాదూ ? అది లేదు అసలు స్వతహాగా, అత్తయ్యని ఏడ్పించటంలో ప్రవీణుడు మామయ్య

"ఒళ్లు శుభ్రంతో యిల్లు శుభ్రం కూడా ఉండాలి ఎంతసేపూ సబ్బుతో, తోమేయడం, యిల్లు కూడా ఆ శుభ్రంతో ఉంటే బాగుంటును"

"పోనీండి ఏదో యిల్లు మీరే బాగుచేస్తున్నారు"

"లేకపోతే నువ్వే కాబోలున్న, ఒక్కనాడు నీ చేతులతో ఏట్లు దులిపావా ?"

"చెప్పేనుకదూ మీరేబాగుచేస్తున్నారని"

"ఆఁ యింటిశుభ్రం ఆడదానిదా మొగాడిదా"

"సమయానుకూలంగా యిద్దరిదీను"

"అయితే యింకేం నువ్వు వీధిలో కూర్చో నేను గిన్నె పొయ్యిమీద ఎక్కిస్తాను"

"అయినా అసలు నాల్గు సంవత్సరాల బట్టి మీ దగ్గరే ఉండటం మూలాని, మీకు నామీద గౌరవం లేకుండా పోయింది"

"పోనీ రక్షించావు అదే నేనూ చూస్తున్నాను"

యీ విధంగా సాగుతోంది ఘాటుగా అత్తయ్య కోపంతో, యిల్లు కడిగేసింది, నీళ్ళనీ తానే తోడింది

నీళ్లు తోడుతూ ఉంటే నేను వెళ్లాను అత్తయ్యతోడుతూ ఏవో వర్ణించుకున్నది నేను అన్నాను ఆవిడతో

"పోనీ మామయ్యతో మీ కేమిటి! అన్నాడే అనుకోండి మీరయినా శాంతించరాదా ?"

"అలాగ అణిగిఉండబట్టే యిన్నాళ్ళూ యిలా సాగింది చాలుబాబూ చాలు ఆభరణాలూ, అందెలూ పెట్టకపోయినా, యీ మాటలు చాలు"

"పోనీ ఊరుకుందురూ!"

"నీకు తెలిదు లేరా! ఊరుకో! యీ యింట్లో యింక ఉండి లాభం లేదు చాకిరీ చెయ్యడానికే వచ్చామా ?"

"ఎవరికి చేస్తున్నారు ? మీ కుమార్తెకి, భర్తకి, అంతేగా"

"ఔను అందరి అవుసరాలు, తీరుస్తే యింత ముద్ద పడేస్తున్నారు యీ మాత్రం ఘనకార్యానికే, కదూ యిన్ని మాటలు!"

యింక యీవిడతో వాదించి ఫలితం లేదని నాకు తట్టింది

"అయినా మీ దగ్గర స్వతంత్రం తీసుకో బట్టి అన్నాడు యింకొకర్ని అనగలడా ?"

"అంటే ఎవరు పడతారు ?"

నేను యింట్లోకి వెళ్ళిపోయాను మామయ్య దగ్గరకి

"పోనీ! ఆడదని ఊరుకోరాదా ?" అన్నాను

"ఎలాగయినా దానికి బుర్ర తిరుగుతోందిరా! ఏదో వాళ్లింటికి వెళ్లిపోతుందట పోనీ నాల్గు నెలలు! తిక్క తిరుగుతుంది"

యిద్దరూ పూర్తిగా వేడెక్కిపోయారు యింక లాభం లేదనుకున్నాను

యింతలో భోజనాల సమయం అయింది అంతా లేచాం అత్తయ్యమీద కోపంకొద్దీ మామయ్య కేవలం మజ్జిగఅన్నం తినేసి లేచిపోయాడు అత్తయ్య అసలు భోజనం మానేసింది మధ్యని యీ విషయం నాకు బాధ కల్గించింది మధ్యాహ్నం మామయ్య స్వహస్తాలతోనే, కాఫీ కాచుకొని త్రాగాడు నాకు నవ్వొచ్చింది

"నువ్వు దీన్ని వాళ్ల ఊరు తీసుకువెళ్లు" అన్నాడు

"చూస్తాను"అన్నాను పోనీ బెంగుళూరు చూడవచ్చుగదా అని

అందరమూ రాత్రి భోజనం చేసేశాము అత్తయ్య తిన్నదన్న పేరే కాని, ఏదో కక్కుర్తి పడ్డది

ఆ రాత్రి మామూలుగా నా స్థలంలో పడుకున్నాను మంచినీళ్లు తాగుదామని లేచాను రాత్రి బహుశః, పన్నెండయి ఉంటుంది గదిలో మాటలు వినవస్తున్నాయి

"ఏదో కోపం కొద్దీ అనేశాను కాని నీమీద నాకు కష్టా ?"మొగ గొంతుక అన్నది

"నాకు మాత్రం ఆ సంగతి తెలీదా! నేనూ అంతే" ఆడగొంతుక అన్నది

'నిన్ను కాకపోతే ఎవర్ని అనగలను అంత స్వతంత్రంగా! ఎప్పుడెళ్తావు బెంగుళూరు మీవాళ్ళ యింటికి"

"మిమ్మల్ని వదిలేశా! అబ్బో"

నా గుండెలో రాయి పడింది

మెల్లగా దోమతెరలో దూరాను అయితే బెంగుళూరు ప్రయాణం అబద్ధం! యిదంతా మోసం! అందుకే ఆలుమగల కయ్యాలు "అద్దంమీద ఆవగింజ అంటారు!

*　　*　　*　　*

జరిగిన సంగతులన్నీ నెమరువేసుకుంటూ మర్నాడు రైలెక్కాను ఎలాగయినా, దేశాంతరం వెళ్ళడం, విజ్ఞానం ఆర్జించడం జరిగింది ★

రెండు చిత్రాలు

1951 లో వెలువడిన చిత్రాలు విజయా వారి "పాతాళభైరవి" వాహినీవారి 'మల్లీశ్వరి' కొన్ని విషయాలలో పోల్చదగినవి. వీటిని తయారు చేసిన కె. వి. రెడ్డి, బి. యన్. రెడ్డిగా రిద్దరూ వాహినీకు చెందిన నిర్మాతలు. ఒకరు జానపద చిత్రాలు తీయటంలోనూ మరొకరు సాంఘిక చిత్రాలు తీయటంలోనూ ఘనత కెక్కినవారు.


పాతాళభైరవి కీ "మల్లీశ్వరి కీ కొన్ని పోలికలూ కొన్ని భేదాలూ ఉన్నాయి. ముందు పోలికలు గమనింతాం. రెండూ జానపదచిత్రాల తరగతికి చెందినవే. రెంటిలోనూ కథానాయకుడు అంతఃపురంలోని స్త్రీని ప్రేమించి ఆమెకోసం అంతఃపుర ప్రవేశం చేసాడు. పట్టుబడుతాడు. చివరకు తన ప్రేమ సఫలం చేసుకుంటాడు (ఈ పాత్రలు రెండూ ఎన్. టి. రామారావే ధరించటం ఒక పోలిక అనుకో నవసరం లేదు) ఈ పోలిక కాక ప్రమాదవశాత్తూ ఏర్పడిన పోలికలెంటివి— నాయికా నాయకులు డ్యూయెట్లు పాడటమూ, నాయికకు ఎవరో ఒకరు జోశ్యం చెప్పటమూ నాయకుడు తన ప్రియురాలి కోసం వెర్రివాడై తిరగటమూ—లేక పోలేదు.

అయితే ఈ చిత్రాలలోని ఈ పోలికలను మించిన వ్యత్యాసాలున్నాయి. అందులో కొన్ని కథకు సంబంధించినవి మరికొన్ని చిత్రనిర్మాణంలో ఏర్పడినవి. 'పాతాళభైరవి' నాయకుడు తోటరాముడు అచ్చగా ప్రేమికుడే కాదు సాహసి కూడానూ. "మల్లీశ్వరి" నాయకుడు నాగరాజు కేవలం ప్రేమికుడు. తోటరాముడిలాగా అతను మాయశక్తులనూ మాంత్రికులనూ ఎదుర్కో నవసరం లేదు. ఈ వ్యత్యాసం కథలోనే ఉన్నది. దాని కెవరూ ఏమీ చెయ్యలేరు. కాని "మల్లీశ్వరి"లో నాగరాజు 'పాతాళభైరవి' తోటరాముడి కన్న ఎక్కువ సాహసం చూపించే అవకాశం లేకపోలేదు. "కళ్లు గానగలనో లేనో" అని తోటరాముడు విలపించటానికి కారణం ఉంది. మాంత్రికుడు తన ప్రియురాలిని ఎక్కడ పెట్టినది తోటరాము డెరగడు. కాని నాగరాజుకు తన ప్రియురాలి జాడ తెలుసు. అతను రాళ్ళు మన్ను కూడుని "ఔనా నిజమేనా! మమతలన్నీ కలలేనా!" అని విలపించవలసిన అవసరం లేదు. అతను శిల్పి గనక తన విద్య ఆధారంగా అంతఃపురం ప్రవేశించటానికి యత్నం చెయ్యవచ్చు. ఆ ప్రయత్నం సాగకపోతే ప్రాకారం దూకనూ వచ్చు. అందుచేత నాగరాజు సాహసి కాకపోవటమన్నది కథకు సంబంధించిన విషయం



అంజలి పిక్చర్స్‌వారి "పరదేశి"లో అంజలీదేవి ఏదో భయపెడుతోంది


వచ్చుచున్నది!
R పద్మనాభన్ వారి
రాజేశ్వరి
తెలుగు
డిస్ట్రిబ్యూటర్లు: ఆంధ్ర, సీడెడ్ జిల్లాలకు: నవయుగ ఫిలింస్ విజయవాడ.
నైజాం స్టేటుకు: ప్రిమియర్ పిక్చర్సు సికింద్రాబాద్.



పీపుల్స్ ఆర్ట్ ప్రొడక్షన్సువారి "పల్లెటూరు" ప్రారంభోత్సవం న్యూటోన్ స్టూడియోలో జరిగింది

కాక రచనకు సంబంధించిన విషయం అయినప్పటికీ తోటరాముడి సాహసానికి దైవికంగా సాయం లభించటం కన్నా నాగరాజు జీవితమే ఎక్కువ స్వాభావికంగా ఉంది.

మరొకవిషయమేమంటే తోటరాముడి ప్రవర్తన అంతో ఇంతో గర్హ్యంగానే ఉంటూవచ్చింది. తానే శాసకుడైతే రాజుగారి బావమరిదిని కోపతరుడు రాజకుమార్తె తనను ప్రేమిస్తున్నది రూఢి చేసుకోటం కోసం రాజసౌధం ప్రవేశిస్తాడు. మాంత్రికుడి చేతిలోని మంత్రపుతిట్ట దొంగిలించి పారిపోతాడు. అతను రాజకుమార్తెను పెళ్ళాడే అర్హత సంపాదించటానికి సాహసం వెంటపెట్టుకుని బయలేరటంలోనూ నాగరాజు మల్లి కుటుంబంతో బతూగటానికై ధనార్జన చేయటానికి విద్య వెంటపెట్టుకుని బయలేరటంలోనూ కొండంత వ్యత్యాసం ఉంది. ఏ ఉపాయం చేతనైనా సరే తన ప్రేమ సఫలం చేసుకోజూచేవాడు తోటరాముడు. ఉదాత్తంగా ప్రేమించి ప్రేమమీదనే దృష్టి నిలిపి దాని మూలంగా బాధపడటం కూడా జరిగేదైతే సరే నని నమ్మేవాడు నాగరాజు.

తోటరాముడు అంతఃపుర ప్రవేశం చెయ్యటంలోనూ నాగరాజు అంతఃపుర ప్రవేశం చెయ్యటంలోనూ కూడా చాలా తేడా ఉన్నది. కేవలం తన ప్రియురాలిని చూడటానికి తోటరాముడు అంతఃపురం ప్రవేశించటం తప్పక ఉండగా, ఆమెను తోడా అతను తోటలో మాట్లాడుతూనే ఉన్నాడు. ఆమెను మాటమాట్లాడటం తప్ప అతను అంతఃపురంలో చేసింది లేదు. తన సాహసం ప్రేక్షకులకు చూపించటానికే తోటరాముడు అంతఃపురంలో జొరపడ్డాడనుకోవాలి. రాజభటులు రాజు బావమరిదీ వెంటపడ్డప్పుడు అతని చర్యకూడా ఈ విషయాన్ని రుజువుచేస్తుంది. తోటరాముడి పరాక్రమాన్ని అతని అంతఃపుర ప్రవేశాన్ని కూడా సమర్థించటానికి కావ్యం ఒకటే. పెళ్ళాడు రాజకుమార్తె అంతఃపురంలోనే ఉండాలని కథకులు చెప్పినది అంత యుక్తియుక్తంగా లేదు. నాగరాజు విషయంలో ఇటువంటి యుక్తి ఏమీ లేదు. అతను ఆ పరిస్థితిలో అంతఃపుర ప్రవేశించి తన ప్రియురాలి రహస్యం బయటపడి దేమో ఆమెకు ఆపద మూడిందేమో తెలుసుకోవటం తప్పనిసరి. రాజభటులు వెంటపడినప్పుడు నాగరాజు వారిని కవ్వించడు. తాను తప్పించుకోవటానికి మాత్రమే చూస్తాడు. ఇందులో కూడా నాగరాజు ప్రవర్తనే స్వాభావికంగా ఉంది.

కథానాయికలను తీసుకుంటే "ఇందూ"కూ "మల్లి"కీ పోలికే లేదు. ఇందూ ఇంచుమించు జడపదార్థం. దీనికి కారణం లేకపోలేదు. మల్లి నాగరాజుతో ఆటలూ పాటలూ జీవితమూ పంచుకుంటుంది. ఇందు తోటరాముడి జీవితం పంచుకోదు. పంచుకోలేదు కూడా. ఇందు పక్షంనుంచి ఆమె ప్రేమకు ఆధారం తోటరాముడి చక్కదనం సాహసం మాత్రమే — జీవిత సామ్యం కాదు.




— పి. బానుమతి



—కృష్ణవేణి



భరణీవారి—భానుమతి, నాగేశ్వరరావుల "ప్రేమ"



విజయావారి "పెళ్లి చేసిచూడు"లో రతీమన్మథులు —కుందు, కుమారి గిరిజ

ఇద్దరు నాయికలూ తమ ప్రియులకు ఎడమై "బంగారు పంజరాల్లో" బంధింపబడతారు రాయలవారి అంతఃపురం ఎంత నేత్రపర్వంగా ఉంటుందో, మాయా [illegible] కూడా అంత నేత్రపర్వంగానూ ఉంటుంది అయితే మల్లి "భావం"లో బందీ అయితే, ఇందూ వాస్తవంగా బందీ అందుచేత వాతావరణానికీ, నాయికల యొక్క బాధలకూ గల వ్యత్యాసం మనకు "మల్లీశ్వరి"లో స్ఫురించినట్టుగా "పాతాళభైరవి"లో స్ఫురించదు కాకపోతే నేపాళమాంత్రికుడు ఇందూను కామిస్తాడు రాయలవారు మల్లిని కామించరు ఆ కారణంచేత ఇందూ పాత్రకన్న మల్లి పాత్ర కొంతవరకు నీరసంగా ఉండవలసింది అట్లా లేకపోవటం విశేషం

"భావించటంలో" బి. యన్. రెడ్డి ఊహాలు కె. వి. రెడ్డి ఊహాలకన్న చాలా ఉన్నతంగా పోతాయి కాని "నిర్మించటం"లో కె. వి. రెడ్డిది స్పష్టంగా పైచెయ్యి "పాతాళభైరవి" చూసినట్టయితే అది ఒక నిర్దుష్ట ప్రణాళికతో నిర్మించబడినట్టు స్పష్టమవుతుంది పూర్వాపరాలు సమన్వయించి, కథలో లోపాలను జాగ్రత్తగా అతికి, ఏ సన్నివేశానికి ఏపాటి ప్రాముఖ్యం ఇవ్వాలో ముందుగానే తూచి ప్రతి సన్నివేశంలోనూ ప్రేక్షకుడి సంతృప్తికి కావలసినది సమకూర్చినమీదట చిత్రనిర్మాణం జరిగినట్టుగా ఉంటుంది కథనూ పాత్రలనూ రచించినమీదట కె. వి. కేవలం ప్రేక్షకులను మనసులో ఉంచుకుని స్క్రిప్టూ, షూటింగూ సాగించినట్టు తోస్తుంది బి. యన్. షూటింగు చేసేటప్పుడుకూడా తన భావానుసరించే ఆలోచిస్తున్నట్టుంటుంది అందుకే 'మల్లీశ్వరి'లో అంత నిర్దుష్టమైన నిర్మాణం లేదు కొన్నిచోట్ల డైరెక్టరు తడుముకోవటం కనిపిస్తుంది, కొన్ని సన్నివేశాలమీద డైరెక్టరు తగినంత శ్రద్ధ చూపనట్టు అనిపిస్తుంది, కథలో కొన్ని అంశాలు జారవిడిచినట్టు తోస్తుంది, పూర్వాపరాల సమన్వయం అక్కడక్కడా సంతృప్తిగా లేనట్టు తోస్తుంది కొన్ని సన్నివేశాలకు ఇవ్వదగిన దానికంటె తక్కువ ప్రాముఖ్యమో, ఎక్కువ ప్రాముఖ్యమో ఇచ్చారన్న భావం కలుగుతుంది

చిత్రనిర్మాణం వంటవంటిది పదార్థాలు బాగున్నకూడా వంటనేర్పు ఎక్కువ అవసరం ఈ విషయం బి. యన్. రెడ్డికి తెలియదనటానికి లేదుగాని ఆచరణలో కె. వి. రెడ్డి ఈ సూత్రాన్ని ఎక్కువ బాగా అమలుచేస్తున్నట్టున్నది ఆయన చిత్రాలు నేరుగా ప్రజలవద్దకు పోతాయి ప్రేక్షకులకు భాష్యకారుల సహాయం అవసరం లేదు మొదటిసారే వారికి కథా పాత్రలూ కూడా పూర్తిగా అవగాహన అయిపోతాయి విమర్శనాజ్ఞానంగల ప్రేక్షకులు మళ్ళీమళ్ళీ చిత్రాన్ని చూడకపోయినా "వినోదం" కావలసిన అసంఖ్యాకులు "పాతాళభైరవి"ని ఎన్నిసార్లయినా చూడగలరు చూశారుకూడానూ



యువా పిక్చర్స్‌వారి "టింగ్‌రంగా" లో శ్రీరామమూర్తి



"ఎంత హాయి ఈ రేయినిండెను"—వాహినీవారి 'మల్లీశ్వరి'లో జంట-రామారావు, భానుమతి

బి. యన్. రెడ్డి కె. వి. రెడ్డికూడా బలమైన వ్యక్తిత్వంగల నిర్మాతలే. ఆకారణంచేత ఇద్దరూ కలిసి ఒకచిత్రం తీయటమనేది పొసగదు. కాని అది ఒక కూడిక కాకుండా గొప్పభావాలతో కూడిన ప్రకారం ఒకచిత్రం తయారుకావచ్చు లేదా ఈపనిని మరెవరైనాసాధించవలసి ఉంటుంది ★

★ సినిమావార్తలు ★

అంతర్జాతీయ సినిమా ఉత్సవాలలో ప్రదర్శించబడే చిత్రాలకు బహుమతులుండవని నిర్ణయించబడింది

* * *

భరణీవారి "శుభలేఖ" చిత్రానికి భానుమతి స్వయంగా కథ రాసి, దర్శకత్వం నిర్వహించనున్నది. ఈ చిత్రం భరణీవారి స్వంత స్టూడియోలో తయారుకానున్నది

* * *

రోహిణీవారి క్రొత్తచిత్రం రోహిణీ స్టూడియోస్‌లోనే తయారవుతోంది. ఈ స్టూడియో ఇటీవలనే తెరవబడింది

* * *

పీపుల్స్ ఆర్ట్ ప్రొడక్షన్స్‌వారి "పల్లెటూరు"

డిసెంబరు 24 ఉదయం 9 న్నరకు న్యూటోన్ స్టూడియోలో పీపుల్స్ ఆర్ట్ ప్రొడక్షన్స్‌వారి "పల్లెటూరు" ప్రారంభోత్సవం వైభవంగా జరిగింది. డైరెక్టర్ ప్రసాద్ కెమెరా "స్విచాన్" చేశారు. ఈ చిత్రాన్ని అభ్యుదయపంథాలో నిర్మించాలని నిర్మాతలు పూనుకున్నారు. దీనికి తాతినేని ప్రకాశరావు దర్శకత్వం వహిస్తున్నారు. ఈయన చాలాకాలం ప్రసాద్ దగ్గర అసిస్టెంటుగా ఉండి ఇప్పుడు స్వయంగా దర్శకత్వం చేపట్టారు

"పల్లెటూరు" కథ రచించినవారు సుంకర సత్యనారాయణ, వాసిరెడ్డి భాస్కరరావులు. అభ్యుదయసాహిత్యోద్యమంలో నాటకరంగాన వీరిపేర్లు ప్రసిద్ధికెక్కినవే

ఈ చిత్రంలో జగదీశ్వరి, కమలాదేవి, శేషమాంబ, ఎన్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, కోడూరు అచ్చయ్య ప్రభృతులు నటిస్తున్నారు ★

విజ్ఞాన, వినోద, విత్తములను నిస్సందేహంగా యివ్వగల పజిలుసంస్థ !

శ్రీ సత్యదేవ్ క్రాస్‌వర్డు పజిలు నెం. 21

పోటిచేసి గెలవండి ! మార్పులేని గ్యారంటీ బహుమతులు ॥ నాలుగు తప్పులవరకు !

రూ 1,350


రూ 600 రైటు—రూ 300 ఒక తప్పు—రూ 170 రెండుతప్పుల—రూ 130 మూడు తప్పుల—రూ 100 నాలుగు తప్పుల ఆన్సర్లకు—రూ 50 మెరిట్ బహుమతులు.

కీ సొల్యూషన్ హైద్రాబాదు మర్కెంటైల్ బ్యాంకిలో డిపోజిట్ చేసితిమి

ముగింపుతేదీ 23-1-52 ★ ఫలితములు 30-1-52

★ రూపాయికి 2 కూపన్లు, రూ 2-0-0 లకు 5 కూపన్లు చొ॥న పంపాలి.

నిఘంటువు శబ్దార్థచంద్రిక



ఆధారములు

అడ్డము—1 కొందరి యిష్టదైవము, 3 తల్లి, 4 తనకుగల దీనిని పోగొట్టుకొనుటకు ప్రతివ్యక్తి ప్రయత్నించుట చాలా అవసరము, 6 ఏనుగు, 8 అల్పబుద్ధిగలవారికి '—' యిస్తే ప్రజలకు సుఖం కలుగదు, 12 నమస్కారము, 13 ఏడున్నర గడియల కాలము, 14 ఎముక, 17 చిన్నవాడు, 20 చంద్రుడు, 21 సరస్వతి, 22 కొందరు "—"ను చూచుటకు చాలాఉత్సాహపడుదురు, 23 ఒక నక్షత్రము పేరు

నిలువు:- 1 కాశ్మీరు ముఖ్య పట్టణము, 2 వచనము, 3 ఆశ్చర్యము, 5 తిరిగిపొందుటకు సాధ్యముకానిది, 7 మన జీవితము దీనిపై ప్రదర్శించబడే బొమ్మలాటవంటి దందురు, 9 గంజాయిత్రాగి తమ కిది చక్కగా తెలిసినట్లు చెప్పే దొంగభక్తులను మనము చూస్తునే వుంటాము, 10 కొందరుచేసే దీనిక మనము పొంగిపోకూడదు, 11 చిన్నతనము, 13 ఒక సంవత్సరము పేరు, 15 ఇది లేనిమనిషి వుండడు, 16 ఆజ్ఞ, 18 హనుమంతుడు, 19 భూమి

నిబంధనలు —ఒక పేరుతో 3 కూపనులకు తక్కువపంపరాదు ఎన్ని కూపనులైనను తెల్లకాగితములపై వ్రాసి పంపవచ్చును లేదా 6 కానీ బిళ్ళలు పంపిన 10 అచ్చు కూపనులు పంపుదును కూపనుల రుసుము మని ఆర్డరు ద్వారా పంపవలెను M O రశీదు కూపనులతో కలిపి పంపాలి ఫలితములకు 0-2-0 తప్పక పంపాలి కీ సొల్యూషన్ 30-1-52 ఆంధ్రవారపత్రికలో ప్రకటించబడును పోటీదారులు రైటు మొదలు నాలుగు తప్పులవరకు గల బహుమతులలో ప్రతిదానిలో ఒకటి చొ॥న బహుమతులు పొందవచ్చును కూపన్లు, మనిఆర్డరు క్రింది అడ్రసునకు పంపాలి

SRI SATYA DEV & Co, Kachiguda, HYDERABAD I (Dn)

శ్రీ సత్యదేవ్ పజిల్ నెం 20 కీ సొల్యూషన్ :—అడ్డము-1 శ్రీ సత్యనారాయణుడు, 5 సంజ్ఞ, 7 కాముడు, 8 భారతి, 9 ఖనకము, 12 మిత్రుడు, 14 పురస్కారము, 15 ఉమ, 17 కుందము, 18 స్వయము, 19 దుర్భాగ్యుడు, 20 సముడు నిలువు —1 శ్రీకూర్మము, 2 నాతి, 3 యశము, 4 ఆజ్ఞ, 5 సంసారము, 6 రచన, 7 కాకము, 10 కర్పూరము, 11 శత్రువు, 13 కుసుము, 14 పువ్వు, 15 ఉదకము, 16 మయము

కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో

(15-వ పేజీ తరువాయి)

హైదీ నిట్టూర్చింది 'సరే! మీ ఆజ్ఞ శిరసావహిస్తాను' అని వెనక్కు తిరిగింది

'హైదీ!' అని పిలిచింది వాలంటిన్ మాంట్ క్రిస్టో వంక తిరిగి ఇలా అంది 'చూడండి ఆమె ఎంత పాలిపోయిందో!'

హైదీ వెనక్కు తిరిగింది 'ఇది ఆయన కెందుకు అర్థమౌతుంది వాలంటిన్? ఆయన నాకు యజమాని నే నాయనకు బానిసను నన్ను నిర్లక్ష్యం చేసే హక్కు ఆయన కుంది'

మాంట్ క్రిస్టో శరీరం జలదరించింది హైదీవంక చూశాడు ఇద్దరి చూపులూ కలిశాయి ఆమె కన్నులలోని కాంతికి దిగ్భ్రమ చెందాడు 'ఇదేమిటి?' అని గొణిగాడు 'నే ననుమానించినది నిజమేనా? హైదీ! నాతో ఉంటే నీకు సుఖం కొరవడదా?'

'నే నింకా తరుణవయసులో ఉన్నాను మీరు చేకూర్చిన ఈ మధురమయ జీవితాన్ని విడిచి చనిపోవడం కష్టమే'

'అంటే, నేను నిన్ను విడిచి వెళ్ళిపోతే నువ్వు '

'చచ్చిపోతాను అవును నాకింక గత్యంతరం లేదు'

'నీకు నా సహధర్మచారిణి కావాలని కోరికుందా?'

'వాలంటిన్! విను ఆమాట! మారెల్ ని నువ్వు పెళ్ళిచేసుకోలేవా? జవాబు ఆయనకి చెప్పు'

మాంట్ క్రిస్టో హృదయం ద్రవించింది చేతులు చాపాడు హైదీ అతడిచేతుల్లో వాలిపోయింది 'అవును నాకు మీరు తప్ప ఎవరూ లేరు మీరే నా జీవితసర్వస్వం' అంది హైదీ

'నీ యిష్టమే చెల్లనీ శత్రువులతో పోరాటంలో భగవంతుడు నాకు అమేయశక్తి సంపదనిచ్చాడు ఇది నా విజయఫలం నే చేసిన క్రియలకు నన్ను నేను శిక్షించుకోవా లనుకున్నాను కాని భగవంతుడు నన్ను క్షమించి నిన్ను ప్రసాదించాడు ఏమో? నీ ప్రేమవల్ల గతాన్ని మరిచిపోగల నేమో?'

'ఏమిటది?'

'ఇరవైయేళ్ల అనుభవం కంటె నీ నోట ఒకమాట నా కన్నులు తెరిచింది హైదీ! ఈ ప్రపంచంలో ఈనాడు నాకు నువ్వు తప్ప మరెవ్వరూ లేరు నీవల్ల తిరిగి ఈ జీవితంలో కొత్త బంధాలు తెచ్చుకుంటాను నీ ద్వారా సుఖపడతాను నీ ద్వారా కష్టాలు రుచిచూస్తాను'

'విన్నావా వాలంటిన్? నావల్ల కష్టాలా? తనకోసం ప్రాణా లర్పించడానికైనా వెనుదియ్యని నావల్ల కష్టాలట!'

మాంట్ క్రిస్టో కన్నులుమూసుకున్నాడు 'ఎప్పుడు సత్యం బోధపడింది ప్రతిఫలమో, ప్రతీకారమో భగవంతుడేది విధించినా సంతోషపూర్వకంగా అనుభవించగలను' అంటూ హైదీ చెయ్యి అందుకున్నాడు ఇద్దరూ కలిసి కాంతి ప్రసరిస్తున్న ప్రక్కగది గుండా వెళ్ళిపోయారు

గంటసేపు వాలంటిన్ మారెల్ ని పరికిస్తూ కూర్చుంది గంట అనంతరం మారెల్ కదిలాడు తరవాత మెల్లిగా కన్నులు తెరిచాడు దృష్టి సారించి తదేకంగా చూశాడు 'అయ్యో! మాంట్ క్రిస్టో నన్ను మోసంచేశారు నేను చనిపోలేదు' అన్నాడు మేజాపైన కత్తి కనపడింది లేచి అందుకోబోయాడు 'ఆగు' అంది వాలంటిన్ 'మేలుకో మాక్సిమిలియన్' అంది చిరునవ్వుతో మారెల్ కన్నులు తళతళలాడాయి మేజాముందు మోకరిల్లి, మాంట్ క్రిస్టో పేరు తలుచుకుంటూ మ్రొక్కాడు

మరునాడుదయం వాలంటిన్ మారెల్ కలిసి సముద్రతీరానికి నడిచారు వాలంటిన్ తన వృత్తాంతం నివేదించింది తనగదికి రాత్రి వేళ మాంట్ క్రిస్టో వచ్చి సవతితల్లి దుష్టచర్యల్ని ఎలా తెలియపరిచాడో, వాలంటిన్ కి ఔషధమిచ్చి విషప్రయోగంవల్ల ఆమె చనిపోయినట్లు అందరికీ తెలిసేవిధంగా ఎలా ఏర్పాటుచేశాడో, చివరికి గోరీనుంచి రాత్రి వేళ తీసి తన సొంరక్షించాడో, వివరించింది చివరికి హైదీతో ఫ్రాన్సునించి మాంట్ క్రిస్టో ద్వీపానికి తనను చేర్చాడని చెప్పింది

ఇద్దరూ తీరం చేరేసరికి ఒకడు వచ్చి మారెల్ చేతికి లేఖ ఒక టిచ్చాడు

'కౌంట్ ఇది మీ కిమ్మన్నారు'

మారెల్ లేఖ విప్పి చదివాడు

'మాక్సిమిలియన్, మీకోసం నయర్ టైర్ లెగ్ హారన్ లో నిరీక్షిస్తున్నారు ఈ గుహాలలో ఉన్న సంపదనంతనీ, పారిస్ లో ఇంటితోసహా మీ యిద్దరికీ అరణమిస్తున్నాను వాలంటన్ కి తండ్రి వల్ల సంక్రమించే ఆస్తినంతటినీ పేదలకు దానంచెయ్యమని ఆమెకు సలహా ఇస్తున్నాను విధితో సమానంగా మానవులపై అధికారమున్నదని గర్వించి, చివరికి అహంకారం అణిగిపోయిన నాకోసం భగవంతుని ప్రార్థించండి భగవంతుడు కరుణామయుడు, నా హృదయతాపాన్ని ఉపశమింప చేయవలసిందని భగవంతుని ప్రార్థిస్తున్నాను లోకంలో సుఖమూ కష్టమూ అనేవి లేవు మనం పోల్చి చెప్పుకోడంవల్ల అవి అలా కనపడతాయి పరమ దుఃఖాన్ని అనుభవించినవారే పరమసుఖా న్ననుభవించగలరు మృత్యువంటే ఎట్టువంటిదో రుచిచూసిన మనకి జీవితంలోని మాధుర్యం తెలుస్తుంది మానవవిజ్ఞానం రెండుమాటలలో ఇమిడి ఉంది 'ఆశ నెన్నడూ విడువకూడదు, ఆశ ఫలించే రోజుకోసం నిరీక్షించగలగాలి'

లేఖ ముగించి మారెల్ అడిగాడు 'మాంట్ క్రిస్టో ఎక్కడ?'

'అదుగో! దూరాన వెడుతున్న ఆ బోటులో నిలబడి మీకు సంజ్ఞచేస్తున్నారు'

మారెల్ అటు తిరిగి చూశాడు దూరాన చుక్కలవలె ఒక పురుషుడు, ఒక యువతి గోచరించారు మారెల్ ప్రతిసంజ్ఞ చేశాడు

'తిరిగి చూడగలమా?' అని గొణిగాడు మారెల్

'ఆయన ఆఖరుమాటలే మన కాధారం' అంది వాలంటిన్ 'ఆశ విడవనవసరం లేదు ఆరోజు తప్పక వస్తుంది'

★

సమాప్తం



"అనుమానం పెనుభూతం" ★ జె జానకి

ఎచ్చటికో, బాటసారి పయనం?
చరచర సాగిస్తున్నాడు గమనం.
సమయంకాని సమయం,
అంతా అంధకారమయం

నదురు లేక బెదురు లేక,
ఇటుచూడక అటుచూడక,
సాగిస్తున్నాడు పయనం,
ఎచ్చటికో ఆగమనం?

* * *

అకని కేదో కనుపించింది,
రోడ్డుప్రక్క నిలుచుంది,
చేతులు చాచుకు చూచింది
అమ్మో భూతం అయ్యో దయ్యం!

బాటసారికి వేసింది భయం
అకస్మాత్తుగా ఆగింది పయనం
ముందుకుపోతే పైబడు తుందేమొ?
వెనుకకుపోతే వెంబడిస్తుందేమొ?


అని కలిగిం దతనికి సందేహం
స్ఫురణకు వచ్చింది ఆంజనేయ దండకం
"శ్రీ ఆంజనేయం" అని మొదలుపెట్టాడు పఠనం

"దిక్కులేనివారికి దేవుడేదిక్కు
నీకిదే మొక్కు తప్పించు ఈముప్పు"
అని సాగించాడు ముందుకు గమనం.

* * *

అరరె దెయ్యంకాదు
అది భూతంకాదు
ఆవూరికి—అటుదారి
ఈవూరికి—ఇటుదారి
అని చూపించే బల్ల అది

అంతా వట్టి అనుమానం;
అనుమానమె పెనుభూతం,
అన్న పెద్దలమాట నిజం సుమీ
అనుకున్నాడా ఆసామీ.



(బొమ్మలు వాల్ట్ డిస్నీ ప్రొడక్షన్సు, ఆర్ కె ఓ రేడియోవారి సౌజన్యంతో)

జరిగినకథ :

మాకు బ్రిస్టల్ నగరసమీపంలో ఒక హోటల్ ఉంది ఒకరోజున మా హోటలుకు 'బిల్' అనే సముద్రపుదొంగ తనతోటి దొంగలనుండి తప్పించుకుని పారిపోయివచ్చాడు అతడు మా హోటల్లో ఉన్నాడని మిగతా దొంగలకు తెలిసి, అతన్ని చంపేస్తామని బెదిరించారు అతడు ఆ బెదిరింపుకే భయపడి చనిపోయాడు అతని పెట్టెలోనే మాకు కాంచనద్వీప పటం దొరికింది ఆపటాన్ని మా డాక్టరుగారికి, జమీందారుగారికి చూపాను వెంటనే అక్కడి ధన నిక్షేపాలు సంపాదించే ఆశతో అక్కడికి ప్రయాణమయ్యాము జమీందారుగారొక ఓడను సిద్ధం చేశారు స్మాలెట్ అనే అతన్ని కెప్టెనుగాను, లాంగ్ జాన్ సిల్వర్ అనే వాణ్ణి వంటవాడుగాను కుదిర్చారు సిల్వర్ అసలు సముద్రపు దొంగల్లో వాడే అయినందున, మిగతా కళాసులందరితో కలిసి మమ్మల్ని చంపడానికి పెద్దకుట్ర పన్నాడు ఆకుట్ర నెదుర్కోటానికి మేము ఎదురు సన్నాహాలు చేసుకున్నాం ఇంతలో కాంచనద్వీపం చేరాము ద్వీపంలో నేను ఒంటరిగా తిరుగుతుండగా బెన్ గన్ అనే అడవిమనిషి కనిపించాడు తన్ను తిరిగి ఇంగ్లండుకు ఓడలో తీసుకుపోయేట్లయితే గుప్త ధనమంతా మాకిచ్చేస్తానన్నాడు నేను నామిత్రులతో ఈ విషయం మాట్లాడతానని వాగ్దానం చేశాను ఈలోగా నా మిత్రులు అవసరమైన సామగ్రి అంతటితోను ఓడను వదిలి ద్వీపంలోవున్న మట్టికోటను ఆక్రమించుకున్నారు నేను అనేక సాహసకృత్యాల అనంతరం ఓడను తిరుగుబాటుదారులనుండి తప్పించి ఒక సురక్షిత స్థలంలో దాచాను చివరకు శత్రువుల చేతిలో చిక్కాను

32

శూన్యంగా వున్న గొయ్యి చూడగానే కళాసీలందరూ పిడుగు పడినట్లు నిశ్చేష్టులయ్యారు. ఒక్క సిల్వర్ మాత్రమే ఈ పిడుగు పాటునుండి వెంటనే తెప్పరిల్ల గలిగాడు తన కర్తవ్య మేమిటో ఒక్కక్షణంలో నిర్ణయించు కున్నాడు

నన్ను వెనక్కి పిలిచి "జిమ్! దూరంగానుంచో. ఇదిగో యీ పిస్టల్ తీసుకో అవసరం రావచ్చు," అన్నాడు అంటూనే కళాసీలకు, గోతికి దూర దూరంగా జరిగాడు. అతని చూపుల్లో ఇప్పుడు నాపైద్వేషం, క్రోధం మచ్చుకైనా లేవు ప్రపంచంలో నాకంటే ఆప్తుడు లేడన్నంత ప్రేమగా చూస్తున్నాడు. క్షణక్షణానికి మారిపోయే అతని చిత్త ప్రవృత్తి చూసి నాకు పరమాసహ్యం కలిగింది "మళ్ళీ పార్టీ మార్చేశావన్నమాట," అన్నాను

నామాటకు సిల్వర్ సమాధానమిచ్చే వ్యవధి లేదు కళాసీలు నిర్ఘాంత స్థితినుండి తేరుకొని ఒకరొక్కరే గోతిలోకి దూకి మట్టి కెలుకుతూ వెదక సాగారు మోర్గన్‌కి ఒకటే బంగారు నాణెం దొరికింది. ఆనాణెం ఎత్తి పట్టుకుని సిల్వర్‌కు చూపిస్తూ బూతులు తిట్టసాగాడు మోర్గన్ చేతులోంచి దాన్ని ఒక్కొక్కరే తీసుకుని అతి శ్రద్ధగా పరీక్షించారు. అది రెండు గినిల నాణెం జార్జి అచ్చువేశాడు

"చూశార్రా రెండు గినిల నాణెం దేశంవదిలి ఇన్నివేల మైళ్లు ఇన్ని కష్టాలుపడి మనం వచ్చిందెందుకో తెలుసా? ఇదిగో ఈ రెండు గినీల నాణెంకోసం. ఇదే కదూ సిల్వర్ నువ్వు వాగ్దానం చేసిన ఏడులక్షల పౌనుల బంగారం? అవును నువ్వెప్పుడూ ఏపనీ పాడు చెయ్యలేదు నువ్వు మహా సమర్థుడివి. నీకు చేతకానిదేమీ లేదు, మేమే చవటలం, దద్దమ్మలం కదూ?"

సిల్వర్ నిశ్చలంగా నవ్వుతూ, "తవ్వండి, తవ్వండి, ఇంకా గులక రాళ్లేమన్నా దొరుకుతాయేమో?" అన్నాడు

"గులకరాళ్లా? అరేయ్ చూశార్రా ఏమంటున్నాడో సిల్వర్? వాడికి మొదటినుంచీ తెలుసు ఈసంగతి వాళ్లతో కలిసి కుట్రచేసి ఇంత కాలమూ

అనువాదం : శ్రీ నండూరి రామమోహనరావు

మన్ని మోసగించాడు. వాడిమొహం చూడండి, ఎంత కుచ్చితం కనిపిస్తుందో?" అన్నాడు జార్జి.

"జార్జి! మళ్లీ కెప్టెన్ కావాలని చూస్తున్నావా?" అన్నాడు సిల్వర్. కాని ఈసారి కళాసీలంతా జార్జి పక్షానే వున్నారు. సిల్వర్ మోసం చేశాడని అంతా గ్రహించారు. ఒక్కొక్కరే గొయ్యి బయటికి వచ్చారు. వాళ్లు మాకు కొన్నిగజాల దూరంలో మాత్రమే వున్నారు వాళ్లు మాకేసీ మేము వాళ్లకేసీ కొన్ని క్షణాలసేపు అల్లాగే చూసుకున్నాము సిల్వర్ ఊతకర్ర నానుకుని నిటారుగా నుంచున్నాడు అతని గాంభీర్యంచూసి నాకు ఆశ్చర్యం కలిగింది సందేహం లేదు, సిల్వర్ ధైర్యం నిరుపమానం

చివరికి జార్జి ఇలాగన్నాడు· "స్నేహితులారా! సిల్వర్ ఈనిమిషం నుంచీ మనకు శత్రువు అరుగో ఇద్దరు శత్రువులూ అక్కడ నుంచున్నారు. ఆ కుర్రాడున్నాడే వాడినెత్తురు తాగుతాను ఇవ్వాళ—" అని ఇంకా ఏదో అనబోతున్నాడు ఇంతలో ఢాం! ఢాం! ఢాం! మూడు తుపాకి గుళ్లు వరసనవచ్చి కళాసీలకు తగిలాయి జార్జి వెనక్కి విరుచుకుని గోతులో పడ్డాడు మరొక ఇద్దరు నిలుచున్నచోటనే కుప్పగా కూలిపోయారు.

మిగతా ముగ్గురూ ఒక్క దూకుదూకి పిక్కబలం చూపించారు గోతులోపడిన జార్జి ఇంకా లేవబోతున్నాడు సిల్వర్ పిస్టల్ పేల్చి వాణ్ణి చంపేశాడు. "జార్జి! ఇక్కడితో నీబాధ వదిలిపోయింది నాకు," అన్నాడు.

ఇంతలో డాక్టరుగారు, అబ్రహాంగ్రే, బెన్‌గన్ చెట్ల చాటునుంచి మాదగ్గిరికి వచ్చారు.

"పరిగెత్తండి ఆ ముగ్గురూ పారిపోయారు. వాళ్లు పడవలున్న వేపుకు పోతున్నారు ఆపడవలు వాళ్లకి చిక్కకుండా చూడాలి," అన్నారు డాక్టరుగారు.

వెంటనే అందరం పరిగెత్త సాగాము. సిల్వర్ కూడా మాతోపాటు పరిగెత్తాడు తిగెలు, డొంకలు అడ్డం వచ్చినప్పుడు మాత్రం వెనక బడిపోయాడు. పీరభూమి దిగాము కొంతదూరంలో కళాసీలు ముగ్గురూ పరుగెత్తుతూ కనిపించారు వాళ్లు పడవలున్న దిక్కుకు పరిగెత్తటం లేదు. ఆభయంలో, కంగారులో



సిల్వర్ పిస్టల్ పేల్చి వాణ్ణి చంపేశాడు "జార్జి! ఇక్కడితో నీ బాకీ వదిలిపోయింది సార్" అన్నాడు

వాళ్ళు ఎటు పోతున్నారో కూడా తెలియకుండా పరుగెత్తుతున్నారు సరే ఇక భయం లేదనుకుని ఆగాము ఆయాసం తీర్చుకునేందుకు కూర్చున్నాము కొంతసేపటికి సిల్వర్ గాయ్యకాలు ఊప్పుకుంటూ వచ్చాడు

"నమస్కారాలు డాక్టరుగారూ! మీరు సరిగా సమయానికివచ్చి నన్నూ జిమ్‌ని రక్షించారు ఓహో నువ్వా, బెన్‌గన్! కులాసాగా వున్నావా "

"అవును, నేను బెన్‌గన్‌ని నేనే బెన్‌గన్‌ని నేనే," అన్నాడు మూడేళ్లపాటు కాంచన ద్వీపంలో ఏకాంత జీవితం గడిపిన కళాసీ బెన్‌గన్ "సిల్వర్! నువ్వు కులాసాగా వున్నావా?" అని కూడా అడిగాడు బెన్‌గన్ వంటి అమాయకుడు తప్ప ఇంకెవరూ సిల్వర్‌ని క్షమించ లేరు

తరవాత లేచి అందరం పడవలున్న దెసగా నడిచాము దోవలో డాక్టరుగారు మా సమస్య లన్నిటినీ పరిష్కరించారు ఆయన చెప్పిన కథ ఇది బెన్‌గన్ ఏకాకిగా ద్వీపమంతా సంచరిస్తూ అస్థిపంజరాన్ని చూశాడు దాన్నిబట్టి గుప్తధనం ఉన్న పాతర కనిపెట్టాడు తన దగ్గిరకున్న పారతో తవ్వి బంగారం చేజిక్కించుకున్నాడు అంతకు ముందే అతడు ద్వీపంలో ఈశాన్య మూలగావున్న ఒక కొండగుహను తన నివాసంగా ఏర్పరుచుకున్నాడు పాతర నుండి గుహకు బంగారాన్ని, నాణాలని చేర వేయటానికి చాలకాలం పట్టింది హిస్పానియోలా ఇంకా రెండు నెలలకు వస్తుందగా అతడు తన పని పూర్తి చేశాడు

డాక్టరుగారు బెన్‌గన్‌ని కలుసుకున్న రోజునే ఈ రహస్యం అతనినుండి లాగారు మర్నాడు రేవులో చూస్తే హిస్పానియోలా లేదు అందుచేత కాంచన

ద్వీపపటం ఇక అనవసరమని తలచి దాన్ని సిల్వర్‌కిచ్చేశారు. బెన్‌గన్ గుహాలోకి మకాం మార్చేసి పుట్టికోటనుకూడా సిల్వర్ పార్టీకి ఇచ్చేశారు. బెన్‌గన్ గుహాలో సమృద్ధిగా గొర్రె మాంసం వున్నది. బోలెడు జల సదుపాయం వుంది. అదీగాక అక్కడ వుండి ధనం రక్షించుకోవలసి కూడా వుంది అందుచేత పుట్టికోటను సిల్వర్‌కిచ్చివెయ్యడం జరిగింది

ఇక సమయానికి గుప్తధన నిక్షేపం దగ్గిరికెలా వచ్చారంటే—ఆరోజు ఉదయం సిల్వర్ తన అనుచరులతో అక్కడికి వెడుతున్నాడని ఆయనకు తెలుసుగా. అక్కడ ధనం కనబడక పోయేసరికి వాళ్లు నాకేమి హానిచేస్తారోనని భయపడి గ్రే, బెన్‌గన్‌లను వెంటపెట్టుకుని సమయానికి అక్కడికొచ్చారు గుహ రక్షణకు జమీందారుగార్ని ఉంచారు. బెన్‌గన్ పరిగెత్తడంలో అనుభవమున్న వాడుగనుక డాక్టరుగార్ని, గ్రేను వెనకవదిలి ముందుకుపోయాడు ఒక చెట్టుమీద ఎక్కి ఆకుల గుబురులో దాక్కుని సిల్వర్‌ను, అతని మిత్రులను భయపెట్టడానికి "యో-హో-హో-" పాటపాడాడు అతడలా చేయటంవల్ల తిరుగుబాటు దార్లుధననిక్షేపం చేరుకోడం కొంత ఆలస్యం అయింది ఈలోగా డాక్టరుగారు, గ్రే మమ్మల్ని సమీపించడానికి వీలైంది

ఇదంతావిని సిల్వర్ నిట్టూర్పువిడిచి అన్నాడు! "డాక్టరుగారూ! జిమ్ హాకిన్స్ నాతో ఉన్నాడు గనుక బతికిపోయాను, లేకపోతే నాగతి మీరాలోచించి ఉండే వాళ్లా? వాళ్లంతా కలిసి నన్ను ముక్కలుకింద తెగ్గోసి ఉండేవాళ్లు"

"అవును జిమ్ ఉన్నాడు గనసే లేకపోతే నిన్ను రక్షించే ప్రయాస నాకేముంది?" అన్నారు డాక్టర్ లివ్‌సే

అప్పటికి పడవలున్న స్థలాన్ని చేరుకున్నాము. డాక్టరుగారు ఒక పడవను గడ్డపలుగుతో పాడుచేశారు. రెండోపడవ ఎక్కి ఉత్తరసింధుశాఖకు బయల్దేరాము. సింధుశాఖ ఎనిమిది తొమ్మిది మైళ్లదూర ముంది. సిల్వర్ చాలా అలిసిపోయివున్నా, అతన్నికూడా తెడ్డువెయ్య వలిసిందని డాక్టరుగారు ఆజ్ఞాపించారు

ద్వీపం తూర్పుకోస్తా మీదుగా ఉత్తరానికి పడవ నడిపాము బెన్‌గన్ గుహ తీరానికి దగ్గరగానే వుంది పడవలోనించి చూస్తే గుహాద్వారం కనిపిస్తుంది ద్వారంవద్ద జమీందారుగారు తుపాకి పట్టుకుని నుంచున్నారు మేము ఆయనకేసి జేబురుమాళ్లు వూపాము సిల్వర్‌కూడా హుషారుగా "నమస్కారమండోయ్" అని కేకవేశాడు

బెన్‌గన్ గుహదాటి మూడుమైళ్లు పైకి

పోయాము ఉత్తర సింధుశాఖలో హిస్పానియోలా వున్నది కాని అది నేను వదిలిపెట్టివచ్చినచోట లేదు సముద్రం ఎత్తుగా వచ్చినందువల్ల తరంగాలకి ఓడ కదిలి ముందుకు వస్తున్నది ఓడఎక్కి మరొక లంగరు సిద్ధంచేసి సింధుశాఖ నుండి బయటికి తీసుకు వచ్చాము బెన్‌గన్ గుహకు సమీపంలో ఒక చిన్న రేవు ఉన్నది ఆరేవులో హిస్పానియోలాను నిలిపాము అందరం ఒడ్డుకు వచ్చేశాము ఓడకు కాపలాగా అబ్రహాం గ్రేను ఉంచాము

బెన్‌గన్ గుహవద్ద జమీందారుగారు మమ్మ ఎదుర్కొన్నారు నన్ను కరస్పర్శ చేశారుగాని నేను చెప్పకుండా పారిపోయి నందుకు ఒక్కమాటైనా అన లేదు సిల్వర్ అతి వినయంగా సెల్యూట్ చేశాడు జమీందారుగారి ముఖం ఎర్ర పడింది

"లాంగ్‌జాన్ సిల్వర్! నువ్వు అతి ఘోర దుర్మార్గుడివి ద్రోహివి వట్టి ద్రోహివికాదు మహా ద్రోహివి నిన్ను శిక్షించవద్దని డాక్టర్ లివ్‌సే బతి మాలాడు గనక ఊరుకుంటున్నాను కాని ఆమూలంగా చనిపోయిన వాళ్ల ఆత్మలు మాత్రం నిన్ను వదిలి పెట్టవు "అని ఆకోపంలో ఇంక మాట్లాడలేక పోయా రాయన

"మీదయాబుణం తీర్చుకోలే నండి," అని సిల్వర్ భక్తితో మళ్ళీ సెల్యూట్ చేశాడు

అందరం గుహలో ప్రవేశించాము చాలా విశాలంగా వుంది గాలి, వెల్తురూ ధారాళంగా వస్తు న్నాయి లోపలే నీటిబుగ్గ ఒకటి వున్నది పరిశుభ్ర జలం అందులోనుండివూరి చిన్న కాల్వగా బయటికి పోతున్నది నేలంతా చక్కటి ఇసుక

ఒకచోట పెద్దచలి మంట వేయబడివున్నది దానిముందు కెప్టెన్ స్మాలెట్ పడుకుని వున్నాడు ఇంకొకమూల బంగారు నాణాలు, బంగారు కడ్డీలు రాసులుగా పోసివున్నాయి ఏ బంగారం కోసం ఇంత



ధనరాసుల ఎదుట కుంచుని చూస్తుంటే ఈ ఆలోచనలన్నీ నన్ను ముసురుకున్నాయి

దూరం వచ్చామో, ఏ బంగారం కోసం! పదిహేడుగురు మనుషులు ప్రాణాలు కోల్పోయారో అదే అది ఈధనం సేకరించటానికి ఇంకెంత మంది చనిపోయారో ఎన్ని రక్త ప్రవాహాలు, కన్నీటి కాల్వలు ప్రవించాయో? ఎంత క్రౌర్యం దౌర్జన్యం జరిగిందో, ఎవరికి తెలుసు? తెలిస్తే సిల్వర్‌కూ, మోర్గన్‌కు, బెన్‌గన్‌కు తెలియాలి వీరిలో ప్రతివాడు ఆరోజుల్లో కెప్టెన్ ఫ్లింట్ చేసిన దుష్కార్యాల్లో పాల్గొన్నవాడే చివరికి ఆఫ్లింట్ మాత్రం ఏమయ్యాడు? ఒక్కపెన్నీ అనుభవించకుండా అంతధనమూ పరులకు వదిలేసి దిక్కులేనిచావు చావలేదా?

ధనరాసుల ఎదుట నుంచుని చూస్తుంటే ఈ ఆలోచనలన్నీ నన్ను ముసురుకున్నాయి. కెప్టెన్ స్మాలెట్ పిలుపుతో తెప్పరిల్లాను

"జిమ్! నిన్ను పొగడ్డాలో తిట్టాలో తెలియటం లేదు నీ మూలాన మాకు ఎన్ని ఉపకారాలు జరిగాయో చెప్పలేను నువ్వూ, నేను సముద్ర ప్రయాణాలకి పనికి రామోయ్ ఇక ముందెప్పుడూ నువ్వు నన్ను విడిచి పెట్టకుండా ఏర్పాటుచేస్తాను అక్కడెవరూ నుంచుంది? సిల్వర్ కాదూ? ఇక్కడి కెందుకొచ్చావ్?"

"మళ్ళీ డ్యూటీకి వచ్చానండి, అన్నాడు సిల్వర్ సెల్యూట్ చేస్తూ

"ఓహో," అన్నాడు కెప్టెన్ ఇంకే మనలేదు

ఆరాత్రి భోజనాలు బలే సర్దాగా గడిచాయి కులాసాగా నవ్వుతూ, పేలుతూ తిన్నాము ఉప్పులో ఊరవేసి బెన్‌గన్ తయారుచేసిన గొర్రె మాంసం మహారుచిగా వుంది హిస్పానియోలా లోంచి తెచ్చిన ద్రాక్షరసం తలోకగ్లాసు తాగి త్రేన్చడంతో భోజనాలు పూర్తిఅయినాయి సిల్వర్ ఏకారణం చేతనో వెలుగులోకి రాకుండా నీడలోనే కూర్చున్నాడు మాభలోక్తుల్లో అంత స్వేచ్ఛగా పాల్గొనక పోయినా తిండిమాత్రం తక్కువ తినలేదు

33 సుఖాంతం

మర్నాటి ఉదయం గుహనుండి ధనరాసులను హిస్పానియోలా లోనికి చేరవేయడంతో పని పోయింది. క్రితంరోజు పారిపోయిన ముగ్గురు కళాసీల జాడలేదు గనక మేము వేరేపని పెట్టుకోకుండా ఈపనిలోనే నిమగ్న మయ్యాము. బెన్‌గన్, గ్రే పడవలో ధనరాసులు తీసుకుపోయి ఓడలోకి చేర్చడం, మిగతా వాళ్లు గుహనుండి ఒడ్డుకి సంచులు మోసుకుపోవటం. నేను సంచులు మొయ్యలేనందున గుహలోవుండి నాణాలని సంచుల్లోకి ఎత్తటం పని పెట్టుకున్నాను. ముఖ్యంగా బంగారపు కడ్డీలు బాగా బరువుగా ఉన్నాయి ఒక్కొక్కసారికి రెండుకంటే ఎక్కువ మొయ్యలేక పోయారు. అయినా ఆమోసేది అచ్చమైన బంగారం కనుక అదొక అదృష్టంగానే భావించారు కాని ఎవరూ విసుక్కోలేదు

నాణాలు రక రకాలుగా ఉన్నాయి భూలోకంలోవున్న ప్రతిదేశపు నాణాలు అందులో ఉన్నాయను కుంటాను ఇంగ్లీషు, ఫ్రెంచి, స్పానిష్, పోర్చుగీసు, ఇల్లా ఒక్కొక్క దేశంవే ఏంచుతూ సంచీల్లో నింపాను గుండ్రనివి, చదరంవి, త్రిభుజాలు, షట్భుజాలు, అష్టభుజాలు, చిన్నవి, పెద్దవి, నూరేళ్ల కిందటివి, పదేళ్ల కిందటివి, అబ్బ, ఎన్నిరకాలో, ఎన్నో- చెప్పలేను

ప్రతిరోజు ఉదయంనుండి సాయంకాలం వరకూ ఇదే పనిలో నిమగ్నమయ్యే వాళ్లం. కాని ఎవ్వరికీ విసు గనిపించలేదు.

మూడవరోజు రాత్రిగావును, నేను డాక్టరుగారూ కొండపైన షికారుగా నడుస్తుండగా దూరం నుండి పాటలు వినవచ్చాయి.

"హు వాళ్లే. ఆపారిపోయిన ముగ్గురూ అక్కడక్కడో ఉన్నారు," అన్నారు డాక్టరుగారు.

లాంగ్‌జాన్ సిల్వర్ మాతో స్వేచ్ఛగా ఉంటూ, మాపనిలో పాల్గొంటున్నాడు రోజూ కెప్టెన్‌స్మాలెట్‌తో జమీందారుగారితో అతన్ని అవమానించేందుకు ఏవో పూటిపోటు మాటలంటున్నా, అతడు దులుపుకుని ఊరుకొనేవాడు ఎవ్వరేమన్నా నోరు మూసుకుని వుండేవాడు. అతన్ని స్వేచ్ఛగా తిరగనిచ్చినా కుక్క మాదిరిగా చూసేవాళ్లు. బెన్‌గన్ మాత్రం సిల్వర్ అంటే పైకి కాకపోయినా, లోపలైనా భయపడేవాడు, పూర్వపు రోజులు తలుచుకుని. నేనుకూడా సిల్వర్

నేమీ అనే వాణ్ణికాదు అతడు నా ప్రాణం రక్షించినందుకు కృతజ్ఞతతో నా మనస్సు నిండిపోయి, అతని దుర్గుణాలను ఎంచలేక పోయాను

పారిపోయిన ముగ్గురు కళాసీలను ఏమి చేయటమా అని ఆలోచించాము చివరికి వాళ్లను ద్వీపంలో విడిచి పెట్టటానికే నిశ్చయించాము ఈ నిర్ణయానికి జెన్‌గిన్ ఎంతైనా సంతోషించాడు అబ్రహాంగ్రే దాన్ని సమర్థించాడు గుహలో మందుగుండు సామగ్రి, కొన్ని తుపాకులు, కత్తులు, కొంత గొర్రెమాంసం, కొన్ని పరికరాలు, బట్టలు, ఒక తెరచాప గుడ్డ, ఒక పొడుగాటి తాడు, కొంత పొగాకు, మందులు వాళ్లకోసం ఉంచాము

ధనరాసులు ఓడలోకి చేర్చడం పూర్తయింది కొన్ని రోజులకు సరిపడే గొర్రె మాంసం, మంచి నీళ్లు, కూడా ఓడలోకి చేరవేశాము ఒక ప్రశాంత ప్రభాతాన లంగరెత్తి, తెరచాప లెత్తి ప్రయాణం సాగించాము కెప్టెన్ స్మాలెట్ ఆజ్ఞప్రకారం మట్టికోటపై అదివరకు ఎగరేసిన బ్రిటిష్ జెండానే ఓడపై కూడా ఎగరవేశాము

హిస్పానియోలా బయల్దేరింది పారిపోయిన కళాసీలు ఇంతకాలం మాచర్య లన్నిటినీ ఎక్కడో పొంచివుండి చూస్తూనే వున్నారనుకుంటాను ఎందుకంటే మాఓడ బయల్దేరే సమయానికి ఎక్కడినుండి వచ్చారో ఏమో, సముద్రతీరానికి వచ్చారు అక్కడ మోకాళ్లమీద పడి చేతులు పైకెత్తి "మమ్మల్ని కూడా తీసుకుపొండి బాబో! రక్షించండి బాబో!" అని కేకలు వేయసాగారు మా హృదయాలు ఒక క్షణంపాటు ద్రవించాయి వారిని ఆ దుస్థితికి వదిలిపోవటం చాల బాధకరంగా తోచింది కాని ఏం చేస్తాం? వాళ్లని నమ్మటానికి వీలులేదు ఓడలో కెక్కించుకుంటే ఇంకోసారి తిరుగుబాటు చెయ్యరని నమ్మక మేముంది? అందుచేత గుండెరాయి చేసుకుని డాక్టరుగారు ఇలా కేకేశారు

"మిమ్మల్ని తీసుకు పోవటానికి వీల్లేదు. ఒకవేళ తీసుకుపోయినా, మిమ్మల్ని కోర్టులో హాజరు పరచటం, ఇన్ని హత్యలు చేసినందుకు మీకు ఉరిశిక్ష పడటం తప్పదు అందుచేత మీరిక్కడే ఉండండి. అదుగో అక్కడ గుహ కనిపిస్తోందే, అందులో మీకు కావలసిన సామాను, తిండి ఉంచి పోతున్నాం"

ఈమాటలు విన్నాకకూడా వాళ్లు ఇంకా ప్రాధేయపడ సాగారు మాలో ఒక్కొక్కళ్ళనీ పేరు పేరునా పిలిచి బతిమాలారు కాని మాఓడ నిర్దయగా సముద్రంలోకే కదిలి పోసాగింది

ఇంతలో వాళ్లలో ఒకడు ముందుకు, అంటే, నీటి అంచువరకూ పరుగెత్తుకు వచ్చి తుపాకి ఎత్తి పేల్చాడు తూటా సిల్వర్ చెవిపక్కగా దూసుకుని తెరచాపలోనుండి పోయింది వాళ్ల ద్రోహబుద్ధిని గూర్చి మేము అనుమాన పడింది నిజమే అయింది ఆతరవాత కొంత దూరంవరకూ మేము నరంబీమీద బాహాటంగా నుంచోలేదు మళ్లీ చూసేసరికి వాళ్ళక్కడలేరు ద్వీపంలోకి వెళ్లపోయారు ఇంకా కొంత దూరం పోయేసరికి, ద్వీపభూమి, చెట్లు, క్రమంగా టెలిస్కోప్ కొండ శిఖరాలు అన్నీ దృక్పథం నుండి అదృశ్య మైనాయి అమ్మయ్య అనుకుని నిట్టూర్పు విడిచాను

ఓడ నడపటానికి సిబ్బంది కొరత మూలంగా ఇబ్బంది ఎక్కువైంది అందరం రెండు చేతులా పని చేస్తున్నా కష్టమైంది కెప్టెన్ స్మాలెట్ ఇంకా బలహీన స్థితిలోనే వున్నందున ఆయన పనల్లా ఆజ్ఞాపించటమే ఎలాగో ఓలాగు తంటాలుపడి స్పానిష్ అమెరికా (దక్షిణ అమెరికా) వరకూ వచ్చాము అక్కడ నుండి ఇంగ్లండు చేరటం, తగినంత సిబ్బంది లేకుంటా అసంభవం. ఒకరేవు పట్టణం వద్ద మాఓడ లంగరు దించాము బోలెడుమంది నీగ్రోలు, మెక్సికన్లు పళ్లు, కాయగూరలు, అమ్ముకునేవారు మమ్మల్ని చుట్టుముట్టారు. అంతమంది అమాయక జనులను, ముఖ్యంగా పట్టణంలో తోరణాలవలె ప్రకాశిస్తున్న దీపాలను, సందడిని, సమ్మర్దాన్ని చూడగానే మేము వదిలివచ్చిన కాంచన ద్వీపపు చీకటి, ఏకాంతం భయంకరంగా, ఏదో పీడకలగా తోచాయి

జమీందారుగారు, డాక్టరుగారు నన్ను వెంట పెట్టుకుని ఊళ్లోకి బయల్దేరారు వీధులన్నీ తిరిగాము ఆరాత్రి పూట ఒకహోటల్లో ఒక ఇంగ్లీషు ఓడ యజమాని కనిపించాడు జమీందారుగారు అతనితో

కబుర్లుపెట్టు కూర్చున్నారు. ఆతరవాత అతని ఓడలోకికూడా వెళ్లి, కడుపారా భోజనం చేశాము. ఏతెల్లవారు కట్లనో హిస్పానియోలాలోకి తిరిగి వచ్చాము.

మేము వచ్చేసరికి బెన్‌గన్ ఒక్కడే నరంబీ మీద ఉన్నాడు మమ్మల్నిచూసీ చూడగానే వెర్రి అభినయాలుచేస్తూ తనుచేసిన తప్పు క్షమించమని కాళ్లా వేళ్లాపడ్డాడు. సిల్వర్ పారిపోయాడు. పారిపోవటంలో బెన్‌గన్ కూడా తోడుపడ్డాడు. మా మంచి కోసమే వాణ్ణి పారిపో నిచ్చాననీ, వాడుగనుక ఓడలో వుంటే ఏక్షణాన ఏ దుర్బుద్ధిపుట్టి అందర్నీ నరికి వేస్తాడోనని భయపడ్డాననీ చెప్పాడు బెన్‌గన్. సిల్వర్ వట్టిచేతులతో పోలేదట. ఒక సంచీకోసి సుమారు నాలుగువందల గినీలు దొంగిలించి మరీ పోయాడట. నాలుగువందల గినీలు పోయినందుకు మేమెవ్వరం విచారించలేదు అంత చవకలో సిల్వర్‌ను వదిలించుకో గలిగినందుకు అందరం సంతోషించాము.

ఆ ఉదయం మాకు అవసరమైనంత మంది కళాసీలను బేరమాడి తీసుకువచ్చాము ప్రయాణం క్షేమంగా ముగిసింది బ్రిస్టల్‌లో మాఓడ ఆగే రోజుకి రేవులో మిస్టర్ బ్లాండ్లీ సిద్ధంచేసిన కొత్తఓడ కనిపించింది మేముపెట్టిన గడువు దాటిపోయి నందున, మాకే ప్రమాదం వాటిల్లిందోనని బ్లాండ్లీ కంగారు పడ్డాడట మమ్మల్ని వెదికేందుకని ఓడను, సిబ్బందినీ సిద్ధంచేసి రేపో, మాపో బయల్దేర బోతున్నాడట

తిరిగి వచ్చినవాళ్ళం అయిదుగురం, బెన్‌గన్‌తో కలిపి

ఆతరవాత మేమ వాటాలు విభజించి పంచుకున్నాం కెప్టెన్ స్మాలెట్ తనవృత్తి మానుకుని తన ధనంతో కులాసాగా విశ్రాంతి తీసు కుంటున్నాడు. అబ్రహాంగ్రే తన వాటాధనం భద్రంగా బ్యాంకులో దాచాడు నావిక విద్యను అభ్యసించాడు ఇప్పుడతను ఒక చక్కని ఓడకు భాగస్వామి బెన్‌గన్ తన వాటాకు వచ్చిన వెయ్యిపౌనులూ మూడువారాలు తిరక్కుండానే ఖర్చు చేశాడో పోగొట్టుకున్నాడోగాని, మొత్తానికి ఇరవయ్యో రోజుకే వట్టి చేతుల్తో మాదగ్గిరికివచ్చాడు జమీందారుగారు అతనికి ఒక హోటలు కొనిపెట్టారు. అత డిప్పుడు హోటలు నడుపుతూ సుఖంగా కాలక్షేపంచేస్తున్నాడు.

సిల్వర్‌నుగూర్చి మాకు అప్పటికీ, యిప్పటికీ ఏక బురూ లేదు. బహుశాతన పెళ్లాన్ని కలుసుకొని, తనచిలక కెప్టెన్ ఫ్లింట్‌తో ఏ దూర దేశంలోనో హాయిగా జీవిస్తూఉండి ఉంటాడను కుంటాను. ఏమైనా బిల్లీబోన్స్ చెప్పిన "ఒంటికాలు పెద్దమనిషి" మాత్రం నా జీవితంలోకి మళ్ళీ రాకుండా మాయ మయ్యాడు.

కాంచన ద్వీపంలో ఇంకా కొన్ని ధనరాసులున్నాయి అవి అలాగే శాశ్వతంగా ఉంటాయి కూడాను. ఏమంటే మళ్లీ ఆ ఏకాంత భయంకర రక్తసిక్త కాంచన ద్వీపంలో నేను కాలుపెట్టడం కలలో కూడా కల్ల నిరంతర సుఖస్వప్నం లాగా వెళ్లిపోయే నాజీవితంలో అప్రశుతులుగా తోచే ఘడియలల్లా, "యో—హో—హో—బలె గుమ్మై నరమ్" అని ఏ నావికుడైనా పాడుతుంటేనూ, లేక సిల్వర్ చిలక "పెసో, పెసో, పెసో" అని కలలో అరిచి నా నిద్ర భంగం చేసి నప్పుడూనూ—అంతే ఇంతేనా కథ, ఇక సెలవు!

సంపూర్ణం

★ తగినశాస్తి ★

★

శ్రీ కొప్పర్తి యజ్ఞన్న & సరోజిని

ఒకవూళ్లో ముత్యం, సత్యం అనే ఇద్దరు స్నేహితు లుండేవారు. ప్రతిరోజు సత్యం చక్కగా చదువు కొంటూ, మంచి చెడ్డలను గుర్తిస్తూ, చిన్న పెద్దల మర్యాదలను తెలిసి కొంటూ మంచి వాడన్న పేరు సంపాదించాడు.

ముత్యం మాత్రం సోమరై, అల్లరి పిల్లలతో కలిసి దుర్గుణాలకి అలవడి చెడ్డపేరును సంపాదించాడు. సత్యం వాడి దుర్గుణాలకు అసహ్య పడ్డాడు. వాణ్నెలాగైనా మంచి మార్గంలోకి త్రిప్పాలని అను కొన్నాడు ఒకరోజున సత్యం తను చేయించుకొన్న ఉంగరాన్ని ముత్యానికి చూపించాడు దాన్నెలాగైనా కాజేయాలనుకొన్నాడు ముత్యం. సత్యం ఆసంగతిని తెలుసు కొన్నాడు. ముత్యం ఉంగరాన్ని ఎలా కాజేయాలా అని మార్గం వెతుకుతున్నాడు


ఇలా వుండగా ఒకరోజున, సత్యం తన వ్రేలి ఉంగరాన్ని తీసి ముత్యం చూస్తుండగా, ఒక బరిణలో వేసి, ఆ బరిణని ఒక గూట్లో పెట్టాడు. ముత్యం దాన్ని కొట్టివేయడానికి ఉపాయాన్ని ఆలోచించి, "సత్యం, మా యింట్లో నాకు చదువు సాగటం లేదు ఈరోజునుంచి నీతో చదువుకొని, మీ యింట్లోనే పడుకొంటాను" అని అన్నాడు సత్యం 'సరే' నని ఒప్పుకొన్నాడు ముత్యానికి బుద్ధి చెప్పాలనుకొన్నాడు సత్యం ముత్యం వెళ్లిపోగానే, సత్యం బరిణలో వున్న ఉంగరాన్ని తీసి, అందులో ఒక తేలును పెట్టాడు

ఆరాత్రి ముత్యం చదువు వంకతో సత్యం యిల్లుచేరాడు. పదిగంటల దాకా చదువుకొని ఇద్దరూ పడుకొన్నారు సత్యం నిద్ర పట్టినట్లు గుఱ్ఱు పెడ్తున్నాడు

ముత్యం మెల్లిగా లేచి, యిదే సమయం అనుకొని గూట్లోని బరిణని తీసి, ఉంగరాన్ని తీసికొనబోగా అందులో వున్న తేలు కుట్టింది బాధను భరించలేక మంచం మీదకువచ్చి పడ్డాడు ఆనొప్పికి తాళలేక వ్రేలును గట్టిగా పట్టు కొన్నాడు

అప్పుడు సత్యం లేచి, "ఏమిటది వ్రేలు పట్టుకొని బాధ పడ్తున్నావు, ఉంగరం సరిగా ఎక్కడం లేదా?" అని నవ్వుతూ అడిగాడు ముత్యానికి తేలు బాధ కంటూ, అవమానపు బాధ ఎక్కువైంది ముత్యం సత్యం కాళ్లమీద పడి, "తగిన శాస్తినే చేశావు నాకు బుద్ధి వచ్చింది. నన్ను క్షమించు" అంటూ వేడుకొన్నాడు సత్యం వానికి మంచి మాటలను ఉపదేశించి, ఓదార్చి, తేలు కాటుకు మంచి మందువేసి ఆ బాధను పోగొట్టాడు

★



శనివారంపూట

"పాండు & రుక్కు"

నా పుటకలకీ పూరొచ్చారు మా నాన్నగారు. ఈ పందొమ్మిది సంవత్సరాలనుంచి ట్రాన్సుఫర్ అనేముక్కలేదు కాని ఉన్నట్లుండి ఆరోజు ట్రాన్సుఫర్ ఆర్డర్ వచ్చేసరికి దాన్ని అలాగే చేతిలో పుచ్చుకొని కుర్చీలో కూలబడ్డారు

మానాన్నగారు మా అమ్మకు కూడా యిష్టంలేదు ఈ ఊరు వదలటం. కాని తప్పుతుందా. తెల్లవారుజామున పెట్టుకున్నాం ప్రయాణం.

నేనూ వెళ్ళాలిగామరి అందుకని స్నేహితులందరకు వీడ్కోలు నిచ్చి ఇంటికి చేరా. తెల్లవారుకట్ల లేవటానికి వీలుగాఉండేందుకు గాను, భోంచేసి త్వరగా పడుకున్నా.

తెల్లవారుజామునే స్టేషన్ చేరాం రైలు కరెక్టుటైముకు రావటంమూలాన ఎక్కువసేపు స్టేషన్‌లో వేచియుండవలసిన అవసరం లేకపోయింది రెండురోజుల తరువాత మా గమ్యస్థానం చేరుకున్నాం.

ఊరు కొత్తగాబట్టి ఆరోజు సాయంత్రం ఊరు చూచుటకు బయలుదేరా. కొంతదూరము పోయాక, అక్కడ ఒకమ్మాయి రోడ్డుమీద ఆడుకొంటున్నది. ఇంతలోకి వాళ్ళమ్మనుకుంటా, వాకిట్లోకి వచ్చింది, "ఎక్కడున్నావే పద్మా" అంటూ పద్మ వాళ్లమ్మ వద్దకు పరుగెత్తింది వాళ్ళమ్మ ఏదో అంది పద్మ నన్ను చూపించింది ప్రశ్నార్థకంగా. వాళ్ళమ్మ "ఆఁ" అంది నాకు వినబడేటట్లు పద్మ లోపలకు పరుగెత్తింది ఆమె గబగబ లోనికి వెళ్ళింది. నాకేమీ అర్థంకాలేదు. ఇంటికి తిరిగి వచ్చా.

మా అమ్మకు జ్వరంవచ్చింది. రెండురోజులయినా తగ్గలేదు. మా నాన్నగారు ఆఫీసుపనిమీద ఊరికి వెళ్తూ కాస్త యిల్లు కనిపెట్టుకొని ఉండమన్నారు. నేను డాక్టరు వద్దకు వెళ్తే ఏవో మందులు వ్రాసి యివి సాయంత్రానికి యింటికి ఉంచండి నేనువచ్చి చూస్తా" ...డు నేను యింటికివచ్చి డబ్బు తీసుకొని బజారుకు వెళ్తుంటే "ఓరేయి పాండు! మరచిపోయేవు. యివాళ శనివారం సాయంత్రం పూజకు అరటిపళ్ళు తీసుకొనిరా!" అంది మా నాయనమ్మ

బజారుకువెళ్ళి మందులు అరటిపళ్లు కొనుక్కొని వస్తున్నా. దారిలో మొన్నటి పిల్ల ఏడుస్తూ కనిపించింది. అసలు స్వతహాగా నాకు పిల్లలంటే మహాప్రేమ. వాళ్ళేడుస్తుంటే నేను చూడలేను. నా హృదయం కరగిపోతుంది. అందువల్ల యింట్లో తమ్మాయిలను, చెల్లాయిలను కిందకి దింపేవాడినికాను అప్పుడప్పుడు నేను పిల్లలతో ఉంటే, మా అమ్మ "ఇంకా కాలేజీకి పోవేరా వెధవా" అంటూ కసరినరోజులు లేకపోలేదు అందుకని పద్మ ఏడుస్తుంటే

నాకు అదేమిటోగా అనిపించింది. "ఎందుకు పద్మా! ఏడుస్తున్నావ్?" అనిఅన్నా ఆ అమ్మాయి యింకా ఎక్కువగా ఏడ్వటం సాగించింది ఏడ్చేవాళ్లని ఓదారుస్తుంటే యింకా ఎక్కువగా ఏడుస్తారని విన్నా. అందుకని నే నేమీ అనుకోకుండా "ఎందుకు పద్మా! ఏడుస్తున్నావ్" అంటూ దగ్గరకు వెళ్లా ఆ అమ్మాయి మరీ ఏడ్వసాగింది నాకు ఏమీ తోచలా. "ఎవరయినా కొట్టారా!" అని ప్రశ్నించా మాట్లాడలేదు. "అమ్మ కోప్పడిందా" అన్నా. సమాధానంలేదు. "చీమలుగాని, ఏమయినా కుట్టాయా?" అని అడిగా నోరు కదల్చలేదు ఒ[illegible] ఏడుపు "ఏదయినా, అ[illegible] నాన్న కొనిపెట్టలేదా" అని ఆప్యాయంగా అడిగా. ఏడుపే దానికి సమాధానం. నాకు విసుగెత్తింది. ఎన్ని ప్రశ్నలువేసినా సమాధానం లేదు. దగ్గరకువెళ్లి కళ్లనీళ్లు తుడిచి బుజ్జగించపోతే కొద్దిగా దూరంగా జరిగింది నా కేమీ అంతుపట్టలేదు. "నీ కేమయినా తింటానికి కావాలా?" అని అన్నా ఏమీ మాట్లాడలా "మౌనం అర్ధాంగీకారం" అని ఎక్కడో విన్నట్లు జ్ఞాపకం అందుకని అరటిపండో కటితీసి "ఇదుగో తీసుకో" అని యివ్వబోయా ఇంక ఆ అమ్మాయి అచ్చటుండలేదు పరుగెత్తసాగింది నేను "పాపా! [illegible]యిదుగో అరటిపండు తీసుకో!" అం[illegible]నా ఆ అమ్మాయి వెంట పరుగెత్తా


నేను ఆ అమ్మాయిని పట్టుకోవాలని ఎంతో ప్రయత్నించా. కాని నేను ఆ అమ్మాయిని పట్టుకోలేకపోయాను. రోడ్డువెంట ఇద్దరం పరుగెత్తుతున్నాం ముందు ఏడుస్తూ పద్మ తరువాత అరటిపండు అందిస్తూ నేను. కొంత దూరం ఈవిధంగా పరుగెత్తాం. కాసేపటికి ఆ అమ్మాయిని ఎవరో పట్టుకొని "ఏమిటమ్మాయి ఎందుకు పరుగెత్తుతూ ఏడుస్తున్నావు" అని అడిగారు ఆ ప్రశ్నకు సమాధానం నేను గంటసేపటినుంచి ప్రయత్నించినా దొరకలేదు నాకు యిప్పటికయినా లభిస్తుందేమోనని పద్మపంక ఆశగా చూచా నా ఆశలు నెరవేరాయి. కాని నేను ఆ అమ్మాయిని ఆ ప్రశ్న ఎందుకువేశానా అనుకొన్నా. నాదారిన నేను పోయినట్లయితే బాగుండేదనుకొన్నా.

"నన్ను ఎత్తుకొని వెళ్లటానికి చూస్తున్నాడు" అంది.

ఆ అమ్మాయి నోటివెంట ఆ పలుకులు రావటమేమిటి, నేను "హా పరమేశ్వరా! నేను పిల్లలను ఎత్తుకుపోయేవాడినా' అని అనుకోవడమేమిటి, నావీపుమీద దరువు ప్రారంభించటమేమిటి అన్నీ క్షణకాలంలో జరిగాయి పెద్దపెద్ద గుద్దులు గుద్దుతున్న శబ్దం నాకు వినబడింది కాసేపు "యిది నా వీపుమీదేనా" అని సందేహం కలిగింది. "వెధవా! పిల్లను పట్టుకుపోవటానికి వచ్చావ్!" అంటూ ఎవరో గుండెలో పొడిచాడు నేను

(42-వ పేజీ చూడండి)

★ పక్షులు ★



గోరువంక

అందరికీ బాగా తెలిసిన పక్షుల్లో గోరువంక ఒకటి మనుషులుండే ప్రతిచోటా పట్టణాల్లో గాని, పల్లెల్లోగాని ఇది నివసిస్తుంది దీన్ని సులభంగా పెంచవచ్చును. ఏది పడితే అది తింటుంది. సాధారణంగా ఆడ మగ జంటలుగాచేరి ఇల్లు కట్టుకుని ఇతర పక్షుల నుండి జాగ్రత్తగా రక్షించుకుంటూ ఉంటాయి. ఆహార సేకరణలో మాత్రం గుంపులుగాచేరి మట్టి పురుగులనో, రెక్కల పురుగులనో, మర్రి, రావిచెట్ల పళ్లనో తింటూ కూర్చుంటాయి. అన్నిటి కంటే మిడతలు వీటికి ఇంపైన ఆహారం. సాయంత్రంపూట తోటల్లోనో, రోడ్లపక్క చెట్లమీదనో, చిలకలు, కాకులు మొదలైన ఇతర పక్షులతోపాటు కూర్చుని ఆరోదలో తాముకూడా శృతికలిపి అరిచి అలిసి నిద్రపోతాయి. ఇవి ఏప్రిల్, ఆగస్టు నెలలమధ్య గూడు కట్టుకుని గుడ్లు పెడతాయి ఎండుకొమ్మలు, వేళ్లు, కాగితం ముక్కలు, ఇతర చెత్తతో గూళ్లు చెట్టు తొర్రల్లోనో, గోడ కన్నాల్లోనో కట్టుకుంటాయి. కింద ఉండు ఎక్కడ గూడుకడితే అక్కడే ఈ ఏడూ గూడు కట్టుకుంటాయి. ఒక్కొక్క సారికీ నాలుగైదు గుడ్లు—నున్నగా నీలంగా ఉండేవి—పెడతాయి.

గిజిగాడు

దీన్ని బంగారు పిచ్చుక అనికూడా అంటారు. మామూలు పిచ్చుక ముక్కుకంటే దీని ముక్కు మొద్దుగా వుంటుంది తోకకూడా చిన్నది సింహళం, ఇండియా, బర్మాదేశాల్లో మైదాన స్థలాల్లోను, హిమాలయ ప్రాంతాల్లో 3 వేల అడుగుల ఎత్తు వరకూను ఇది కనిపిస్తుంది ఎప్పుడూ గుంపులుగానే ఈపక్షులు సంచరిస్తాయి వడ్లు, జొన్నలు మొదలైన ధాన్యాలు ఏరుకొని తింటాయి వీటివల్ల కోతకు సిద్ధంగావున్న పైర్లకు కొంత హానికూడా కలుగుతుంది. ఏ ప్రాంతాల్లో [illegible] బాగా కనిపిస్తాయో అక్కడికి ఇవి వలస పో[illegible]. పిచ్చికల వలెనే ఇవికూడా “చిట్ చిట్ చి[illegible]” అనే శబ్దం చేస్తాయి. గుడ్లుపెట్టే ఋతువులో మగపక్షులు “చీ—యీ—యీ” అనే దీర్ఘశబ్దం చేస్తాయి గిజిగాడు పక్షులగూళ్లు బహు

గిజిగాడు



విచిత్రంగా వుంటాయి మే, సెప్టెంబర్ నెలల మధ్య గూళ్లు కట్టుకుంటాయి పంటచేలకు దగ్గిరగా వుండే ఈత, ఖర్జూరం, మొదలైన చెట్లపై గూళ్లు కడతాయి. పక్క అంచులు పదునుగా ఉండే ఒక రకమైన పచ్చికను, వరి ఈనెలను ఉపయోగిస్తాయి గూడు దట్టంగా, పొడుగ్గా వుంటుంది దాన్ని కొమ్మకు తలకిందులుగా వేలాడదీస్తాయి. గూటిలో గుడ్లుపెట్టే స్థలంమీద కొద్దిగా బురదకూడా ఉంచుతాయి గూటిలోకి పోడు గాటి ఇరుకుదోవ వుంటుంది మగ గిజిగాడే ఎక్కువగా గూడు నిర్మాణంలో పనిచేస్తుంది గూడు పూర్తి కావచ్చే సమయంలో ఆడపక్షి వచ్చి తనిఖీ చేస్తుంది ఇల్లు నచ్చినట్లయితే ఆడపక్షి మగపక్షిని భర్తగా ఒప్పుకుంటుంది ఆ తరవాత ఆడపక్షి గూడు లోపలి భాగం తనే పూర్తిచేస్తుంది తరవాత గుడ్లు పెడుతుంది మొదటిభార్య గుడ్లను పొదుగుతుండగా మగపక్షి ఆపక్కనే ఇంకోగూడు కట్టడం ప్రారంభిస్తుంది దాన్ని ఇంకొక ఆడపక్షి కిస్తుంది ఈవిధంగా ఒక మగపక్షికి రెండుమూడు, ఇంకా ఎక్కువకూడా భార్యలు వుంటాయి అందరికీ అన్ని గూళ్లూ తనే కట్టియిస్తుంది తడవకు రెండునుండి నాలుగు వరకూ గుడ్లు పెట్టబడతాయి గుడ్లు తెల్లనివి ఆడపక్షిదే పొదగటం, పిల్లలను పోషించటం వగైరా బాధ్యత.

శనివారంపూట

(40 వ పేజీ తరువాయి)

ఏదో చెప్పబోయాకాని ఎవరో నా నోరుమూసి తలవంచి మంచి గుద్దులు రెండుగుద్దాడు నాకప్పుడు జ్ఞాపకంవచ్చింది ఈ మధ్య పదిహేను యిరవయి రోజులనుంచి ఊళ్లో ఒకటే అలజడిగాఉంది పిల్లలను పట్టుకుపోతున్నారట పిల్లలకు అరటిపళ్లు మొదలయిన పండ్లలో మత్తుపదార్థాలు కలిపి, పిల్లలకిచ్చి, మత్తుతో పడిపోగానే, గోతంలోకట్టి తీసుకుపోతున్నారుట అందుకని పిల్లల్ని ఎవరూ బయటకు పంపటంలేదు. యితరులు ఏదయినా పళ్లు, గిళ్లూయిస్తే తీసుకోవద్దని, ఒకవేళ యివ్వవస్తే పరుగెత్తి తెలిసినవాళ్ళతో చెప్పమని తల్లిదండ్రులు హెచ్చరిస్తున్నారు పిల్లలను యివన్నీ క్షణంలో జ్ఞాపకంవచ్చాయి అందరు నా జేబులు వెదికి మందులు బయటకు తీశారు "యింకేం సందేహంలేదు జేబుల్లో మందులు చేతిలో అరటిపండ్లు యింతవరకు ఎంతమందిని పట్టావురా! దౌర్భాగ్యుడ! నీకాలం సమీపించిందిలే" "అని అమ్మాయి వంక తిరిగి "ఈ అమ్మాయి అదృష్టవంతురాలు యింకా యితనివలలో పడలే" అంటూ రెండుపోట్లు పొడిచాడు ఒకాయన నన్ను - అబ్బ - అబ్బ (చెప్పకుంటే సిగ్గుచేటు) - ఎంత నొప్పి! ఎంత నొప్పి! నాకేమి చెయ్యాలో తోచలేదు నే నేదో వారించబోయాను "యింకా ఏదో కూస్తావేమిరా గాడిదా" అని మళ్లా. అబ్బ.. అబ్బ. చచ్చానా బాబు యింతలోకే ఎవరో ఒక మహానుభావుడు "యింకా చూస్తున్నారే చల్లగా అయ్యగారిని పోలీస్ స్టేషన్కి తీసుకు పదండి" అన్నాడు

అదేసమయంలో "ఏమిటే పద్మా! యిదంతా" అంటూ పద్మ తల్లిసమూహంలోనికి ప్రవేశించింది నాకంటికావిడ ఒక దేవతలా అగుపించింది ఆవిడైనా ఏదయినా చెప్పుతుందేమోనని ఆశ కలిగింది. ఆవిడ నా అవతారం చూచింది జుట్టంతా రేగివుంది. ముఖమంతా చెమటలుకారుతున్నది చొక్కా చినిగిపోయింది. (కొత్తచొక్కా పాపం!! దాని ఖర్మ) ఆవిడకు ఏమీతోచలేదల్లేఉన్నది నా దగ్గరకు వచ్చి "క్షమించునాయనా యింత జరుగుతుందనుకోలేదు మా అమ్మాయి ప్రొద్దుటనుంచి సాయంత్రంవరకు రోడ్డుమీదే ఉంటుంది ఈ మధ్య పిల్లలను పట్టుకుపోతున్నారని పేపర్లోకూడా పడ్తున్నది. పిల్లలకి పళ్లుగిళ్లూయిచ్చి మోసం చేస్తున్నారట నీకేమీ ఎవరయినాయిస్తే తిన

వద్దని చెప్పా. ఎంత చెప్పినా రోడ్డు మీదనుంచి కదలి రాకపోతే నిన్ను చూపించి "పట్టుకు వెళ్తాడు జాగ్రత్త" అని చెప్పా అదే యింత వరకు తీసుకువచ్చింది" అంటూ జాలిగా రెండు అశ్రుబిందువులు రాల్చింది. వానకురిసి వెలసినట్లని పించింది.

నాకాసమయంలో నవ్వాలో ఏడవ్వాలో అర్థంకాలేదు. జనంలో అలజడి బయలుదేరింది ఇందాక గుండెల్లో పొడిచినతనువచ్చి నా చొక్కా సవరించాడు ఇంకొకడు నా జుట్టు సరిచేశాడు ఒక ముసలమ్మవచ్చి "ఎంతఖర్మపట్టిందినాయనా శనివారంపూట ప్రొద్దున్నే ఎవరిముఖం చూచావో" అంటూ నాముఖం తుడిచింది ఇంతలో ఎవరో సోడా తీసుకువచ్చి నాముఖం కడిగారు మరెవరో కాఫీ తీసుకు వచ్చారు. కొంతమంది నావళ్ళు వత్తారు నన్ను రిక్షా ఎక్కించారు ఇంతవరకు నా ప్రయత్నం ఏమాత్రం లేకుండా జరిగిపోయింది రిక్షా ఎక్కి వెనక్కి చూశా. పద్మ హృదయంలో చిన్న చిన్న భయాలు లేచి నాయల్లేఉంది. వాళ్ళమ్మ కొంగు వెనకాలుండి తొంచి తొంచి చూస్తున్నది పద్మ "అయితే అమ్మా! ఈ అబ్బాయి పిల్లలను పట్టుకు వెళ్లేవాడుటే" అని అడిగింది అమాయకంగా అంతా నవ్వారు. వాళ్ళమ్మ "పిల్లలను పట్టకు వెళ్లేవాడు కాదే. మీ అన్నయ్య తెలిసిందా" అంది. పద్మ "అయితే అన్నయ్యా! నాకు అరటి పండిస్తావా" అని అడిగింది. అంతా గొల్లుమన్నారు "సాయంత్రం యిస్తాలే" అన్నా నేను అనుకోకుండా నేను వెళ్ళబోతుండగా జనం అంతా కలిసి "విచారిస్తున్నాం! క్షమించండి" అన్నారు

"ఎంత విచారిస్తే ఏం లాభం, శనివారంపూట అనవసరంగా వీపు గజం ఎత్తున వాచిపోయిందే" అన్నా.

"ఏమిట్రా గజంఎత్తున వాచి పోయింది. లేలే టైమ్ అవుతుంది. త్వరగా పోవాలి. ఈబండి తప్పితే సాయంత్రం వరకు యిక్కడే ఉండాలి" అంటూ కేకలేసింది మా అమ్మ.

చుట్టూచూచా రిక్షాలేదు, జనం లేదు నేను మాత్రం పక్క మీదున్నా గడియారం వంకచూచేసరికి రెండున్నరయింది [illegible]యిదంతా కలేనా-అరెరె" అనుకుంటూ మొఖం తోముకోవటానికి బయలు దేరా— ★

కొత్త బొమ్మరిల్లు సీరియల్

హాకల్ బెరీఫిన్

★

మార్క్ ట్వేన్ రచించిన "హాకల్ బెరీఫిన్" నవల అనువాదం 23-1-52 నుండి మా సచిత్ర వారపత్రికలో సీరియల్‌గా ప్రకటిస్తున్నాము సుమారు ఏడాది కిందట మా పత్రికలో సీరియల్‌గా ప్రకటితమైన "టామ్‌సాయర్"కు ఈ కొత్తనవల తరవాత కథ ఇందులో హాకల్ బెరీ ఫిన్ కథానాయకుడు, టామ్‌సాయర్ ఉపపాత్రమాత్రమే మార్క్ ట్వేన్ రచన మా పాఠకులకు బాగా పరిచితమైనదే కనుక "హాకల్ బెరీ ఫిన్" ప్రాశస్త్యాన్ని గూర్చి వేరే చెప్పనవసరం లేదు. అతని నవలలన్నిటిలోకీ ఇదే అగ్రగణ్యమని విమర్శకులందరి అభిప్రాయము.

—సంపాదకుడు.

అపశ్రుతులు

(౧-వ పేజీ తరువాయి)

తర్వాత చూసే సరికి జగన్నాథం కళ్లు రెండూ చెమర్చిలినై బుచ్చి కంగారు పడ్డాడు. కాసేపు నిశ్శబ్దానంతరం అన్నాడు.

“జగన్! [illegible] నా బాధ [illegible] అని తెలుసు. [illegible] లికి [illegible] జానకికి [illegible] నీకీ విషయం తెలిసుండాలని [illegible] పనికి [illegible] న్నాను.”

“అసలే విషయాన్ని అనుకుంటున్నావు బుచ్చీ?”

“ఇంకా విడదీసి చెప్పాలా? అయితే

విను: నువ్వు...జానకిని చేపి, ఆమె నీ మీద ప్రేమ గలిగి పిచ్చెత్తి పోయేట్టు మార్చి...”

ఇక ఈ మాటలు వినలేక జగన్ చెవులు గట్టిగా మూసుకొని ‘బుచ్చీ’ అని అరిచాడు.

“బుచ్చీ! నిజంగా, నువ్వేనా ఈ మాటలంటున్నావ్? జానకి కేవలం నీ చెల్లెలే అనుకొంటున్నావా? నేనంత నైచ్యానికి పాలుకొంటానా? నువ్విలా నమ్మావ్ బుచ్చీ?”

బుచ్చి నోట మాట లేదు. నిశ్చేష్టుడై కొయ్యబొమ్మలా వుండిపోయాడు.

“..ఇంతటి అనుమానం నీ కెందుకు కలిగింది బుచ్చీ?”

బుచ్చి వెక్కుతూ అన్నాడు. “...జానకి అంది.”

“అబద్ధం నేను నమ్మను. జానకి అలాంటిది కాదు. ఆమెని అర్థం చేసుకోవటంలో నువ్వు అపోహపడుతున్నావ్. లేక ఏ మాట కామాట విని అపార్థమించావో”

బుచ్చి ఆ క్షణంలో ఎందుకో సిగ్గుపడ్డాడు. ముఖాన్ని జగన్‌కి చూపలేక పోయాడు. జగన్నాథం వస్తున్న బుచ్చి చెయ్యిపట్టుకొని “రా, నాతో—జానకి నడిగి చెబ్తా” అంటూ బుచ్చి యింటికి తీసుక వెళ్ళాడు.

ఇద్దరూ లోపలికి వచ్చారు. పెళ్ళి జానకిని తీసుకరమ్మన్నాడు జగన్. బుచ్చి మాటాడకుండా లోపలికి వెళ్ళాడు. జానకి తన గదిలో లేదు. వంటింట్లో లేదు. వసారాలో లేదు కంగారుగా యిల్లంతా గాలించాడు డాబా మీద కూడా కనిపించ లేదు. తల్లి నడిగితే తెలిదంది తండ్రి చూసి లేదన్నాడు పెరట్లోకి వచ్చాడు అక్కడా లేదు. వెనక్కి తిరిగాడు. అంతలో పెద్ద శబ్దం వినిపించింది. బుచ్చి అటుపరుగెత్తాడు నూతిలో బుడగలు వినిపించాయి ఏం ఆలోచించలేదు. పెద్ద కేకవేసి తనూ దూకేశాడు.

ఈ కేకకి పంతులుగారు, జగన్నాథం నూతి దగ్గరకి వచ్చారు. నూతిలో నీరు పొంగిపోతోంది. వెంటనే జగన్నాథం తాడు లోపలికి విసిరాడు. కాని లోపల నించి తాడు ఎవరు పట్టుకోలేదు. మెల్లమెల్లగా నీట్లో బుడగలు వొచ్చి పోతున్నాయి. రెండు మూడు నిమషాల వరకు అలానే అయింది. లాభం లేక జగన్నాథం తాడు పట్టుకొని లోపలికి దిగాడు.

బుచ్చికి కొస్త వూపిరుంది. జగన్నాథం దిగీదిగగానే బుచ్చిని, అతని చేతుల్లో వున్న మనిషిని నీటి పైకి లాగాడు. చూసి ఆశ్చర్య పోయాడు. జానకి! ఆమెని వెంటనే భుజం మీద వేసుకొని, తాడు పట్టుకొని పైకి వచ్చేశాడు. తర్వాత బుచ్చి వచ్చాడు.

ఒడ్డుకి వచ్చేసరికి తూలిపోయాడు. జానకి శ్వాస ఆగిపోయింది.

ఈ గోలకి జనమంతా కూడిపోయారు. వాళ్ళందర్నీ తప్పించి జగన్ ఆమెకి ప్రథమ చికిత్స చేశాడు. నీళ్లు చాల పొట్టలోకి వెళ్ళిపోయాయి దానికి చిన్న దెబ్బ తలకి గాయం పడింది.

కాసేపటిలో డాక్టరు వచ్చారు. లోపల గదిలో జానకిని వుంచారు. స్మెల్లింగ్ సాల్ట్‌తో బుచ్చికి తెలివొచ్చింది. కాని జానకికి తెలివిరా లేదు ఇంట్లో వాళ్ళందరు ఆందోళనగా కూర్చున్నారు డాక్టరు పరీక్షించి చివరికి నిరాశగా పెదవి విరిచేసరికి తులసమ్మ ఒక్కసారిగా ఏడ్చింది. డాక్టరు అందర్నీ బయటికి పంపించేశారు.

గదిలో ముగ్గురే మిగిలారు. జానకి శవం, డాక్టర్, జగన్. డాక్టరు ముక్కూ నోయి మూశారు. నాడి దొరకలేదు. ఐదు నిమిషాలు అలాగే చూశారు. చివరికి అతని పెదవుల్లో సన్నగా చిరునవ్వు ప్రసరించింది

“మిస్టర్! నువ్వు అదృష్టవంతుడివోయ్.” అన్నారు డాక్టరు.

“క్షమించండి డాక్టర్! ఈమె నా సిస్టర్” అన్నాడు జగన్నాథం.

“సారీ...అయితే ఈమెకి మ్యారేజ్ కాలేదా!”

“అయిందండి.. అవన్నీ ఎందుకండి డాక్టర్..”

ఇంతలో జానకి మెల్లగా శ్వాస తీసింది. డాక్టర్ [illegible] గా [illegible] యిచ్చారు. ఆమె కళ్ళు విప్పి చూసేసరికి అరగంట పట్టింది. డాక్టరు చిరునవ్వుతో “ఇప్పుడా తలుపు తెరవండి” అన్నారు.

జగన్నాథం తలుపులు తెరవడం తరవాయి, అందరూ ఒక్కసారిగా వచ్చి పడ్డారు బుచ్చి అన్నగారి పక్కకి వచ్చి ఆతృతగా ఆమెని చూశాడు.

డాక్టరు కాసేపటికి వెళ్ళిపోయారు. జగన్నాథం చాలసేపు వుండి వెళ్లిపోయాడు. పరుపు మీద జానకి నిద్రపోయింది. ఆరాత్రికి జానకికి వేడిపాలు [illegible] యిచ్చారు తులసమ్మ ఆ రాత్రంతా కూతురు మంచాన్ని కాచుకొనే వుంది. తెల్లవారేసరికి జానకి లేవగలిగింది.

మధ్యాహ్నం జగన్నాథం వచ్చాడు. బుచ్చి భోజనం చేస్తున్నాడు. జానకి పడక కుర్చీలో పడుకొని పరధ్యానంగా ఏదో ఆలోచిస్తోంది. జగన్నాథాన్ని చూసి లేవబోయిందిగాని, అతను వారించాడు.

"శరీరంలో ఎలా వుందమ్మా?" అనడిగాడు పక్క కుర్చీలో కూర్చొంటూ.

ఈ కొత్త సంబోధన జానకికి చాల ఆశ్చర్యాన్ని కలిగించింది. అతనికేసి అర్థంగాని చూపు చూస్తూ కళ్ళప్పగించి వూరుకొంది.

ఇంతలో బుచ్చి లోపలనించి వచ్చాడు. ఏవాలతో చేతులు తుడుచుకొంటూనే స్నేహితుణ్ణి పలకరించి మరో కుర్చీలో కూచొన్నాడు. జానకి చిరాకుగా నుదుటి మీద చెయ్యి వేసుకొంది.

బుచ్చి చిరునవ్వుతో జానకిని, జగన్నాథాన్ని చూస్తూ "జగన్! ఈ జానకివుందే మహాప్" అబ్బ! మనుష్యుల్ని తెగ ఆదరించేస్తుంది. నిన్న సమయానికి మనం లేకపోతే ఈనాటికి యిల్లంతని దుఃఖాలలో నింపేసి వుండేది" అన్నాడు.

జగన్నాథ్ చిరునవ్వుతో జానకి కేసి చూశాడు. జానకి తల తిప్పకుండానే అంది: "మళ్లా నిప్పుల్లో కాల్చడానికే నన్ను బ్రతికించారు"

సమాధానం మరోలా వస్తుందను కొన్న బుచ్చి ఈ సమాధానానికి నిశ్చేష్టుడై అలానే వుండిపోయాడు. జగన్నాథ్ తలొంచుకొన్నాడు. జానకి మరో మాట అనలేదు.

మర్నాడు సాయంకాలం టీ అయిన తర్వాత బుచ్చి, జానకి ఏదో తీవ్రంగా చర్చించుకొంటున్నారు. ఇంతలో జగన్నాథ్ వచ్చాడు.

"ఏమిటి చాల 'హాట్ డిస్కషన్' సాగిపోతోంది?" అన్నాడు, బుచ్చి చూపించిన కుర్చీలో కూర్చొంటూ.

బుచ్చి చిరునవ్వుతో అన్నాడు: "జానకి ప్రతీవిషయం తనకేదో పెద్ద విపత్తుని తెచ్చిపెడుతుందనే బాధపడుతోంది. ఆ బాధతోనే వాటిని విమర్శిస్తోంది. నా క్రోధం పట్టలేక చివరికి తిట్టి పోస్తోంది"

జగన్నాథం ఆమెకేసి చూసి, బుచ్చిని ఉద్దేశించి అన్నాడు "జానకి మనస్సు చాల మెత్తనిది—బహుశః అందువల్లే కాబోలు ఎంత చిన్నకష్టానికైనా పెద్దగా బాధపడిపోతుంది"

జానకి తలవంచుకొంది.

"జానకి ఏ విషయాన్ని [illegible] గా తెలుసుకోవాలని కోరదు. [illegible] అనుభవించి 'నా' అని [illegible] తప్పుకొంటుంది. ధైర్యంగా ఎదిరించి, ముఖ్యకారణాలు తెలుసుకోకుండా దాన్ని అపార్థం చేసుకొంటుంది" అన్నాడు జగన్.

ఇది ఏ ఉద్దేశంతో అన్నాడో బుచ్చి గ్రహించగలిగాడు.

జగన్నాథ్ తిరిగి ప్రారంభించాడు: "నాకు శేఖరంవిషయం అంతగా తెలీదు. కాని నా విషయంలో నన్ను నేను పరీక్షించుకొని, జానకిని చూసే రికి చాల జాలి కలుగుతోంది... నేను యిప్పటికీ జానకిని నీలానే ప్రేమిస్తున్నాను. కాని నన్ను జానకి మరోలా అర్థంచేసుకొని నిన్న ఎదరించింది-కదమ్మా జానకీ?"

జానకి గుండె ఒక్కసారిగా ఆగిపోయి నట్టనిపించింది. జగన్నాథంకేసి ఆశ్చర్యంగా చూసింది. ఆమె స్థితిని చూసి బుచ్చి కంగారుపడ్డాడు. చూస్తుండగానే కుర్చీలోంచి లేచిపోయి గిరుక్కున లోపలికి వెళ్లిపోయింది.

పరుపుమీదపడి కన్నీళ్లు తిప్పుకొంది. 'జానకిని నేను యిప్పటికీ నీలానే ప్రేమించగలుగుతున్నాను. కాని జానకి నన్ను మరోలా అర్థంచేసుకొంది'—అంటే? తన్ని చెల్లెలిలా ప్రేమిస్తున్నాడా? తన్ని సోదరిలా చూస్తున్నాడా? తనే తొందరపడిందా?

ఆ యిల్లువదిలి వచ్చి తర్వాత తను మొట్టమొదటసారిగా జగన్నాథాన్ని చూసింది. అప్పటికి అతనిమీద ఎలాంటి అభిప్రాయం లేదు. కాని కాలంగడిచేకొద్దీ ఏవో తనకి తెలీనిభావాలు తన్ని కించపరచడం మొదలుపెట్టాయి. అవి ఏమిటో తనకి తెలీదు. ఎంత ప్రయత్నించినా అంతు చిక్కలేదు.

కాని తను అతన్ని ప్రేమించింది. ప్రేమ అంటే యిది అని తెలీకుండానే కాంక్షించింది. అతనిలో తెలుసుకోవలసిన విషయాలు తనకెన్నో వున్నాయి. అందుకే దగ్గరగా, యింకా దగ్గరగా చేరింది. సుందరి తలపెట్టుకొని వినాలనుకొంది. ఆ ఆశతోనే అందరినీ ఎదిరించి జగన్‌ని పెళ్ళి చేసుకోవాలనుకొంది. బుచ్చి ముఖం లో రంగులు మారాయి. జానకి భయపడింది. ఒకపక్క ప్రజ, రెండో పక్క ఇంట్లోవాళ్లు—విరోధులైపోయారు. తనెంత ఎదిరించి నిలబడాలనుకొన్నా, భయంతో కృంగిపోయింది. ఇక శరణ్యం లేదు—ఆత్మహత్యకి ప్రయత్నించింది.

కాని బ్రతికించారు. కాని తను ఏ వ్యక్తినైతే కాంక్షించిందో, అతనే 'అమ్మా' అంటూ మాటాడాడు. అతని గుండెలోంచి వచ్చిన మాటలే? ఎలా అనగలిగాడు? తన్ని అతను అర్థం చేసుకోలేకపోయాడా? తనే అతన్ని అర్థంచేసుకోలేదా?

శేఖరం జ్ఞప్తికొచ్చాడు. అతనింకా సజీవుడై వున్నాడు. తన ప్రవర్తన అతనికి తెలుస్తుంది. అతను శిక్షిస్తాడు. ప్రజలు ఇంట్లోవాళ్లు చిన్నచూపు చూస్తారు. ప్రపంచమే తన్ని చూసి నవ్వుతుంది. వేలుపెట్టి చూపించి ఎగతాళి చేస్తుంది. ఎలా బ్రతకాలి? ఏమిటి గతి?

సాహసంతో సమాజాన్ని ఎదిరించి నిలబడి ఎలాంటి కష్టాలనైనా, [illegible] చివరకు తనకే [illegible] అప్రయత్నంగా, [illegible] భయపడి-ఏ సమాజాన్ని [illegible] ఆ సమాజంలోని 'బంధనా'ల తలొగ్గి ఒరిగిపోతూ.

అంతే! తన మనస్సుకి తానే బెదిరిపోయింది జానకి అందరూ—అరుగో—తన్ని చూపిస్తూ వెక్కిరింపుగా లేవడీ కొడుతున్నారు వెన్ను విరిగిపోయినట్లు పరుపు మీద విరుచుకపడిపోయింది

తెల్లవారింది బుచ్చి బ్యాంకికి వెళ్లే ముందు జానకి గదిలోకి ఓసారివచ్చి చూశాడు ఆమె యింకా నిద్రపోతూనే వుంది దగ్గరికివెళ్ళి చూశాడు అనుమానం వేసి నుదురుమీద చెయ్యివేసిచూశాడు—గోడకికొట్టిన బంతిలా వెనక్కి తూలిపోయాడు. వళ్లు అగ్గిలా కాలిపోతోంది. ఇంతలో తులసమ్మ వచ్చింది ఆమెని అక్కడ వుండమనిచెప్పి డాక్టరుకోసం పరుగెత్తాడు

డాక్టరు చేతనైనంతవరకు ప్రయత్నించాడు కాని మూడురోజులవరకు జ్వరం తిరుగుముఖం పట్టలేదు సరిగదా, రోజురోజుకి మరింత పలవరింతలు ఎక్కువైపోతున్నాయి! ఈ పరిస్థితి డాక్టరుకిగూడ నిరాశని కలిగించింది బుచ్చి మరో డాక్టర్ని గూడ పిలచాడు కాని అతనూ పెదవి విరచాడు అయినా చివరివరకు ప్రయత్నం చేస్తామన్నారు

నాలుగవనాటి ప్రొద్దుట జానకి మెల్లగా కళ్లువిప్పింది జగన్నాథంగూడ వున్నాడు బుచ్చిని దగ్గరగారమ్మని కళ్ళతో సైగ చేసింది బుచ్చి వచ్చాడు వొణుకుతున్న కంఠస్వరంతో అంది

"బుచ్చి సావిత్రి. ఎందుకు చచ్చిపోయిందో. అర్థమయింది"

తర్వాత క్షణంలో కళ్లు బరువుదేరి మూతలుపడ్డాయి అది చావుతెలివని తులసమ్మ అనుమానించినట్టే అయింది ఇక దుఃఖాన్ని ఆపుకోలేక భళ్లుమంది బుచ్చి కంట తడిబెట్టుకొంటూనే ఆమెని వారించాడు కాని ఆమె మనసు కుదుటబడలేదు

జానకి మళ్ళా కళ్లు తెరచింది

"బుచ్చి! ఒక్కమాట"

ఏమిటన్నట్టు అందరు ఆతృతగా చూశారు

"నన్ను ఒక్కసారి మా అత్తవారింటికి తీసుకవెళ్ళవు?"

తులసమ్మ గుండెల్లో రాయిపడింది పంతులుగారు మాటాడలేదు బుచ్చి ఆమె ఆవేదనని తెలుసుకొన్నవాడవడంవల్ల చప్పున అన్నాడు "తీసుకవడతాను జానకి"

ఈ ఒక్క అంగీకారానికే ఆమె జ్వరనేత్రాల్లో ఆనందరేఖలు అంకురించాయి. ఎండిన పెదవులు అస్పష్టంగా కదిలాయి

ఇంతలో బయట పోస్ట్‌మాన్ కేక వినిపించి, బుచ్చి బయటకివెళ్ళాడు. అతను టెలిగ్రాం అందించాడు బుచ్చి కంగారుగా కవరుచింపుకొని చూశాడు గుండె ఒక్కసారిగా ఆగిపోయినట్టయింది! మళ్లీ మరోసారి చూశాడు నిజమే, శేఖరం తంతి యిచ్చిందే! 'చావుబ్రతుకుల మధ్య వున్నాను వెనకటివి మరచి నాకోసం వచ్చి రక్షించి, బుచ్చి'—ఈ రెండు వాక్యాలు చదివేసరికి బ్రహ్మచారి బుచ్చి హృదయం, పితృహృదయమై ద్రవించిపోయింది.

గబగబ లోపలికివచ్చి, జగన్నాధాన్ని పిలచి టెలిగ్రాం చూపించాడు. అయితే వెంటనే ప్రయాణంకమ్మన్నాడు జగన్నాథం. ఇదీ అదీ ఆలోచించలేదు. ఇంటిల్లపాది కట్టుబట్టలతో స్టేషన్‌కి బయలుదేరారు జానకిని సెకండ్ క్లాసులో ఎక్కించి బుచ్చి తోడుగావున్నాడు. మిగతావాళ్ళందరు థర్డ్‌క్లాసులో ఎక్కారు

విశాఖపట్నం చేరేలోపల జానకి మూడుసార్లు మాటాడింది చివరికి బుచ్చి మెల్లగా శేఖరందగ్గరకి వెడుతున్నట్టు చెప్పాడు. జానకి ఏంమాటాడలేదు తర్వాత మూగగా రెండు కన్నీటి బిందువులని వదలింది

ప్లాట్‌ఫారంమీద జానకిని దింపి జాగ్రత్తగా తీసుకొచ్చారు జానకి కళ్లువిప్పి చూసింది అత్తవారిల్లు చూడగానే ఆమె ప్రయత్నంమీద లేచికూచొంది లోపలికి తల్లి, బుచ్చి భుజాలమీద ఆనుకొనివచ్చింది

లోపలిగదిలో మంచంమీద శేఖరం పడివున్నాడు. జానకి ఆ గదిని తేరిపార చూసింది అదే గది, అవే కుర్చీలు, అవే ఫొటోలు, వాతావరణం ఏం మారలేదు ఇటు శేఖరంకేసి చూసింది కాలుమోపలేక గుమ్మందగ్గరే నిలబడిపోయింది అదే సమయాన శేఖరంకూడ యిటు చూశాడు. ఇంతమందిని చూసేసరికి అతనికి ఎక్కడలేని శక్తివచ్చింది 'జానకీ!' అని అరచాడు పిచ్చిగా

ఈ పిలుపుకి జానకి వులుక్కిపడింది ఉవ్వెత్తుగాలేచి అందర్నీ విదలించుకొని పరుగున శేఖరం మంచంమీద వాలిపోయింది శేఖరం అప్రయత్నంగా ఆమెని పరిష్వంగన చేసుకొన్నాడు ఇరువురి కళ్లనించి కన్నీళ్లు జులజల రాలాయి!

గుమ్మందగ్గర ఆగిపోయిన జగన్నాథం బుచ్చికేసిచూసి చిరునవ్వు నవ్వాడు

వీళ్ళని గుర్తించలేదు వాళ్లు క్షమార్పణలతో కన్నీరు విడుస్తున్నారు

"జానకి నిజంగా నిన్ను నానా హింసలు పెట్టాను"

జానకి నోటమాటలేదు భర్త శుష్క శరీరాన్ని వేయికళ్ళతో పరీక్షిస్తూ వుండిపోయింది

"జానకి! మనిక్కడ వీళ్లు ఒకనిమిషం కూడ వుండనివ్వరు పద వెళ్ళిపోదాం మరోదగ్గరకి" అని గభుక్కున లేచిపోయాడు శేఖరం

బుచ్చి, జగన్నాథం, కామాక్షమ్మ, పంతులుగారు, తులసమ్మ గబగబవచ్చారు ఆత్రంగా

శేఖరం ఉద్వేగం తగ్గలేదు ఊర్ధ్వస్వరంతో అరిచాడు "వీళ్లు రాక్షసులు, పశువులు, దుర్మార్గులు మనతీరు వీళ్ళకి సరిపడదు మనదారి వీళ్ళకి నచ్చదు అసలు మనమే వీళ్ళకి నైతిక శత్రువులం అందుకే మన్ని పైకి ప్రేమిస్తూ లోపల చిచ్చుపెట్టి చంపేశారు పద జానకి వెళ్ళిపోదాం"

కొడుకుమాటలకి నోటమాటలేదు సరిగదా కళ్ళనీళ్లు తిప్పుకొని రక్షణకి, వచ్చినవాళ్ళ వెనక నక్కిపోయింది కామాక్షమ్మ!

బుచ్చి శేఖరంపక్కకి వచ్చాడు


శేఖరం బుచ్చిని గుర్తించడమే తరవాయి అతని చేతులుపట్టుకొని "బుచ్చి, నన్ను క్షమించు నిన్ను ఈ పశువులమాటలు విని కొట్టాను ఈ దుర్మార్గులకిలొంగి మార్గభ్రష్టుణ్ణైపోయాను నన్ను క్షమించు బుచ్చి" ప్రతిమాలుకొన్నాడు

బుచ్చి శేఖరాన్ని మాటాడవద్దని వారించాడు

జగన్ నవ్వుతూ—"మనం సామాన్య కుటుంబీకులం శేఖర్ మనం ఈ పరిస్థితులకి అతీతులం కాలేం" అన్నాడు ★

(అయిపోయింది)

పండిట్ నెహ్రూ ఆంధ్రదేశ పర్యటన




గుంటూరులో కాంగ్రెస్ అధ్యక్షుడు పండిట్ నెహ్రూ ఉపన్యసిస్తున్న మహాసభాదృశ్యం

★



గుంటూరు రైలుస్టేషనువద్ద చంద్రమౌళి ప్రభృతుల స్వాగతం



పండిట్ నెహ్రూ పర్యటనకై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఏర్పాటు చేసిన స్పెషల్ రైలుబండి

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St., Madras